బొగ్గు బావులని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ఆలోచను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలి 3

# నిజం చెప్తుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

అధికారుల కోసం....ప్రజల ఎదురుచూపు 2

సూర్యాపేట | ఆదివారం | 23-06-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 119 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# హెల్త్ టూరిజం హబ్‌గా తెలంగాణ

- శంషాబాద్ సమీపంలో సకల వసతులతో మెడికల్ హబ్
- బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి సేవలకు ప్రశంసలు
- 24వ వార్షికోత్సవంలో పాల్గొన్న సిఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్,జూన్22 ( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణను మెడికల్ టూరిజం హబ్‌గా ఏర్పాటు చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇక్కడ అత్యంత అధునాతన ఆస్పత్రులు ఉన్నాయని, వాటిని కనెక్ట్ చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం మెడికల్ టూరిజం ప్రతిపాదన ఉందన్నారు. సీఎం హోదాలో తాను నిత్యం 18 గంటలు పనిచేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ 24వ వార్షికోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆలోచనను కుటుంబ సభ్యులు కార్యరూపంలో పెట్టారని చెప్పారు. క్యాన్సర్ ను అరికట్టాలనేది గొప్ప ఆలోచన అని అన్నారు. భవిష్యత్ లోనూ బసవతారకంకు తోడుంటామని చెప్పారు. ఆస్పత్రి విస్తరణకు సహకరిస్తామని చెప్పారు. నిత్యం ఎంతో మందికి ఆస్పత్రి సేవలందిస్తుందని తెలిపారు. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు పక్కన భూమి తీసుకుని మెడికల్ హబ్‌గా పెద్ద ఆస్పత్రులు కట్టిస్తామని తెలిపారు. హైదరాబాద్ కు వస్తే జబ్బు నయమౌతుందనేలా చేస్తామని అన్నారు. అభివృద్ధి సంక్షేమంలో తెలుగు రాష్ట్రాలు పోటి పడుతాయని తెలిపారు. 24వ వార్షికోత్సవానికి బాలకృష్ణ ఆహ్వానించారని 30 వ వార్షికోత్సవానికి కూడా తానే వస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బసవతారకం ఆసుపత్రి లక్షలాది మందికి సేవలందిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిస్వార్థంగా పేదలకు సేవలందించేందుకు ఆసుపత్రిని నిర్మించారని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబుతో అభివృద్ధిలో పోటీపడే అవకాశం నాకు వచ్చింది. ఆయన 18 గంటలు పనిచేసి.. నేను 12 గంటలు పని చేస్తే సరిపోదు. తెలంగాణ రాష్ట్ర నేతలు, అధికారులు కూడా 18 గంటలు పని చేయాల్సిందే. అభివృద్ధిలో తెలుగు రాష్ట్రాలు పోటీ పడాలి.. ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి. హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేయాలని చూస్తున్నాం అని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి తెలిపారు. అన్ని రకాల వైద్యసేవలు అందించేందుకు హెల్త్ టూరిజం హబ్ ఉంటుందన్నారు. అందులో బసవతారకం ఆసుపత్రికి తప్పకుండా స్థానం ఉంటుంది. వెయ్యి ఎకరాల్లో హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచంలోని ఎవరైనా హైదరాబాద్‌కు వస్తే అన్ని రకాల వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. ఎన్టీఆర్ ఆలోచనలో ఏర్పాటైన ఈ ఆసుపత్రి 24 ఏళ్లుగా కోట్లాది మందికి సేవ చేయడం ఆనందదాయకమని రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించేందుకు చంద్రబాబు నాయుడు ఆసుపత్రిని ➤ మిగతా 2వ పేజిలో..




# యూజీసీ నెట్ పరీక్ష పత్రం లీక్

**పాత్ర ఉన్న ఛానళ్లపై టెలిగ్రామ్ చర్యలు**

న్యూఢిల్లీ,జూన్22( ( నిజం చెపుతాం న్యూస్ )

నీట్ పేపర్ లీక్ వ్యవహారం, అదే సమయంలో యూజీసీ నెట్ పరీక్ష రద్దు కావడం వంటి పరిణామాలు దేశంలో కలకలం సృష్టిస్తున్నాయి. ఆ పరీక్ష మంగళవారం జరగ్గా.. దానికి రెండు రోజుల ముందే పరీక్షా పత్రం లీక్ అయిందని, ఆ వెంటనే ఎన్‌క్రిప్టెడ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో అమ్మకానికి ఉంచారని సీబీఐ ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన సంగతి తెలిసిందే. దీనిపై ఓ సోషల్ మీడియా ప్లాట్‌ఫామైన టెలిగ్రాం స్పందించింది. పేపర్ లీక్‌తో ప్రమేయం ఉన్న ఛానెళ్లపై చర్యలు తీసుకున్నట్లు జాతీయమీడియాకు వెల్లడించింది. పరీక్ష పత్రాలకు సంబంధించి అనధికారిక సమాచారాన్ని వ్యాప్తి చేసిన ఛానెళ్లను బ్లాక్ చేసినట్లు టెలిగ్రాం వెల్లడించింది. దేశ చట్టాలకు లోబడి, దర్యాప్తునకు సహకరిస్తున్నామని తెలిపింది. లీకేజీ వ్యవహారంలో ఈ సోషల్ మీడియా సంస్థపైనా విమర్శలు ➤ మిగతా 2వ పేజిలో..

# తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతీస్తున్న ప్రభుత్వం

- బొగ్గు గనుల వేలంలో పాల్గొనడమే నిదర్శనం
- కాంగ్రెస్, బిజెపిలు తోడు దొంగలన్న కెటిఆర్



హైదరాబాద్,జూన్22(( నిజం చెపుతాం న్యూస్ )

కాంగ్రెస్, బిజెపిలు తోడుదొంగలని, సీఎం రేవంత్ రెడ్డిపై, ఆయన చెబుతున్న అబద్దాలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి గద్దెపై రేవంత్ ఎక్కిన తర్వాత కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టుపెడుతున్న తీరు ప్రతి ఒక్క తెలంగాణ పౌరుడు

# కేంద్రం పన్నుల వాటా సవరించాలి

- కేంద్ర ప్రాయోజిత పథకాలపై పున:సమీక్షించాలి
- సర్ చార్జీలు, సెస్ లపై 10 శాతం మించి ఉండొద్దు
- వెనుబడిన జిల్లాలకు నిధుల కేటాయింపు పెంచాలి
- ఫర్టిలైజర్స్ పై జీఎస్టీ 18 నుంచి 5 శాతానికి తగ్గించాలి
- నిర్మలా సీతారమన్‌తో సమావేశంలో భట్టి విక్రమార్క ప్రతిపాదనలు

న్యూఢిల్లీ,జూన్22( నిజం చెపుతాం న్యూస్ )

విభజన చట్టంలో కేంద్రం నుంచి విడుదల కావాల్సిన రూ. 2200 కోట్లు ఇంకా విడుదల కాలేదని ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. .జీఎస్టీ సమావేశంలో పాల్గొన్న భట్టి రాష్ట్రాలకు పన్ను వెసులుబాటు ఇవ్వాలని కోరామన్నారు. మూలధనం వ్యయాన్ని పెంచి పథకాలు కొనసాగించాలన్నారు. ➤ మిగతా 2వ పేజిలో..

# ఎపిలో బుల్‌డోజ్ రాజకీయాలు

**కార్యాలయ కూల్చివేతపై జగన్ మండిపాటు**

**కూల్చిన ప్రాంతాన్ని పరిశీలించిన అంబటి**

గుంటూరు,జూన్22( నిజం చెపుతాం న్యూస్ )

తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం కూల్చివేత ఘటనపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ కక్షసాధింపు

చర్యలకు దిగిన చంద్రబాబు.. తన దమనకాండను మరోస్థాయికి తీసుకెళ్లారని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'చంద్రబాబు నాయుడు ఒక నియంతలా తాడేపల్లిలో దాదాపు పూర్తి కావొచ్చిన కేంద్ర కార్యాలయాన్ని బుల్డోజర్లతో కూల్చివేయించారు. హైకోర్టు ఆదేశాలనూ బేఖాతరు చేశారు. రాష్ట్రంలో చట్టం, న్యాయం పూర్తిగా ➤ మిగతా 2వ పేజిలో..

# అయ్యన్న ఎంపికతో సభకు హుందాతనం

- సుదీర్ఘ రాజకీయ అనుభవంతో ప్రత్యేక ముద్ర
- గౌరవసభగా ఇక మంచి నిర్ణయాలకు ఆస్కారం
- స్పీకర్‌ను అభినందిస్తూ సిఎం చంద్రబాబు ప్రసంగం

అమరావతి,జూన్22(నిజం చెపుతాం న్యూస్

ఎపి శాసనభ సమావేశాలు రెండోరోజు శనివారం స్పీకర్ ఎన్నికతో ప్రారంభం అయ్యాయి. స్పీకర్‌గా అయ్యన్న పాత్రుడి ఎన్నికను సభ్యులు అభినందించారు. ఆయన స్పీకర్‌గా ఇక సభను హుందాగా నడిపించాలని, గౌరవసభ ముందుకు తీసుకుని వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ క్రమంలో సిఎం చంద్రబాబు తొలుత మాట్లాడుతూ...అసెంబ్లీలో అత్యంత సీనియర్ సభ్యుల్లో అయ్యన్న పాత్రుడు ఒకరని అన్నారు. స్పీకర్‌గా అయ్యన్న ఎన్నిక అనంతరం ఆయన మాట్లాడారు. అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషమన్నారు. ఎన్టీఆర్ పిలుపుతో 25 ఏళ్ల వయసులో అయ్యన్నపాత్రుడు రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. 7 సార్లు ఎమ్మెల్యే, ఒకసారి ఎంపీగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రిగా తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక ముద్ర వేశారని కొనియాడారు. ఏ పదవి ఇచ్చినా వన్నె తెచ్చారని పేర్కొన్నారు. 66 ఏళ్ల వయసు ఉన్నా అయ్యన్న ఇప్పటికీ ఫైర్ బ్రాండే. నీతి, నిజాయతీ, నిబద్ధతను పుణికి పుచ్చుకొని రాజకీయాలు చేశారు. గత ఐదేళ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఆయనపై అనేక పోలీసు స్టేషన్లలో కేసులు పెట్టి వేధించారు. 23 కేసులు పెట్టినా రాజీలేని పోరాటం చేశారు. ఆయన చట్టసభకు రావడం అరుదైన గౌరవం. మనందరిపై పవిత్ర బాధ్యత ఉందని గుర్తుంచుకోవాలి. సమర్థంగా పనిచేస్తే గౌరవం దానంతట అదే వస్తుందని బాబు అన్నారు.

# నీట్ రద్దుతో విద్యార్థులకు నష్టం

**కొందరి వల్ల లక్షలాది మందికి కష్టం**

**విద్యాశాఖ మంత్రి ధర్మేందర ప్రధాన్**

న్యూఢిల్లీ,జూన్22(( నిజం చెపుతాం న్యూస్

వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన 'నీట్- యూజీ2024 ప్రవేశపరీక్ష దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. పరీక్షకు ముందు రోజే పేపర్ లీకైందంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు ఏకంగా 67 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం అనుమానాలను మరింత బలపరుస్తోంది .పేపర్ లీకైనట్లు ఓ వైపు కేంద్రం పరోక్షంగా అంగీకరిస్తున్నా.. పరీక్షను రద్దుకు మాత్రం ససేమిరా అంటోంది. అసలు నీట్ పరీక్షను రద్దు చేయకపోవడానికి గల కారణాలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ వివరించారు. నీట్- యూజీ ప్రవేశ పరీక్ష పేపర్ ➤ మిగతా 2వ పేజిలో..

# పేపర్ లీకేజీలకు ఇక కఠన చర్యలు

- పేపర్ లీక్ చేస్తే 5నుంచి పదేళ్ల జైలు
- కోటి వరకు జరిమానా విధింపు
- అమల్లోకి వచ్చిన ప్రివెన్షన్ యాక్ట్




న్యూఢిల్లీ,జూన్22( ( నిజం చెపుతాం న్యూస్ )

దేశంలో వరుస పేపర్ లీకులతో సతమవుతున్న కేంద్రం ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ మొదలుపెట్టింది. పేపరు లీకేజీలకు కారణమైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకుగాను యుద్ధప్రాతిపదికన 'ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్(ప్రివెన్షన్ ఆఫ్ అన్ ఫెయిర్ మీన్స్)యాక్ట్-2024ను అమల్లోకి తీసుకొచ్చింది. ఇది జూన్ 21 నుంచి అమల్లోకి వచ్చినట్లు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకు సంబంధించి న్యాయశాఖ నిబంధనలు రూపొందిస్తోందని, త్వరలో నోటిఫై చేస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేందప్రధాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఆ వ్యాఖ్యలు చేసిన 24 గంటల్లోపే కేంద్ర సిబ్బంది, వ్యవహారాలశాఖ ఈ చట్టాన్ని అమల్లోకి తెస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం ఎవరైనా చట్టవిరుద్ధంగా పరీక్ష పేపర్లను అందుకున్నా, ప్రశ్నలు, జవాబులను లీక్ చేసినా, పరీక్ష రాసే వారికి అనుచితంగా సాయం చేసినా, కంప్యూటర్ నెట్‌వర్క్‌ను ట్యాంపరింగ్ చేసినా, నకిలీ పరీక్షలు నిర్వహించినా, నకిలీ ప్రవేశపరీక్ష కార్డులు జారీ చేసినా నేరంగా పరిగణిస్తారు. పేపరు లీక్ చేసేవాళ్లకు 5 నుంచి 10 సంవత్సరాల వరకు జైలుశిక్షతోపాటు రూ.కోటి వరకు జరిమానా విధించే వెసుబాటు ఉంది. ఇందులో భాగస్వాములు వ్యవస్థీకృత నేరానికి పాల్పడినట్లు రుజువైతే.. వారి ఆస్తులనూ జప్తు చేస్తారు. పరీక్ష నిర్వహణకు అయిన ఖర్చునూ వారినుంచే వసూలు చేస్తారు. ఈ కొత్త చట్టం ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడినా, మాల్ ప్రాక్టీస్ చేసినా, నకిలీ వెబ్‌సైట్లు తెరిచినా గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.కోటి వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. యూపీఎస్సీ, ఎస్‌ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్, ఎన్‌డీఏ తదితర పోటీ పరీక్షలతో పాటు నీట్, జేఈఈ, సీయూఈటీ వంటి ఎంట్రన్స్ టెస్టులకు సైతం చట్టం వర్తించనుంది. పేపర్ లీక్ కేసుల్లో దోషులుగా తేలే వారికి కనీసం మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష పడుతుంది. అయితే పేపర్ లీక్ వ్యవహారాల్లో వ్యవస్థీకృత నేరాలకు పాల్పడిన వారికి ఐదు ➤ మిగతా 2వ పేజిలో..

# అర్హులైన వారందరికీ రైతు భరోసా వస్తుంది

**వ్యవసాయ శాఖ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

➤ మిగతా 3వ పేజిలో..

# తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతీస్తున్న ప్రభుత్వం

➢ మొదటి పేజీ తరువాయి

గమనిస్తున్నారని చెప్పారు. రేవంత్, ఆయన ప్రభుత్వం చేస్తున్న అబద్దాల ప్రచారం చూసి జోసెఫ్ గోబెల్స్ కూడా తన సమాధిలోనే తలదించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని పోరాటం చేసి తెలంగాణ సాధించుకున్న పార్టీ తమదన్నారు. మరోవైపు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వినకుండా వాటిని క్రూరంగా అణిచి, వేల మందిని చంపిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తమ ప్రభుత్వం తెలంగాణలోని బొగ్గు గనుల అమ్మకాన్ని ఎల్లప్పుడూ వ్యతిరేకించిందన్నారు. అందుకే ప్రభుత్వం ఏ రోజూ వేలంలో పాల్గొనలేదని చెప్పారు. కానీ నేడు కాంగ్రెస్ పార్టీ నిస్సిగ్గుగా వేలంలో పాల్గొని తెలంగాణ ప్రయోజనాలను దెబ్బ కొడుతుందని తెలిపారు. గతంలో కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో తెలంగాణ బొగ్గు గనులను వేలం వేసిందని, కానీ బీఆర్ఎస్ వ్యతిరేకించడంతో ఇప్పటిదాకా అక్కడ నుంచి ఒక త్తటెడు బొగ్గు కూడా ఆ కంపెనీలు ఎత్తలేదని తెలిపారు. వేలంలో గనులను దక్కించుకున్న రెండు కంపెనీలు కేవలం బీఆర్ఎస్ పార్టీ సింగరేణి ప్రయోజనాల కోసం నిలబడడంతోనే మైనింగ్ ప్రారంభించలేదన్నారు. కేంద్రంలోని బీజేపీ.. గనులను కేటాయించినా, కేవలం రాష్ట్ర ప్రభుత్వ కఠిన వైఖరి, నిబద్ధత వల్లనే ఆ కంపెనీలు సింగరేణి బొగ్గును తవ్వలేకపోయాయని చెప్పారు. ఆ పూర్తి క్రెడిట్ బీఆర్ఎస్‌కు దక్కుతుందన్నారు. కానీ రేవంత్ పేర్కొన్న ఆ రెండు కంపెనీలు మహారాష్ట్రలో కాంగ్రెస్, శివసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టాక్లి, జెన, బెల్లోర గనులను దక్కించుకున్న విషయం మర్చిపోవద్దని హితవు పలికారు.తెలంగాణ ప్రజల హక్కులను, ఆస్తులను, వనరులను తాకట్టు పెట్టడంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు తోడుదొంగల్లా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే నదీ జలాల వాటాను వదులుకున్న

కాంగ్రెస్ తీరును రాష్ట్ర ప్రజలు తెలుసుకున్నారని చెప్పారు. తాజాగా బీజేపీకి అందిస్తున్న సహకారంతో సింగరేణి సంస్థను ప్రైవేటుపరం చేయాలన్న కుట్ర అందరికీ తెలిసిపోయిందని వెల్లడించారు. గనుల వేలంలో పాల్గొన్న మిమ్మల్ని, మీ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని తెలంగాణ చరిత్ర క్షమించదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రానికి మీరు, మీ జాతీయ పార్టీలు చేస్తున్న ద్రోహానికి ప్రజలు సరైన సమయంలో ప్రజలు బలమైన గుణపాఠం చెప్తారని కేటీఆర్ అన్నారు.

# కేంద్రం పన్నుల వాటా సవరించాలి

➢ మొదటి పేజీ తరువాయి

ఆదాయ పంపిణీలో అసమానతలు పెరిగిపోతున్నాయన్నారు. కేంద్ర పన్నులతో రాష్ట్రాల ఆదాయం తగ్గిందని చెప్పారు. కొన్ని కేంద్ర ప్రాయోజిత పథకాలపై పున:సమీక్షించాలని కోరారు. సర్ చార్జీలు, సెస్ లపై 10 శాతం మించి ఉండొద్దన్నారు. స్కిల్ డెవల్ పమెంట్ సెటర్లను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరామని మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. వెనుబడిన జిల్లాలకు నిధుల కేటాయింపు పెంచాలన్నారు. తెలంగాణకు మరిన్ని నవోదయ పాఠశాలలు పెంచాలన్నారు. మూసీ డెవలప్ మెంట్ ప్రాజెక్టుకు కేంద్ర సహకారం కోరామన్నారు. ఫర్టిలైజర్స్ పై జీఎస్టీ 18 నుంచి 5 శాతానికి తగ్గించాలని కోరినట్లు చెప్పారు. రాష్ట్ర సమస్యలపై మరోసారి నిర్మలాసీతారామన్ ను కలుస్తామని వెల్లడించారు. .

హైదరాబాద్ గ్లోబల్ సిటీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బొగ్గు వేలంపై బీఆర్ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని .. వారి వల్లే బొగ్గు వేలం చట్టం వచ్చిందని చెప్పారు. బొగ్గు వేలం ఆపితే ఇల్లందు, సత్తుపల్లి గనులు ఎందుకు పోయాయని ప్రశ్నించారు. సింగరేణికి నష్టం జరిగేలా తమ సొంత వారికీ గనులు వచ్చేలా బీఆర్ఎస్ అధిష్ఠానం వ్యవహరించిందని ధ్వజమెత్తారు. అంతర్గత వనరులు సమీకరించుకుని తాము రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ప్రీ బి÷-జడెట్,జీఎస్టీ కౌన్సిల్ సమావేశం శనివారం ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ... కేంద్ర ప్రాయోజిత పథకాల్లో కొంత వెసులుబాటు కల్పించాలని కోరారు. ఆయా రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా నిధులు ఉపయోగించుకునే అవకాశం



ఇవ్వాలన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. సమాజంలో అసమానతలు తగ్గించేందుకు సమ్మిళిత అభివృద్ధి చేయాలని కోరారు. సెస్, సర్ ఛార్జ్ పన్నులు పది ఋుఋుశాతం మించకుండా చేయాలన్నారు. రాష్ట్రాల నికర రుణపరిమితి సీలింగ్ ముందుగానే చెపితే దానికి అనుగుణంగా బ్జడెట్ పెట్టుకుంటామని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు ఉండాలని కోరారు. కేంద్ర ప్రాయోజిత పథకాల కింద గత ఏడాది తెలంగాణకు 1.4 శాతమే నిధులు వచ్చాయని తెలిపారు. ఉపాధి హామీ నిధులు ఆస్తుల సృష్టి పనులకు వినియోగించేలా అనుమతులు ఇవ్వాలని కోరారు. మూసి రివర్ ఫ్రంట్‌కు నిధులు కేటాయించాలని కోరామని భట్టి విక్రమార్క అన్నారు.

# కలత చెందిన మనసును కుదట పరిచే దే సంగీతం... సంగీత గాయకురాలు పొలమడ సత్యదీప

ధర్మవరం జూన్ 22 (నిజం చెపుతాం) నాకు చాలా నచ్చింది నా మనసును కుదట పరిచే అమ్మ జోల పాట వంటిదే సంగీతం అని సంగీత గాయకురాలు పొలమడ సత్య దీప తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రపంచ సంగీత దినోత్సవం యొక్క ప్రాధాన్యత, సంగీతంలోని పలు విషయాలను సంగీత కళాకారులకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ చతుర్వేదంలోని మూడవదైన సామవేదంలోని ఒక భాగమే సంగీతము అని అంటారని తెలిపారు. గీతము అనగా పాడుట సంగీతము అనగా శృతిలయలతో మంచిగా పాడుట అని అర్థం. ప్రతి మనిషికి ఉల్లాసము, ఉత్తేజములతో మనసును ఆహ్లాదపరుస్తూ తన్మయ తత్వాన్ని ఇచ్చే సరిగమపదనిసలను వివరంగా తెలిపారు. సంగీత శాస్త్రము అనేకమంది వాగ్దేవికాలను, పితామహులు, ప్రచారకులు జనంలోకి భక్తి తత్వాన్ని పెంచిన ఎందరో మహానుభావులకు సంగీత దినోత్సవం అంకితం చేయడం జరిగిందని తెలిపారు. తాను ఎంతో మందికి సంగీత



శిక్షణను ఆన్లైన్ ద్వారా ఇస్తూ, రచయిత్రిగా, వీణ వాదినిగా, డాక్టర్ నంది అవార్డు, ఆధ్యాత్మిక రత్న, నేషనల్ సేవారత్న, శ్రీ వాసవి సేవా రత్న అను పురస్కారములను అవార్డులను పొందడం జరిగిందని తెలిపారు. సరిగమపదనిస ఈ శ్రద్ధ స్వరములను జీవజాలం నుంచి గ్రహించిన మహర్షులు ప్రసాదించిన సంగీత శాస్త్రము అనేకమంది వాగ్గేయకారులు, పితామహులు, ప్రచారకులు ప్రజల్లోకి భక్తి తత్వాన్ని పెంచడం జరిగిందని తెలిపారు. తాను రాష్ట్రంలోని జిల్లావ్యాప్తంగా పలు దేవాలయాలను సంగీత కచేరీలు, వాటి ప్రాధాన్యతలను వివరించడం జరుగుతున్నదని తెలిపారు. కావున ప్రతి తల్లిదండ్రులు, తమ పిల్లలకు సంగీతమును నేర్పుతూ భారతీయ సంస్కృతి కలలను విస్తరింప చేయాలని వారు తెలిపారు.

# అధికారుల కోసం....ప్రజల ఎదురుచూపు

ధర్మవరం జూన్ 22 (నిజం చెపుతాం) పట్టణం తహసిల్దార్ కార్యాలయంలో ప్రస్తుతం 18 రోజులు గడుస్తున్న తాసిల్దార్ కార్యాలయంలో కనిపించని అధికారులు మండల వీఆర్వోలు వారు విధులు హాజరుకాకుండా కొంతమంది తహసిల్దార్ కార్యాలయానికి వచ్చి తమకేమీ పట్టీ పట్టనట్లుగా కాలయాపన చేస్తున్నారు ప్రజలు మాత్రం తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి అధికారులు పట్టించుకోవడంతో ఇబ్బందులకు గురి అవుతున్నారు,అలాగే విద్యార్థులు స్కూళ్లలో జాయిన్ అవ్వడానికి క్యాస్ట్ సర్టిఫికెట్లు అత్యవసరం ఉందని చెప్పిన, పట్టించుకునే నాధుడే లేరు మరో పక్క రైతులు బ్యాంకుల నందు రెన్యువల్ చేయించుకోవడానికి వన్ బి లు కావాలని ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న కూడా ఏ అధికారి స్పందించడం లేదు కొంతమంది అధికారులు తహసిల్దార్ వచ్చి చెట్ల కింద బయట తిరుగుతూ రైతులను విద్యార్థులను ఇబ్బంది కలిగిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.




# హెల్త్ టూరిజం హబ్‌గా తెలంగాణ

➢ మొదటి పేజీ తరువాయి

పూర్తి చేసి పేదలకు సేవలు అందించడం అభినందనీయమన్నారు. నిరుపేదలకు వైద్యసేవలు అందించాలన్న ఎన్టీఆర్ ఆశయాలను అమలు చేయడం చూసి స్వర్గం నుంచి మనల్ని ఆశీర్వదిస్తానన్నారు. నిరుపేదలకు క్యాన్సర్ వ్యాధిని నయం చేసేందుకు వైద్యరంగంలో విశేష కృషి చేసిన ఎన్టీఆర్ బసవతారం ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆసుపత్రికి సంబంధించి ఎలాంటి సహకారం అందించాలన్నా మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆసుపత్రి ఛైర్మన్ బాలకృష్ణ హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమంలో చంద్రబాబు నాయుడుతో పోటీపడే అవకాశం వచ్చిందన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలుగు రాష్ట్రాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలన్నారు. ఎన్టీఆర్‌కు రాజకీయాలు, సంక్షేమం వారసత్వంగా వచ్చాయి. రెండు కిలోల బియ్యంతో బసవతారకం ఆస్పత్రిని నిర్మించి పేదలకు అండగా నిలిచారని ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ మొదటి తరం అయితే, రెండో తరం చంద్రబాబు, బాలకృష్ణ అని, మూడో తరం లోకేష్, భరత్ అని

రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ మూడో తరం కూడా దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తు న్నట్లు తెలిపారు. నందమూరి తారక రామారావు భార్య, బాలకృష్ణ తల్లి బసవతారకం క్యాన్సర్‌తో మరణించారు. ఆ సమయంలో క్యాన్సర్ చికిత్స అందుబాటులో లేదు. దీంతో కేన్సర్ బారిన పడిన పేదలు వైద్యం చేయించుకోలేకపోతు న్నారు. అందుకే పేదలకు వైద్య సహాయం అందించేందుకు ఎన్టీఆర్ ఈ బసవతారకం ఆసుపత్రిని ప్రారంభించారు. డొనేషన్‌తో నడిచే ఈ ఆసుపత్రిలో పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందుతుంది. అందుకే అన్ని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి క్యాన్సర్ రోగులు వచ్చి చికిత్స పొందుతున్నారు. క్యాన్సర్ మహమ్మారి ప్రజలను పట్టి పీడిస్తోందని బసవతారకం ఆసుపత్రి ఛైర్మన్, మేనేజింగ్ ట్రస్టీ నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆసుపత్రి సేవల విస్తరణ కోసం సీఎం రేవంత్‌రెడ్డి సహకారం కోరగానే అంగీకరించారని చెప్పారు. దాతల సహకారంతో ఆసుపత్రి ఈ స్థాయికి చేరుకుందని తెలిపారు. సేవలను మరింత విస్తరించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, డా.నోరి దత్తాత్రేయుడు పాల్గొన్నారు.

# యూజీసీ నెట్ పరీక్ష పత్రం లీక్

➢ మొదటి పేజీ తరువాయి

రావడంతో ఈ స్పందన వచ్చింది. దానిలో లీక్ అయిన పేపర్ అసలు పత్రంతో సరిపోలిందని ఇప్పటికే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. యూజీసీ నెట్ అవకతవకలపై సీబీఐ దర్యాప్తు చేస్తోన్న సంగతి తెలిసిందే. త్వరలో నెట్ పరీక్ష కొత్త తేదీని ప్రకటిస్తామని తెలిపింది. యూజీసీ నెట్ పరీక్షకు దాదాపు 11 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌నకు అర్హత సాధించడానికి, పీహెచ్‌డీల్లో ప్రవేశాలకు, విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకాలకు అర్హత సాధించడానికి ఈ పరీక్షను కేంద్రం నిర్వహిస్తోంది.

# పేపర్ లీకేజీలకు ఇక కఠిన చర్యలు

➢ మొదటి పేజీ తరువాయి

నుంచి పదేళ్ల జైలుశిక్ష విధించాలని బిల్లులో పెట్టారు. విద్యార్థులు, ఉద్యోగార్థుల భవిష్యత్‌తో ఆడుకోవడమే కాబట్టి.. ఇలాంటి నేరాలు చేసే వారికి భవిష్యత్ లేకుండా చేసేలా శిక్షలు ఉంటాయి. పరీక్షల నిర్వహణ బాధ్యతలను చేపట్టే సర్వీస్ ప్రొవైడర్ సంస్థలు పేపర్ లీక్ చేసినట్లు తేలితే వాటికి రూ.కోటి వరకు జరిమానా విధిస్తారు. పరీక్ష నిర్వహణకు అయిన ఖర్చునంతా సంస్థ నుంచి రికవర్ చేయాలనే ప్రతిపాదనను కూడా ఈ బిల్లులో పొందుపరిచారు. ఇలాంటి సంస్థపై పరీక్షలు నిర్వహించకుండా నాలుగేళ్ల పాటు బ్యాన్‌ను కూడా విధిస్తారు. పేపర్ లీక్ కేసుల విచారణను డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లేదా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ స్థాయి కంటే తక్కువ లేని అధికారి నిర్వహించాల్సి ఉంటుంది. దర్యాప్తును ఏదైనా కేంద్ర ఏజెన్సీకి అప్పగించే అధికారం కూడా కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. ఈ బిల్లులో పేపర్ లీక్‌తో ముడిపడిన 20 రకాల నేరాలు, అక్రమాలకు పాల్పడే వారికి విధించాల్సిన శిక్షల గురించి ప్రస్తావించారు. మాస్ కాపీయింగ్, జవాబు పత్రాలను తారుమారు చేయడం, ఓఎంఆర్ షీట్లను ట్యాంపరింగ్ చేయడం వంటివన్నీ ఈ నేరాల జాబితాలో ఉన్నాయి.

# నీట్ రద్దుతో విద్యార్థులకు నష్టం

➢ మొదటి పేజీ తరువాయి

లీకేజ్ వల్ల కొందరు విద్యార్థులు లాభపడి ఉన్నప్పటికీ.. పరీక్షను రద్దు చేస్తే ఎంతో కష్టపడి చదివి రాసిన లక్షలాది మంది విద్యార్థులు నష్టపోతారని పేర్కొన్నారు. పాసైన వారి కష్టమంతా వృథా అవుతుందని చెప్పారు. 2004, 2015లో ఈ తరహా ఘటనలే చోటు చేసుకున్నాయని, అయితే లీకేజీ వ్యవహారం భారీ ఎత్తున జరగడంతో అప్పట్లో పరీక్షను రద్దు చేసినట్లు గుర్తు చేశారు. అయితే, ఈసారి లీకేజీ కొన్ని సెంటర్లలో మాత్రమే జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయని, నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మరోవైపు నీట్-యూజీ 2024 కౌన్సెలింగ్ ప్రక్రియను వాయిదా వేసేందుకు సుప్రీం కోర్టు కూడా నిరాకరించింది. జులై 6న నిర్వహించాల్సిన కౌన్సిలింగ్‌ను యథాతథంగా కొనసాగించాలని శుక్రవారం ఆదేశించింది. అంతేకాకుండా పేపర్ లీకేజీపై పెనుదుమారం కొనసాగుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం కూడా కీలక నిర్ణయం తీసుకుంది. పరీక్షల నిర్వహణ ప్రక్రియలో సంస్కరణల కోసం ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఏడుగురు సభ్యులుండే ఈ కమిటీకి ఇస్రో మాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్ నేతృత్వం వహించనున్నట్లు తెలిపింది.

# ఎపిలో బుల్‌డోజ్ రాజకీయాలు

➢ మొదటి పేజీ తరువాయి

కనుమరుగైపోయాయి. ఎన్నికల తర్వాత చోటుచేసుకుంటున్న హింసాత్మక ఘటనలతో రక్తాన్ని పారిస్తున్న చంద్రబాబు.. ఈ ఘటన ద్వారా ఈ ఐదేళ్లపాటు పాలన ఏవిధంగా ఉండబోతుందనే హింసాత్మక సందేశాన్ని ఇవ్వకనే ఇచ్చారు. ఇదిలావుంటే తాడేపల్లిలో కొత్తగా నిర్మిస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యాలయం కూల్చివేతపై మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. ఆయన శనివారం ఉదయం కూల్చివేత స్థలాన్ని సందర్శించి మీడియాతో మాట్లాడారు. 'నిర్మాణంలో ఉన్న కట్టడాన్ని 2 గంటల్లో నేలమట్టం చేశారు. ఇది వైఎస్సార్‌సీపీ ఆఫీసు నిర్మాణం కోసం నిర్మించాం. కేబినెట్ ఆమోదం పొందాకే స్థలాన్ని తీసుకున్నాం. గతంలో టీడీపీ ప్రభుత్వంలో ఉన్న సమయంలో కూడా పార్టీ ఆఫీసు కోసం స్థలం కేటాయించింది. కక్ష సాధింపుతో కూల్చివేయడాన్ని ప్రజాస్వామ్య వాదులు ఖండించాల్సిన అవసరం ఉంది. చట్టబద్ధమైన పరిపాన చేస్తున్న చంద్రబాబు మాటలేవి?. కక్షసాధింపుతో వైఎస్సార్‌సీపీ భవనాన్ని కూల్చారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. కూల్చివేత చట్టబద్ధంగా జరగలేదు' అని అంబటి అన్నారు.కూల్చిన పార్టీ ఆఫీసు వద్దకు వైఎస్సార్‌సీపీ నేతలు చేరుకున్నారు. సీతానగరం భవన ప్రాంతాన్ని వైఎస్సార్‌సీపీ నేతలు పరిశీలించారు.

## బొగ్గు బావులని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ఆలోచను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలి.



-సిఐటియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 22(నిజం చెపుతాం)

బొగ్గు బావులని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కేంద్ర ప్రభుత్వ ఆలోచన విరమించుకోవాలని,సింగరేణికి బొగ్గు బావులను కేటాయించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు,కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బొగ్గు బావుల ప్రైవేటీ కరణని నిలిపివేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వంలో తెలంగాణ నుండి గనులు భూగర్భ శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి మంత్రి పదవి చేపట్టిన వెంటనే దేశవ్యాప్తంగా 67 బొగ్గు గనులను ప్రైవేటుపరం చేయడం సిగ్గుచేటు అన్నారు. దేశ సహజ వనరులు అన్ని కూడా ప్రజలకు చెందాల్సినవి కానీ కొంత మంది కార్పొరేట్ శక్తుల లాభాల కోసం బొగ్గు బావులను ప్రైవేటుపరం చేయడం సరైనది కాదన్నారు. నిత్యం దేశభక్తి గురించి మాట్లాడే బిజెపి నాయకులు దేశ సహజ వనరులను అమ్ముతూ..? దేశ సంపదను కొల్లగొడుతున్నారని విమర్శించారు. 139 సంవత్సరాల క్రితం తెలంగాణలో ఉన్న సహజ వనరులైన సింగరేణి కోల్ మైన్ ప్రైవేట్ పరం చేయడం కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ,బోడ ఉదయభాగ్య, పి.ఎన్.ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,నాయకులు సిలివేరు ఎల్లయ్య, పాలడుగు రవి, రాంబాబు,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం వలన ఆటో వాళ్ల పరిస్థితి అధ్వానంగా మారింది.



మునుగోడు జూన్ 22 నిజం చెపుతాం :మునుగోడు మండలంలోని ఆటోని నమ్ముకుని బ్రతికే వాళ్ళు గొప్ప వాళ్ళు కాకపోవచ్చు కానీ తమ కుటుంబాన్ని ఏ బాధ లేకుండా పోషించుకునే వాళ్ళం,ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం వల్ల తమ ఆటోలలో ఎవరు ఎక్కడం లేదని కనీసం ఆటో డీజిల్ ఖర్చు మందం కూడా సంపాదించలేకపోతున్నామని ఆటో వాళ్ళు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేరే పని చేయలేక ఇండ్లు గడవక రోజు రోజుకి తమ పరిస్థితి దారుణంగా తయారైందని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో వాళ్లను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ప్రకటించిన సంవత్సరానికి 12000 రూపాయలు వెంటనే ఇవ్వాలని లేనిచో మా కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

## అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పది



బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి

చౌటుప్పల్,జూన్22 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండల కేంద్రం బంగారిగడ్డ ప్రాంతానికి చెందిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు కానుగుల సత్యవతి వెంకటయ్య టీచర్ 41సంవత్సరాలుగా ఉత్తమ బోధన చేసి ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సమావేశం లో ముఖ్య అతిథిగా చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాతు అన్ని వృత్తులకంటే ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పది అని,తల్లీ గర్భం లో దేవుడు జీవం పోస్తే తరగతి గదిలో విద్యార్థి తలరాతను మార్చేది గురువు అని అన్నారు.ప్రాథమిక దశలో తనకు విద్యను బోధించిన గురువుకు అతిథిగా వెళ్లి సన్మానిచడం గర్వంగా ఉందని ఆయన తన అనుభూతిని పంచుకున్నారు.

## నర్సాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ కి వినతి



రాజాపేట,ఆగస్ట 22( నిజంచెపుతాం)

నర్సాపూర్ గ్రామానికి విద్యార్థుల సౌకర్యం కోసం బస్సు సౌకర్యం కల్పించాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ కు శనివారం తాజా మాజీ సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఉదయం సాయంత్రం వేళలో విద్యార్థులకు బస్సులు ఏర్పాటు చేయాలని,గతంలోని నైట హాల్ట్ సికింద్రాబాద్ బస్సును కూడా పునరుద్ధరించాలని ఆయన కోరారు.

## రిటైర్డ్ టీచర్ ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ కుమార్





చౌటుప్పల్,జూన్22 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసి పదవి విరమణ పొందిన కానుగు సత్యవతి- వెంకటయ్యను వారి నివాసంలో చౌటుప్పల్ మాజీ వార్డు సభ్యులు, చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి ఖలీల్,ఎండి ఎజాస్, రాఘవేంద్ర,రియాజ్, కృష్ణ,కరీం,రాకేష్ రెడ్డి, శ్రీశైలం,తిరుమలేష్, రాంప్రసాద్,యాదయ్య తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## అర్హులైన వారందరికీ రైతు భరోసా వస్తుంది

**వ్యవసాయ శాఖ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



ఆలేరు జూన్ 22 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వ్యవసాయ శాఖ అధికారులతో రివ్యు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా,అన్ని మండలాల,గ్రామాల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ వ్యవసాయ శాఖపై పూర్తి స్థాయి రివ్యు నిర్వహించి రైతులకు ఎక్కడ ఇబ్బంది రాకుండా చూడలన్నారు.వ్యవసాయం దండగ కాదు వ్యవసాయం పండగ అనే విధంగా వరంగల్ రైతు డిక్లరేషన్ ఇచ్చిన మాట ప్రకారం నిన్న జరిగిన కేబినెట్ భేటిలో 2 లక్షల రైతు రుణమాఫికి నిర్ణయం తీసుకోవటం చాలా సంతోషమన్నారు.12-డిసెంబర్ -2018 నుండి 9-డినంబర్ - 2023 మధ్యలో తిసుకున్న రైతులివి ఋణమాఫీ అవుతాయన్నారు.రైతు భరోసాకు కూడా మంత్రి వర్గ ఉపసంఘం నియమించమన్నారు.అర్హులైన వారందరికీ రైతు భరోసా వస్తుందన్నారు.రైతులకు ప్రభుత్వనికి మధ్య అనుసంధాన కర్తలు వ్యవసాయశాఖ ఉద్యోగులు,అందుకే మొట్ట మొదలు రివ్యూ నిర్వహిస్తుమన్నారు.రైతు బిడ్డగ వ్యవసాయంలో ఉన్న కష్టనష్టాలు నాకు తెలుసు అన్నారు.రైతు వేదికలను ఉపయోగించి ఏ.ఈ.ఓ లు అవగాహన సదస్సులు నిర్వహించి,వ్యవసాయ శాస్త్ర వేత్తల సూచనలు సలహలు ఇవ్వాలన్నరు.కొన్ని రైతు వేదికలు పూర్తి నిర్మాణము కాలేదని పూర్తి అయినవాటిని కొన్నీ మరమ్మతులు చేయిస్తానని అన్నారు.రైతు రుణ మాఫీ, రైతు భరోసా పథకాలు ప్రారంభ మవుతున్నందున నియోజకవర్గంతో ఏ ఒక్క రైతుకి అన్యాయం జరగకుండ ఏ.ఈ.ఓ లు అప్రమత్తంగా ఉండాలన్నారు.రైతుల ప్రతి పంటను ఆన్ లైన్లో నమోద్ చేస్తున్నార అని అడిగి తెలుసుకున్నారు.మీకెమైన ప్రభుత్వపరంగా సహయం కావాలంటే మా దృష్టికి తీసుకువస్తే మంత్రులతో చర్చించి సమస్యలు పరిష్కారం చేస్తానన్నారు.రైతులను ఒకే రకమైన పంటలు (వరి, పత్తి) కాకుండ పంట మార్పిడి చేపించి కొత్త రకాలైన వాణిజ్యపంటలు వేసుకునే విధంగా ప్రొత్స హించాలని తెలిపారు.

## ఐ.వి.ఎఫ్ ప్రమాణ స్వీకారనికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఆహ్వానం



ఆలేరు జూన్ 22 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఆదివారం నాడు జరగనున్న ఐవిఎఫ్ యాదాద్రి జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆహ్వానం అందజేసిన ఐవీఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి,మురాశెట్టి రాజేశ్వర్ లు. ఈ కార్యక్రమానికి ఐ.వి.ఎఫ్ అతిరథ మహారథులు,ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ గా చెన్నగోని అంజయ్య గౌడ్





చౌటుప్పల్,జూన్ 22 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ గా చెన్నగోని అంజయ్య గౌడ్ ను శనివారం నియమించారు. సభ్యులుగా బోరేం నర్సిరెడ్డి,బాతరాజు సాయిలు,దూర్క కృష్ణ,సప్పిడి వెంకట్ రెడ్డి,బొడ్డు పద్మను నియమించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సింగిల్ విండో చైర్మన్చెన్నగోని అంజయ్య గౌడ్ మాట్లాడుతూ.. ఒక సంవత్సరానికి రెండుసార్లు సర్వసభ్య సమావేశాలు జరగాలని దీనికి విరుద్ధంగా గత చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి నాలుగు సంవత్సరాలుగా జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించకుండా కోరం లేకుండా అధికారులకు నిర్వహించానని తప్పుడు సంకేతాలు పంపారని అన్నారు. అనేకమార్లు వైస్ చైర్మన్ గా ఉన్న నేను డిసిఓ కు ఫిర్యాదు చేశానని రైతులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన డిసిఓ ఒక ఫీల్డ్ ఆడిటర్ ను నియమించి సంపూర్ణంగా సొసైటీలో ఎంక్వైరీ చేసి మునుపు ఉన్న కమిటీని పూర్తిగా రద్దు చేయడం జరిగిందని తెలియజేశారు. రైతులు అవస్థలు పడుద్దనే ఉద్దేశంతో సొసైటీని దృష్టిలో ఉంచుకొని అధికారులు పర్సన్ ఇన్చార్జి చైర్మన్ గా నన్ను నియమించారని అన్నారు.నాతోపాటు సొసైటీకి ఐదు మంది సభ్యులను నియమించారని తెలియజేశారు.నాపై నమ్మకంతో నన్ను సొసైటీకి చైర్ పర్సన్ నియమించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. సొసైటీని అభివృద్ధి పరచడంతో పాటు రైతుల పక్షపాతిగా వ్యవహరిస్తారని అన్నారు.

### చెన్నగోని అంజయ్య గౌడ్ ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన చెన్నగోని అంజయ్య గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. నువ్వు ముందు చెన్నగొని అంజయ్య గౌడ్ ఉన్నత పదవులను అధిరోహించాలని కోరారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఈ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, కౌన్సిలర్లు కొయ్యడ సైదులు,వరమ్మ వెంకటయ్య,అంతటి విజయ బాలరాజ్, సందగళ్ళ విజయ సతీష్,నాయకులు సంజీవరెడ్డి తోర్పునూరి రవి గౌడ్, కూర్నాల వెంకటేష్, విక్రమ్ గౌడ్,చేవెల్లి శివకృష్ణ,రాచకొండ భార్గవ్,మాధగోని శేఖర్ గౌడ్,ఖలీల్, నరహరి,ఊడుగు వెంకటేశం,ఎండి ఎజాజ్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి ...రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి..



తెలంగాణ ఉద్యమకారుడు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ

తుంగతుర్తి ప్రతినిధి జూన్22 నిజం చెపుతాం

తెలంగాణ రాష్ట్ర సాధన కై అలుపెరగని పోరాటం చేసిన దీరుడు ,పేదల పెన్నిధి, ఆపద్బాంధవుడు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరిగంటి సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ప్రయోజనాల దృష్ట ఒకేసారి 2 లక్షల రుణమాఫీ ఈ క్యాబినెట్ తో ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు మంత్రి పదవులు రావడం మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు సహకారంతో జోరుగా ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి ఏది ఏమైనా. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మనస్ఫూర్తిగా కోరుకుంటూ, తుంగతుర్తి నియోజవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుటకు నాంది పలుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విత్తనాలకు బిల్లులు తప్పకుండా ఇవ్వాలి



జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి

పెన్ పహాడ్ జూన్ 22 నిజం చెపుతాం:

మండలంలోని వివిధ గ్రామాలలో విత్తన విక్రయ దుకాణాలను ఆకస్మికంగా జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీ చేసిన జి శ్రీధర్ రెడ్డి పెన్ పహాడ్ మండలం లో ని దూపహాడ్ గ్రామం లో విత్తన షాపులు మరియు మాచారం గ్రామం పంటల సాగు ను పరిశీలించారు. ఈ సందర్భంగా విత్తన డీలర్స్ ను ఉద్దేశించి జిల్లా వ్యవసాయ అధికారి పలు సూచనలు చేసినారు విత్తనాలు అమ్మేటప్పుడు రైతుల కు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలి. నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మకాలు జరపాలి.ఏమైనా తప్పిదాలు జరిగితే కఠిన చర్యలు ఉంటాయి. అని హెచ్చరించారు. వీరితో పాటు మండల వ్యవసాయ అధికారి బి.కృష్ణ సందీప్, ఏ ఈ ఓ గోపీ మరియు విత్తన డీలర్ బిట్టు హరీష్ మరియు రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుంది రైతులకు 2 రెండు లక్షల రుణమాఫీ



కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముద్దంగుల నరసింహ్మా

సంస్థాన్ నారాయణపురం జూన్22(నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని మరొకసారి నిరూపితమైంది ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో 2 రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడానికి సర్వం సిద్ధం చేశారు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముద్దంగుల నరసింహ్మా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రతి ఒక్క రైతుకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం కొరకై 31వేల కోట్ల రూపాయలని ఇవ్వడం జరుగుతుంది.ఇలాంటి సాహసోపేతమైన నిర్ణయాలు ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యం దీనికి సహకరించినటువంటి మంత్రులకు,ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోడి ప్రభుత్వం లీకుల ప్రభుత్వం



టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్

సంస్థాన్ నారాయణపురం జూన్22 (నిజం చెబుతాం):కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నీట్ లో పేపర్ లీక్ లు,అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ ఇచ్చిన పిలుపు లో భాగంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలనుసరం గాంధీ భవన్ నుంచి ట్యాంక్ బండ్ అంబేద్కర్ బొమ్మ వరకు జరిగిన భారీ ప్రదర్శన ర్యాలీలొ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తో పాల్గొన్నా టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్ మాట్లాడుతు

పోటీ పరీక్షలను అవినీతికి, లీకులకు,అక్రమాలకు చోటు లేకుండా నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వం మోడి ప్రభుత్వం.ఈ 10 పది సంవత్సరాలలో దాదాపు 72 సార్లు పరీక్షా పేపర్లు లీక్ అయ్యాయని వైద్య కళాశాలల్లో ఎంబిబిస్,బీడిఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం మే నెల 5 వ తేదీన నిర్వహించిన నీట్ పరీక్షలో పెద్ద స్థాయిలో అవినీతి,అక్రమాలు,అవకతవకలు జరిగాయి.పరీక్ష ముందు రోజే అనేక పరీక్షా కేంద్రాలలో పేపర్ లీక్ అయింది.ఒక్కొక్క అభ్యర్తి నుండి 30 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు విచారణలో వెల్లడైంది.తక్షణమే పరీక్షను రద్దు చేసి మళ్ళీ పకడ్బందీగా నిర్వహించాలని విద్యార్థులు,ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తుండగా మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వుండడం శోచనీయం.ఇప్పటికైనా ప్రధాన మంత్రి మౌనం వీడి నీట్ పై మాట్లాడాలి.నీట్ పరీక్ష ను రద్దు చేసి మళ్ళీ పకడ్బందీగా నిర్వహించాలి.సత్వర సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మీడియా కన్వీనర్ శ్రీకాంత్ యాదవ్ అధికార ప్రతినిధి మెడి రవిచంద్ర,శివ కుమార్ ఖలీద్,రమేష్ నాయక్, కిషన్ నాయక్ మరియు రమేష్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో జనగణన చేపట్టి బీసీల రిజర్వేషన్లు పొందుపరచాలి



ప్రముఖ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ

సంస్థాన్ నారాయణపురం జూన్22(నిజంచెపుతాం):తెలంగాణ రాష్ట్రంలో కుల జనగణన చేపట్టకుండా పాత ముస పద్ధతిలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ గాని,రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గాని బీసీ రిజర్వేషన్లను వారి ఇష్టానుసారం ప్రకటిస్తే సహించేది లేదని,వీలైతే రాష్ట్ర సెక్రటేరియట్ లేదా ఎన్నికల కమిషనర్ కార్యాలయాలను ముట్టడించడానికి కూడా వెనకాడమని అందుకే రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞతతో కుల జనగణన చేపట్టకపోతే అధఃపాతాలానికి నెట్టివేయబడుతుందని,బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పొందుపరచాలని తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ,డిమాండ్ చేశారు.తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్రస్థాయి తెలంగాణ సామాజిక చైతన్యక ప్రతినిధులతో జరిగిన సమావేశంకి ముఖ్య అతిథులుగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరంపర సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ గ్రంథాలయ కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ కంటెస్టెండ్ ఎమ్మెల్యే అభ్యర్థి,బోనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కంటెస్టెండ్ అభ్యర్థి నర్రి స్వామి కురుమ హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గత ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వే రిపోర్ట్ లో ఉన్న కుల జనగణన వివరాలను అన్నింటిని బహిర్గతం చేయాలి. ప్రతి 10 సంవత్సరాలకు నిర్వహించే జనగణన స్థానంలో ప్రస్తుతం దేశవ్యాప్తంగా కుల జన గణనను చేపట్టి సుదీర్ఘకాలం నుండి అన్యాయం జరుగుతున్న బీసీ ప్రజలకు చట్టసభల్లో రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం కేటాయించడం,తెలంగాణ రాష్ట్రంలో కూడా సగానికంటే ఎక్కువ ఉన్న బీసీ ప్రజలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను ఏర్పాటు చేయాలి.కాంగ్రెస్ నిర్ణయించిన 42 శాతాన్ని కూడా అంగీకరించేది లేదని, సగానికంటే ఎక్కువ బీసీ జనాభా ఉన్న తర్వాత ఏ విధంగా అశాస్త్రీయంగా చేస్తారని వారు ప్రశ్నించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలను ఈశ్వర్ నేత అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాలకృష్ణ , అనిల్,చెర్ర వీరస్వామి,మోసం చంద్రశేఖర్,కట్టెల వీరస్వామి, వివిధ జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు సామాజికవేత్తలు పాల్గొన్నారు.

## 12 పన్నెండు సంవత్సరాల తరువాత తెరుచుకున్న వాచ్య తండా పాఠశాల



దత్తాత తీసుకున్న బన్సీలాల్ కి ధన్యవాదాలు

మెగావత్ గణేష్ నాయక్

సంస్థాన్ నారాయణపురం జూన్22 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని వాచ్య తండాలో ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకున్న బన్సీలాల్ పాఠశాల తెరిచిన తక్షణమే పాఠశాలకు కావలసిన సామాగ్రి,పిల్లలకు కావలసిన నోట్ పుస్తకాలు,పెన్నులు, అందించి ఇంకా ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా నేను ఉన్నానని తను చేస్తున్న ఉద్యోగానికి సెలవు పెట్టి ఊరు మొత్తం తిరిగి పిల్లల యొక్క తల్లీ తండ్రులను ప్రభుత్వ పాఠశాల యొక్క గొప్పతనం వివరించి వాళ్ళను ఒప్పించి తండాలోని పిల్లలను పంపిస్తున్న పాఠశాల ను దత్తత తీసుకున్న వంకుడోతూ బన్సీలాల్ కి ధన్యవాదములు.మీ సేవలు ఇలాగే ఇంకా చాలామందికి ఉపయోగ పడాలని ఆశిస్తూ మెగావత్ గణేష్ నాయక్.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ గా గజం స్వప్న శ్రవణ్ కుమార్



సంస్థాన్ నారాయణపురం జూన్ 22(నిజం చెపుతాం):

వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ గంప నాగేశ్వరరావు స్థాపించిన ఇంపాక్ట్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రైనర్గా గజం స్వప్న శ్రవణ్ కుమార్ ఎంపిక అయ్యారు.గత 45 రోజులుగా ఆన్లైన్ జూమ్ ప్లాట్ ఫామ్ లో ఇంపాక్ట్ ఫౌండేషన్ స్ఫూర్తి నిర్వహించిన ఆన్లైన్ ట్రైనింగ్ లో పాల్గొని శని ఆదివారాల్లో హైదరాబాదులో ప్రముఖ హొటల్ మినర్వా లో నిర్వహించిన టి టి డబ్ల్యూ ఎస్ క్రింద ట్రైనర్ వర్క్ షాపుల్లో పాల్గొని ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా ప్రొఫెసర్ విశ్వనాథ్ చేతుల మీదుగా ఉత్తమ శిక్షణ రాలుగా సర్టిఫికెట్ అందుకున్న గజం స్వప్న శ్రవణ్ కుమార్ జరిగిన వర్క్ షాప్ లో డైరెక్టర్ ఇంపాక్ట్ ఫౌండేషన్ శ్యామ్ రాథోడ్ మెంటర్స్ హైమావతి వెంకటేశ్ ప్రసాద్ ప్రముఖ దాదాపు 22 మంది ప్రముఖ వ్యక్తులు పాల్గొని శిక్షలకు ట్రైనింగ్ ఇచ్చారు వర్క్ షాప్ లో ప్రత్యేక ప్రతిభగ కనువారిచ్చి గజం స్వప్న శ్రవణ్ ఉత్తమ శిష్యురాలుగా సర్టిఫికెట్ అందుకున్నారు న్యూజిలాండ్ లో ఉన్న బ్యాక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంప నాగేశ్వరరావు జూమ్ ప్లాట్ఫామ్ వేదికగా గజం స్వప్న శ్రవణ్ కుమారును అభినందించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బాంధవుడు



ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన బీర్ల

యాదగిరిగుట్ట,జూన్22(నిజంచెపుతాం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బాంధవుడు అని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు.రైతులకు ఒకే విడతలో రూ.2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్నందుకు,శనివారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఒకే దఫా రుణమాఫీ చేయలని నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషమన్నారు.ఈ సంతోషకరమైన వార్తతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు జేజేలు పలుకుతున్నారని.వ్యసాయం దండగ అనే సందర్భం నుండి వ్యవసాయ పండగల చేసుకునే విధంగా ముఖ్యమంత్రి చేశారన్నారు.రైతులను అభివృద్ధి చెందే విధంగా ఈ ప్రభుత్వం చూస్తుందన్నారు.ఆలేరు నియోజకవర్గం రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోఎంపీపీ చీర శ్రీశైలం,సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ట్రైన్ ది ట్రైన్ వర్క్ షాప్ ఉచిత శిక్షణ శిబిరం సర్టిఫికెట్ల అందజేత



సంస్థాన్ నారాయణపురం జూన్22(నిజంచెపుతాం): హైదరాబాద్ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండర్,మాస్టర్ మోటివేటర్ డాక్టర్ గంప నాగేశ్వరరావు,స్ఫూర్తి ఫౌండర్ శ్యామ్ రాథోడ్,వారి ఆధ్వర్యంలో స్ఫూర్తి ట్రైన్ ది ట్రైన్ వర్క్ షాప్ 155 వ బ్యాచ్ ఉచిత శిక్షణ శిబిరం 40 రోజులు ఆన్లైన్ క్లాసులు,శిక్షణ పూర్తి చేసుకున్న వాళ్లకు సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో 155 వ బ్యాచ్ నుండి బెస్ట్ పర్ఫార్మర్ అవార్డు తీసుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి మహిళా అధ్యక్షురాలు శ్రీ గజం పుష్పలత,ప్రొఫెసర్ విశ్వనాథ్,బెస్ట్ మోటివేషన్ స్పీకర్ కె.వి ప్రదీప్ వ్యక్తిత్వ వికాస శిక్ష తరగతులు పూర్తిచేసుకుని సర్టిఫికెట్ అందుకున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పుట్టపాక గ్రామస్తులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల బ్యాంకు రుణాలను మాఫీ చేయాలి



పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామల భాస్కర్

సంస్థాన్ నారాయణపురం జూన్ 22 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్గం రైతులకు రెండు లక్షల రుణమాఫీ కి ఆమోదం తెలపడం హర్షనీయమైనదని పద్మశాలి సంగం జిల్లా ఉపాధ్యక్షులు సామల భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతుల మాదిరిగానే చేనేత కార్మికులు తీసుకున్న వ్యక్తిగత ముద్ర రుణాలను,చేనేత సహకార సంఘాల యొక్క క్యాష్ క్రెడిట్ రుణాలను మాఫీ చేయవలసినదిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాము.అదేవిధంగా చేనేత బీమాను,నూలు సబ్సిడీ క్రింద ఒక చేనేత మగ్గం కలిగిన కార్మికునికి మూడు వేల రూపాయలు నేరుగా బ్యాంకులో జమ,చేనేతకు చేయూత త్రిఫ్ట ఫండ్ స్కీం,ఈ యొక్క పథకాలను యధావిధిగా కొనసాగే విధంగా ప్రతిపాదించిన మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ, ప్రస్తుతం నిల్వ ఉన్న వస్త్రాలను టెస్కో ద్వారా తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేసేవిధంగా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కి మంత్రివర్గం ఆమోదం తెలిపి త్వరలో అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

## రైతు రుణమాఫీ ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం



మిర్యాలగూడ టౌన్ 22(నిజం చెపుతాం). ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ నందు సీఎం రేవంత్ రెడ్డి గారు రైతు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా చిత్రపటానికి కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి గారు మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయలు రుణమాఫీని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరికీ 31 వేల కోట్ల రూపాయలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించడం అర్పించదగ్గ విషయం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా మాట తప్పకుండా అమలు చేస్తా ఉంది రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాలకు రైతులకు మేలు చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల ప్రభుత్వానికి రైతు శ్రేయస్సు కోరే పార్టీ కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో రైతులందరూ బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు , మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సలీం ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఆరిఫ్ ,మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్, సీనియర్ నాయకులు ఆవుల బక్క రెడ్డి , పోలగానే వెంకటేష్ గౌడ్, జెట్టి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ , ఐఎన్టీయూసీ అధ్యక్షులు చాంద్ పాషా, పోలిశెట్టి అజయ్ , పానుగోతు మల్సూర్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారులి

## పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులను రెవెన్యూ శాఖ లోకి తీసుకోవాలి



ఆలేరు జూన్ 22 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా పూర్వ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం తరఫున జిల్లా కలెక్టర్ పూర్వ వీఆర్వోల సమస్యలను పరిష్కరించాలని వివిధ శాఖలోకి వెళ్లిన పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులను మాతృశాఖలోకి తీసుకొని రెవెన్యూ శాఖను బలోపేతం చేయాలని వివిధ శాఖలలో పనిచేయుచున్న పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులను వారి సమస్యలను పరిష్కరించాలని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం తరఫున యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పూర్వ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు టి.శ్రీశైలం ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ మరియు కోశాధికారి కే.శ్రీనివాస్ మరియు రాష్ట్ర జిల్లా నాయకులు దబ్బేట కృష్ణ,శ్రీరామ్ రమేష్,నరసింహారెడ్డి,శ్రీనివాస్శంకర్,రాకేష్,సత్తయ్య ,అజ్మత్ పాషా,బిక్షపతి,సత్యనారాణ,జహంగీర్ అలీ ఉపేందర్, జ్యోతి నవనీత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి స్థానం కల్పించాలి



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ

సంస్థాన్ నారాయణపురం జూన్22(నిజంచెపుతాం): తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణ చేపట్టి సమర్థవంతుడైన ప్రజా నాయకుడు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ,ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో బలమైన ముద్రవేసినకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రివర్గంలో స్థానం కల్పించినట్లయితే మునుగోడు నియోజవర్గం తో పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పోవడానికి కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జర్నలిస్ట్ ఉపేందర్ మాతృమూర్తి మృతి బాధాకరం...



ఉపేందర్ కుటుంబానికి అండగా ఎలక్ట్రానిక్ మీడియా

11వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

కోదాడ,జూన్22(నిజం చెపుతాం)

జర్నలిస్ట్ ఉపేందర్ మాతృమూర్తి మృతి బాధాకరమని, కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. కోదాడ మండలం కాపుగల్లు గ్రామానికి చెందిన టీవీ రిపోర్టర్ ఉపేందర్ గౌడ్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే 143 యూనియన్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వారి స్వగ్రామంలో కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఉపేందర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, అధైర్య పడవద్దని, 11వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఉపేందర్ కి అందించారు. ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లకు ఎవరికైనా ఆపద వస్తే సంఘం తరపున ఎప్పుడు ముందుంటామని భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మరికంటి లక్ష్మణ్. గంధం వెంకటనారాయణ. తోటపల్లి నాగరాజు. నజీర్. చీమ శేఖర్. పవన్ కుమార్. సైదులు. శ్రీహరి. రామారావు. నజీర్. శ్రీనివాస్ అంజి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## వన నర్సరీలో మొక్కలు పరిశీలన



ఆత్మకూర్ ఎస్ జూన్ 22 (నిజం చెబుతాం): తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో ఎండి హసీం కోరారు. శనివారం మండల కేంద్రంలోని వన నర్సరీని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ విడత హరితహారం లో ఆత్మకూర్ ఎస్ మండలంలో 2.60 లక్షల మొక్కలను నాటాలని జిల్లా అధికారులు లక్ష్యాన్ని నిర్ణయించారని చెప్పారు. వర్షాలు సమృద్ధిగా పడగానే మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభమవుతుందని సిబ్బంది అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఈశ్వర్, టెక్నికల్ అసిస్టెంట్ విజయ్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ తదితరులు ఉన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం



ఆత్మకూర్ ఎస్ జూన్ 22 (నిజం చెబుతాం): ట్రాక్టర్ అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీ కొనడంతో విద్యుత్ స్తంభం విరగడంతో తృటిలో ప్రమాదం తప్పిన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూర్ ఎక్స్ రోడ్డు నుండి ఆత్మకూరు గ్రామంలోకి ఉదయం వెళుతున్న ట్రాక్టర్ దుబ్బగూడెం వద్ద అదుపు తప్పి రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో విద్యుత్ స్తంభం పూర్తిగా విరిగింది. విరిగిన విద్యుత్ స్తంభం రోడ్డుపై పడకుండా ట్రాక్టర్ సపోర్టుతో నిటారుగా నిలబడి ఉన్నది. ఆ సమయంలో విద్యుత్ సరఫరా అవుతున్నది. విద్యుత్ స్తంభం విరిగి రోడ్డుపై పడి ఉంటే భారీగా ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు చెప్తున్నారు. సమాచారం తెలుసుకున్న విద్యుత్ సిబ్బంది విద్యుత్ సరఫరాను నిలిపివేసి మధ్యాహ్నం రెండు గంటల తర్వాత విరిగిన స్తంభం స్థానంలో నూతన స్తంభం ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను కొనసాగించారు.

## కిడ్నీ బాధిత చిన్నారికి ఎస్టియు ఆర్థిక సాయం



రాజమహేంద్రవరం రూరల్: జూన్ 22(నిజం చెపుతాం న్యూస్ కడియం) మండలంలోని కడియం గ్రామానికి చెందిన మండా దుర్గా ప్రసాద్, దుర్గ దంపతుల పాప రమ్యశ్రీ (10) కిడ్నీ సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కడియం ఎస్టియు టీచర్స్ యూనియన్ వారు తమ వంతు సహాయంగా కడియం వైస్ సర్పంచ్ వెలుగుబంటి నాని సమక్షంలో ఆ చిన్నారి కుటుంబానికి పదకొండు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఎస్ టి యు యూనియన్ లీడర్ దాసరి శివ మాట్లాడుతూ తదుపరి ఏమైనా అవసరం ఉన్న తమవంతు సహాయంగా ఉంటామని కుటుంబానికి ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. రమ్యశ్రీ కుటుంబ సభ్యులు ఎస్టియు యూనియన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉద్యాన పాలిటెక్నిక్ కోర్సులకు అప్లికేషన్ ఆహ్వానం

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం లో రెండు సంవత్సరాల ఉద్యాన డిప్లమా కొరకు నోటిఫికేషన్ జారీ చేసింది. రెండు సంవత్సరాల వ్యవధి గల ఉద్యాన డిప్లమాలో ప్రస్తుతం మన తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా ఐదు ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలల్లో మొత్తం 200 సీట్లు ఉన్నాయి, ఆదిలాబాద్, రామగిరి జిల్లా, కొల్లాపూర్, గడ్డిపల్లి, తొర్రూరు ఒక్కో ఉద్యాన పాలిటెక్నిక్ లో 40 చొప్పున ఇంటెక్ కెపాసిటీ ఉంది. ఈ నెల 15 నుంచి మొదలైన అప్లికేషన్లు వచ్చే నెల అంటే జూలై 15 వరకు స్వీకరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పాలీసెట్-2024 లేదా పదో తరగతి పాస్ లేదా ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులు డిప్లమాకు దరఖాస్తు చేసుకోవచ్చు. పాలీసెట్ - 2024 ర్యాంకు లేదా దానికి సమానమైన పరీక్ష ద్వారా ప్రతిభ ఆధారంగా విద్యార్థుల అడ్మిషన్లు ఉంటాయి. 31.12.2024 నాటికి కనీసం 15 సంవత్సరాలు, గరిష్టంగా 22 సంవత్సరాల వయసు కలిగి ఉండాలి. 60 శాతం సీట్లు గ్రామీణ ప్రాంతాల్లో కనీసం నాలుగు సంవత్సరాలు చదివిన విద్యార్థులకు కేటాయిస్తారు. అన్ని కళాశాలలో హాస్టల్ వసతి ఉంది.

డా!! ఘంటా గోపాల్ రెడ్డి హార్టికల్చర్ పాలిటెక్నిక్, గడ్డిపల్లి ఇక్కడ విద్యార్థిని, విద్యార్థులకు కావాల్సిన బోధన, బోధనేతర సిబ్బందితో పాటు హాస్టల్ వసతి, ప్రయోగశాలలు, తోటల విస్తీర్ణం ఉన్నది. ఉమ్మడి నల్గొండ మరియు ఖమ్మం జిల్లా లోని ముఖ్యంగా సూర్యపేట, నల్గొండ, ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాల విద్యార్థులకు ఇక్కడి ప్రాంగణం దగ్గరగా ఉంది. కాబట్టి ఇక్కడ అడ్మిషన్లు తీసుకుంటే వాళ్లకు అన్ని విధాల మేలుగా ఉంటుంది అని పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ శ్రీ. బండి వేంకటేశ్వర రావు గారు తెలియజేసారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని పేర్కొన్నారు. ఉద్యాన పంటల విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యం, ఉద్యాన ఉత్పత్తులకు పెరుగుతున్న ఆదరణ నేపథ్యంలో, భవిష్యత్తులో శిక్షణ పొందిన అభ్యర్థులకు ఉద్యాన విభాగం ద్వార మానవ వనరులకు మేలైన ఉపాధి అవకాశాలు ఉంటాయి. ప్రత్యేకించి గ్రామీణ యువత ఉద్యాన డిప్లమా పూర్తి చేసినట్లయితే ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయి. నర్సరీ మొదలుకొని చీడపీడల యాజమాన్యం, ఉద్యాన పంటల శాస్త్రీయ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల లో మెలకువలు అలాగే పంట కోత అనంతరం విలువల జోడింపు వంటి అంశాలపై విద్యార్థులకు డిప్లమా లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వబడుతుంది. రెండు సంవత్సరాల ఉద్యాన డిప్లమా పూర్తిచేసిన విద్యార్థులకు ఉద్యాన పరిశ్రమలు, ఆయిల్ ఫామ్ పరిశ్రమలు తో పాటు అనేక విభాగాలలో ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. నేరుగా బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో హార్టిసెట్ ద్వారా సీటు సంపాదించవచ్చు. విత్తన, పురుగుమందులు, ఎరువుల కంపెనీల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. మరిన్ని వివరాలకు అడ్మిషన్స్ కు సంబంధించి సమాచారం కొరకు ఉద్యాన పాలిటెక్నిక్, గడ్డిపల్లి వారి ఫోన్ నంబర్స్ నీ సంప్రదించవచ్చు 9603268682, 9121557037, 95423 16638 లేదా వెబ్ సైట్ %షుషు.ంఎశ్రీంష్టబ.ఖఎ.అఅ% నీ సందర్శించవచ్చు.

## రైతు రుణమాఫీ చారిత్రాత్మక ఘట్టం



తెలంగాణ రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ

వ్యవసాయాన్ని పండగ చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

రైతు బిడ్డగా, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రైతన్నకు అండగా ఉంటాం

వ్యవసాయం పండుగలా , రైతే రాజు అనే నినాదాన్నినిజం చేస్తాం

రైతు రుణమాఫీ పై హర్షం వ్యక్తం చేసిన డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్

రైతన్న కు రేవంతన్న ప్రభుత్వం అండ

ఏరువాక పౌర్ణమి రోజునే రుణమాఫీ బరువును దించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన రైతులు

మాట ఇస్తే మడమ తిప్పని పార్టీ ఏదైన ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీ అని ఏరువాక పౌర్ణమి రోజునే రైతులకు రుణమాఫీ బరువు దించిన ప్రభుత్వానికి, రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. రైతన్న లకు అండ ప్రజా ప్రభుత్వం అని డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఒక ప్రకటన లో తెలిపారు. రుణమాఫీ విధివిధానాలు ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారికి, ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క గారికి, పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి మంత్రి మండలికి కృతజ్ఞతలు తెలిపిన చెవిటి వెంకన్న యాదవ్ గ్రామాల్లో ప్రతి రైతు తో కలిసి సంబరాలు చేసుకోవాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు -తొగరు మూర్తి



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)జూన్ 22..నిజం చెపుతాం న్యూస్

రామచంద్రపురం పట్టణం నందు అంతర్జాతీయ దినోత్సవ సందర్భంగా చైతన్య ఉచిత యోగ సంస్థ వ్యవస్థాపకులు తొగరు మూర్తి ఆధ్వర్యంలో శ్రీ కృత్తివేంటి పేర్రాజు పంతులు వారి క్రీడా ప్రాంగణము మరియు మోడరన్ కళాశాల ప్రాంగణమునందు యోగా శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి యోగా గురువు తొగరు మూర్తి మాట్లాడుతూ భారతదేశంలో ఐదువేల సంవత్సరాల క్రితం పతంజలి మహర్షి అందించిన యోగ విద్య వలన మానవులకు కలిగే ఉపయోగాలను గుర్తించి ఐక్యరాజ్యసమితి జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం గా జరుపుకోవాలని తీర్మానించింది. యోగా విద్యను ప్రతీ ఒక్కరు నేర్చుకుని రోగాలను దూరం చేసుకుంటూ సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చునని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు తమ ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి ప్రాణాయామాలు యోగాసనాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థి దశ నుంచే కళాశాల కాలేజీ యాజమాన్యాలు ప్రతిరోజు ఒక గంట యోగా క్లాస్ నిర్వహించడం వలన వారి విద్యలో రాణిస్తూ శారీరకంగా ఆరోగ్యపరంగా బలంగా ఉంటూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను అలవర్చుకుంటారని తెలిపారు.ఈ ఆధునిక కాలంలో వాతావరణంలో వచ్చిన మార్పు,తినే ఆహారంలో వచ్చిన మార్పుల వలన సుఖ సౌఖ్యాలతో పాటు అనారోగ్యం కూడా పెరుగుతుందని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న సూక్తిని నిజం చేసుకోవాలంటే ప్రతిరోజు ప్రాణాయామాలు యోగాసనాలు సూర్య నమస్కారములు వంటివి సాధన చేయాలని తొగరుమూర్తి పిలుపునిచ్చారు.యోగా దే సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు యోగా క్లాసులు నిర్వహించినందుకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేస్తూ మూర్తి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి వి రావు, డిగ్రీ కాలేజి ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్ సాయిరాం సుధాకర్, కృష్ణవేణి, లెక్చరర్స్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పీకర్ పదవికి అయ్యన్నపాత్రుడు వన్నె తెస్తారు



పల్నాడు తో స్పీకర్ కు విడదీయరాని అనుబంధం

సభాపతి అయ్యన్నకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ జూన్ 22 (నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ నూతన సభాపతి అయ్యన్నపాత్రుడికి పల్నాడుతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు వినుకొండ తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యుడు జీవీ ఆంజనేయులు. శనివారం తన ప్రమాణస్వీకారం, స్పీకర్‌గా అయ్యన్న బాధ్యతల స్వీకారం సందర్భంగా ఆయనతో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా ఎల్లవేళలా ప్రజలకు దగ్గరగా ఉంటూ, వారి సమస్యలు సత్వరమే పరిష్కరించేవారని కొనియాడారు. స్పీకర్ ఎన్నిక అనంతరం జీవి మాట్లాడుతూ రాష్ట్ర 16వ శాసనసభకు సభాపతిగా ఎన్నికైన అయ్యన్నపాత్రుడుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. 7సార్లు ఎమ్మెల్యేగా, 16 సంవత్సరాలు మంత్రిగా, ఒకసారి ఎంపీగా పనిచేసి రాష్ట్రాభివృద్ధిలో ఎంతో భాగస్వామ్యం అయ్యారని కొనియాడారు. అయ్యన్నకు ఉన్న అపార అనుభవంతో శాసనసభను గౌరవ సభగా తీర్చిదిద్దుతారని అందరూ ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీని కౌరవ సభగా మార్చారని తిరిగి గౌరవ సభగా తీర్చిదిద్దుతారని, ఉన్నత ఆశయాలు కలిగిన అయ్యన్నపాత్రుడు లాంటివారు ఈ సభకు అధిపతి కావడం అందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. సభా సంప్రదాయాలు ఉట్టిపడేలా సభను ముందుకు నడిపిస్తారని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై అర్థవంతమైన చర్చలు నడిపిస్తారని, రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగపడే మంచి మంచి అంశాలను ఇక్కడ చర్చకు వచ్చేలా చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా అయ్యన్నతో తనకు ఎంతో అవినాభావ సంబంధం ఉందని, తాను ఉమ్మడి గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అక్కడ ఇన్‌ఛార్జి మంత్రిగా పనిచేశారని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. వినుకొండతో పాటు పల్నాడు ప్రాంతానికి ఆయన అనేకసార్లు వచ్చారన్నారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ ప్రభుత్వ దోపిడీ విధానంపై అయ్యన్న అలుపెరుగని పోరాటమే చేశారన్నారు జీవీ. జగన్ ప్రభుత్వంలో చెత్తపై పన్ను వేసిన సందర్భంగా చెత్తపై కూడా పన్ను వేసిన ఏకైక వ్యక్తి జగన్ అంటూ ఘాటు విమర్శలు చేసిన వ్యక్తి అయ్యన్నపాత్రుడు అని, ఆ విషయాన్ని రాష్ట్ర ప్రజలూ మరిచిపోలేదన్నారు. ఇలాంటి కీలకమైన సమయంలో వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ ఎమ్మెల్యేలు సభకు రాకపోవడం దురదృష్టకరమన్న జీవీ సభా సంప్రదాయాలు పాటించాలనే కనీస సంస్కారం కూడా వారికి లేకపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో ఉన్నత ఆశయాలతో సభ్యులు ఈ సభలో అడుగుపెట్టారని, వారి ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలనే ఆశతో, ఆకాంక్షతో, ఆశయాలతో వచ్చారని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో బాగా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలని, పేదరిక నిర్మూలన చేయాలనే ఉన్నత ఆశయంతో, ధ్యేయంతో సభలోకి అడుగుపెట్టిన సభ్యులు ఉన్నారన్నారు. వారందరి ఆకాంక్షలు నెరవేరే విధంగా అర్థవంతమైన చర్చలు జరుగుతూ ముందుకు వెళ్లాలని, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ఈ అద్భుత విజయం వినుకొండ ప్రజలకే అంకితం



అధికారం ఆఖరిక్షణం వరకూ వినుకొండ నియోజకవర్గ ప్రజల కోసమే

మూడవ సారి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన జీవీ ఆంజనేయులు

వినుకొండ టౌన్ జూన్ 22 (నిజం చెపుతాం) 2024 సార్వత్రిక ఎన్నికల్లో అద్భుత విజయం అందుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు శనివారం అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్ర 16వ శాసనసభ సమావేశాల రెండో రోజు ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆయనతో ప్రమాణం చేయించారు. వినుకొండ నియోజకవర్గం నుంచి మూడోసారి గెలుపొంది అసెంబ్లీలో అడుగుపెట్టిన ఏకైక వ్యక్తిగా కూడా జీవీ ఆంజనేయులు ఈ సందర్భంగా అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. 2009లో తెలుగుదేశం పార్టీ తరపున వినుకొండ నుంచి పోటీ చేసిన జీవీ భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. తెలుగుదేశం పార్టీకి ఏకంగా 51.9శాతం ఓట్లు సాధించారు. తర్వాత 2014 ఎన్నికల్లో అంతకు ముందు ఎన్నికల ఆధిక్యాన్ని తిరగరాస్తూ ఏకంగా 52.77శాతం ఓట్లతో గెలుపొందారు. 2019లో ఓటమి చూసినా కానీ 2024 ఎన్నికల్లో మళ్లీ ప్రజా ప్రభంజనంతో విజయ శిఖరాలను అధిరోహించారు అత్యధిక మెజారిటీతో విజయం తన ఖాతాలో వేసుకున్నారు. 30వేలకు పైగా ఓట్ల ఆధిక్యంతో తన ప్రత్యర్థి బొల్లా బ్రహ్మనాయుడిపై దుమ్ము రేపే మెజార్టీ ప్రజల నుండి అందుకున్నారు. పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గంలోని ఈపూరు మండలం ఇనుమెళ్ల గ్రామం వ్యవసాయ కుటుంబంలో జన్మించిన జీవీ ఆంజనేయులు బీఎస్సీ డిగ్రీ పూర్తి చేశారు. శనివారం అసెంబ్లీలో దైవసాక్షిగా ప్రమాణం చేసిన జీవీ బయటకు వచ్చిన అనంతరం మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పనిచేసే అద్భుత అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు ఈ సదావకాశం ఇచ్చిన వినుకొండ నియోజకవర్గ ప్రజానీకానికి తన ప్రమాణస్వీకారం సందర్భంగా కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎంతో నమ్మకంతో ప్రజలు ఇచ్చిన అవకాశం, అధికారం ఆఖరిక్షణం వరకు వారికోసమే, వారితోనే అని మాటిస్తున్నా అన్నారు జీవీ ఆంజనేయులు వినుకొండ నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు.

## పొట్టిలంక సచివాలయంను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తనిఖీ బృందం



రాజమహేంద్రవరం రూరల్: జూన్ 22( నిజం చెపుతాం న్యూస్ కడియం) కడియ పులంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పొట్టిలంక - 1 సచివాలయంను సందర్శించిన జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ తనిఖీ బృందం (డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ టీం)కడియం మండలం పొట్టిలంక గ్రామం సచివాలయం-1పరిధిలో జరుగుతున్న ఆరోగ్య కార్యక్రమాలను ప్రత్యేక తనిఖీ బృందం ఆధ్వర్యంలో రికార్డులను పరిశీలించారుప్రాముఖ్యంగా హెచ్.ఎం.ఐ.ఎస్,ఆర్.సి.హెచ్ మరియు రక్తహీనత కలిగిన కిశోర బాలికలు గర్భవతులకు అందిస్తున్న సేవలను స్కూల్ మరియు స్కూల్ వెలుపల ఉన్న పిల్లలకు అందిస్తున్న సేవలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పొట్టిలంక-1 ద్వారా అందిస్తున్న వైద్యసేవల పట్ల సంతృప్తి వ్యక్తపరిచారుఈ తనిఖీ బృందంలో నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ సంధ్యారాణి, డి.పి.హెచ్.ఎన్ వసంతలక్ష్మి, ఎం.ఎస్.ఐ రామకృష్ణ ఉన్నారు మరియు స్థానిక వైద్యాధికారి డా?ఎన్. జెస్సీ సుప్రియ, ఆరోగ్య విస్తరణాధికారి ఎం.రామకృష్ణ ఎం.ఎల్.హెచ్.పిలు, ఏ.ఎన్. ఎం లు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల పదవ వేలంపాట ఆపాలి

**- సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన**




వనపర్తి జిల్లా బ్యూరో 22 జూన్ (నిజం న్యూస్ ) సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్( సి ఐ టి యు) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బొగ్గు గనుల పదవ వేలంపాట ఆపాలని, బొగ్గు గలను ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కి అప్పగించాలని డిమాండ్ చేస్తూ వనపర్తి పాత వ్యవసాయ మార్కెట్లో, మరియు బస్టాండ్ రోడ్డులో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏం .రాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ప్రసంగిస్తూ "దేశంలో 500 బొగ్గు గనులు ఉండగా ఇప్పటికే 300 బొగ్గు గనులను ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టపెట్టారని నేడు 67 బొగ్గు గనులను వేలం పాట ద్వారా ప్రైవేటు ,కార్పొరేటు గుత్త పెట్టుబడిదారులకు వేలంపాట ద్వారా అప్పగించేందుకు సిద్ధమయ్యారని దీన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గనులను ప్రైవేటు కార్పొరేటు శక్తులకు కట్టబెట్టడానికి పదో విడత వేలం ప్రక్రియ మొదలు పెట్టారని, రాష్ట్రానికి చెందిన జి .కిషన్ రెడ్డి గనుల శాఖ పదవి చేపట్టగానే తెలంగాణకు తీరని అన్యాయం చేయబోతున్నారని విమర్శించారు. తెలంగాణలోని సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ను కూడా వేలం వేయడం శోచనీయమని పేర్కొన్నారు. ఈ బొగ్గు బ్లాకులను వేలం ద్వారా కాకుండా నేరుగా సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రం తీరు నిరసిస్తూ ఈరోజు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు .గతంలో ఆంధ్రప్రదేశ్ కు టన్ను 3500 నుండి 4 వేల మధ్య అమ్మే సింగరేణి బొగ్గు అందక బహుశా ఆ సాకుతో టన్నుకి 18 వేలకు ఏకంగా ఆదాని ద్వారా నుంచి 17 లక్షల టన్నుల బొగ్గు కొన్నారు .ఈ భారం ఆ రాష్ట్ర ప్రజలు మోయాల్సిందే. ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటు ఆసాములకు కట్టబెట్టేందుకు నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ 2021- 22 బడ్జెట్లో ప్రకటించి 2025 నాటికి మొదట ఆరు లక్షల కోట్ల లీజుపై ప్రైవేటు వారికి అప్పగించారని ,ఆ తర్వాత 11 లక్షల కోట్లు బంగారు పళ్లెంలో పెట్టి అప్పగించాలని భావించారు. కీలకమైన కోల్మైన్ రంగంలో ఈ వేలంపాట ప్రక్రియకు తలుపులు తీయడం మరో విధమైన ప్రైవేటీ కరుణ దారి విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఐరన్ ఓరు క్యాస్టింగ్ మెయిన్స్ ఇవ్వకపోవడం ఆ రకంగా దాన్ని నష్టాల్లోకి నెట్టేయడం ఆ తర్వాత ప్రైవేటు వారికి అప్పగించడం మరోరకమైన ప్రైవేటీ కరణ ప్రక్రియ కాబట్టి దీనికి వ్యతిరేకంగా రాబోయే కాలంలో కార్మిక సంఘాలు అన్ని అనుబంధాలతో నిమిత్తం లేకుండా కలిసి రావాలని, ప్రజలు ఈ ప్రభుత్వ రంగ సంస్థల కాపాడుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, హమాలి సంఘం, తోపుడు బండ్ల కార్మిక సంఘం కార్మికులు పాల్గొన్నారు. నాయకులు రాములు, శాంతన్న, గోవిందు ,సూరి ,సాయిలు, యాదగిరి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణి

**- ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఎల్లవేళగా కాంగ్రెస్ ప్రభుత్వం అండ**
**- మంత్రి జూపల్లి కృష్ణ రావు**
**- వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కి ఎల్లవేళలా కృషి చేస్తా**
**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



వనపర్తి జిల్లా స్టాపర్ పెద్ది గారి రంజిత్ కుమార్ నిజం చెపుతాం 22 పెబ్బేర్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కార్యక్రమం జరుగుతున్న సందర్భంగా తెలంగాణ లో నూతంగా ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఎల్లవేళగా కాంగ్రెస్ ప్రభుత్వం తోడుగా ఉంటుందని,శనివారం పెబ్బేరు మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎం ఆర్ ఓ.లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో మినిస్టర్ జూపల్లి కృష్ణ రావు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొని 40 మంది లబ్ధిదారులు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణి చేసి,ప్రభుత్వ పథకాలను దాదాపు మాట్లాడారు.ఈ కార్యక్రమం వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,జిల్లా ఎస్సీ సెల్ మాజి సర్పంచ్.సురేందర్ గౌడ్,జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్,మండలం నాయకులు యుగంధర్ రెడ్డి,చిట్టి బాబు,సత్యా నారాయణ,ఎల్లారెడ్డి,డైరెక్ట్ రాములు, సర్వే,రామన్ గౌడ్,రజక నర్సింహా, రవీందర్,భాను ప్రకాష్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## 40 లక్షల రూపాయల వ్యయంతో కార్తికేయ నగర్ లో సిమెంట్ రోడ్లుకు శంకుస్థాపన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 22,( నిజం న్యూస్) కార్తికేయ నగర్ వీధి నెంబర్ 9, 10 లలో 40 లక్షల రూపాయలతో ప్రారంభం కానున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను శనివారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. అలాగే మిగిలిన కార్తికేయ నగర్ రోడ్లన్నీ కూడా తొందర్లోనే శాంక్షన్ చేయించి రోడ్లు వేయిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్తికేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు నాచారం డివిజన్ బారాస నాయకులు కార్యకర్తలు మరియు డిప్యూటీ ఇంజనీర్ రూప అసిస్టెంట్ ఇంజనీర్ లింగారావు తదితరులు పాల్గొన్నారు,

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి జూపల్లి

**- రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ స్ఫూర్తిని పొందాలి.**
**- జూపల్లి కృష్ణారావు రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి**





వనపర్తి జిల్లా బ్యూరో 22 జూన్ (నిజం న్యూస్) శనివారం ఉదయం పెబ్బేరు మండలం సూగూరు గ్రామంలో డా. బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ చూస్తూ వారి ఆశయ సాధన కొరకు స్ఫూర్తి పొందాలని ప్రజలను సూచించారు. సమాజంలో గౌరవం, ఆర్థిక స్వావలంబన సాధించడానికి విద్య ఒక్కటే మార్గమని చెప్పారు. పేదవారు సైతం ప్రైవేట్ స్కూల్ లో పిల్లలను చదివించి లక్షల రూపాయలు దారపోస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో నాణ్యమైన ఉపాధ్యాయులు లేక నాణ్యమైన విద్య ఉండదని, అదే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. పాఠశాలలకు అన్ని మౌలిక సదుపాయాలు సైతం సమకూర్చిన్నందున తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో నే చదివించి గొప్ప వారిని చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ భావి తరాలకు ఎంకావాలో అవసరాలు ఉంటాయి అనేది అంబేద్కర్ ఆ రోజుల్లోనే తెలుసుకొని దానికి అనుగుణంగా రాజ్యాంగం రాశారని కొనియాడారు. సుగురు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు, నల్లవాగు చెరువు కట్ట పనులు, ఇతర సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అంతకు ముందు జాతీయ రహదారి 44 నుండి వెంకటాపూర్ వెళ్ళే రహదారి వయా బునియాదిపూర్ హైలెవల్ వంతెనను మంత్రి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి , అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సం గంగ్వార్ ఇతర ప్రజాప్రినిధులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. రూ. 2.40 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన ఈ వంతెన జాతీయ రహదారి నుండి 3/8 నుండి 3/10 మధ్యలో నిర్మించారు. జాతీయ రహదారి నుండి సుగురు, వెంకటాపూరు గ్రామాలకు వెళ్లేందుకు సౌకర్యం కలిగింది. ఫ్లడ్ డ్యామేజ్ పథకం కింద వంతెనను రోడ్లు భవనాలు శాఖ నిర్మాణం చేసింది. అంతకుముందు పెబ్బేరు మండల అభివృద్ధి కార్యాలయంలో 40 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, శాదిముబారక్ చెక్కులను అందజేసారు. పెబ్బేరు ఎంపిపి శైలజ, జడ్పీటీసీ పద్మా వెంకటేష్, ఎంపిపి భర్త కురుమూర్తి, సుగురు సర్పంచి వెంకటస్వామి, కొత్త సుగురు గ్రామ సర్పంచ్ వెంకటేష్, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## చిల్కానగర్ పోలీస్ అవుట్ పోస్ట్ కు వెంటనే సిబ్బందిని ఏర్పాటు చేయాలి

**- కార్పొరేటర్ బన్నాల**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 22,(నిజం న్యూస్)చిల్కానగర్ చౌరస్తా పిస్తా హౌస్ చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు అదనపు ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయలని కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు,చిలుక నగర్ డివిజన్లోని చిలుక నగర్ చౌరస్తాలో ఉన్న పోలీస్ అవుట్ పోస్టుకు ప్రతి రోజు ఇద్దరు కానిస్టేబుల్ లు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతూ చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ ఏసిపి చక్రపాణి సీఐ ఎలక్షన్ రెడ్డి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఏసిపి చక్రపాణి వెంటనే స్పందిస్తూ సీఐ ఎలక్షన్ రెడ్డి కి ప్రతిరోజు ఇద్దరు కానిస్టేబుల్ ఉండే విధంగా సెక్టర్ ఎస్సై నెహ్రూ కి పొద్దున సాయంత్రం మొబైల్ పెట్రోల్ వెహికల్ తో పాటు తాను కూడా పర్యవేక్షించే విధంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఉప్పల్ ట్రాఫిక్ సిఐ వెంకట్ రెడ్డి కి చిల్కానగర్ చౌరస్తాలో సర్వే ఆఫ్ ఇండియా పిస్తా హౌస్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటుందని అదనంగా ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేసి పొద్దున సాయంత్రం ట్రాఫిక్ జామ్ కాకుండా ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ట్రాఫిక్ సిఐ వెంకట్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ కచ్చితంగా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాఫిక్ జామ్ కాకుండా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కోకుండా జగన్, సోషల్ మీడియా అధ్యక్షులు బింగి శ్రీనివాస్, రామాంజనేయులు, జేమ్స్ రాజు, నాగయ్య, పీటర్ పాల్ , రవీందర్ గౌడ్, బాలేందర్ ,నర్సింగ్ నేత, బాలు శ్యామ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ ఆదర్శ సురభిని సన్మానించిన కాంగ్రెస్ నేతలు

**- ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నూతన కలెక్టర్ ను కలిసిన కాంగ్రెస్ శ్రేణులు**



వనపర్తి జిల్లా స్టాపర్ పెద్ది గారి రంజిత్ కుమార్ నిజం చెపుతాం జూన్ 22 : వనపర్తి నూతన కలెక్టర్ ఆదర్శ సురభిని శనివారం జిల్లా రివ్యూ లో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణ రావు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తో పాల్గొన్న పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సమావేశ అనంతరం ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రత్యేకంగా తన ఛాంబర్ కు తీసుకు వెళ్లి కలెక్టర్ ను పరిచయం చేయించారు,అందుకు కాంగ్రెస్ నేతలు శాలువా,పూల బుకే తో వనపర్తి కి నూతన బాధ్యతలు తీసుకున్నందుకు కలెక్టర్ కు అభినందనలు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,మండల ఉపధ్యక్షులు వీరాస్వామి నాయుడు,కోటేశ్వర్ గౌడ్,రాము తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

**- కాంగ్రెస్ నాయకులు జువ్వాడి నర్సింగరావు**



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 22(నిజం చెపుతాం):జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. శనివారం కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కోరుట్ల యంగ్ మెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నర్సింగరావు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నర్సింగరావును పాఠశాల సిబ్బంది శాలువాతో సత్కరించారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు విలేఖరులతో మాట్లాడుతూ పాఠశాలలో బోరు నిర్మాణం, తదితర అభివృద్ధి పనులు, మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. పాఠశాలలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఫోన్ లో సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల యంగ్ మెన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శికారి రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు తిరుమల గంగాధర్ గౌడ్, ఎంబేరి నాగభూషణం, పుప్పాల ప్రభాకర్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఆడేపు మధు, మచ్చ కవిత గడ్డం, వెంకటేష్, రాజశేఖర్, పాఠశాల హెచ్ఎంఎం భూమయ్య, ఉపాధ్యాయులు ఏ.శ్రీనివాస్, సిహెచ్ కృష్ణరాజన్, సిహెచ్ మోహన్ ప్రసాద్, యూసుఫ్ అలీ, సైఫొదిన్, కృష్ణమోహన్, జమున, కిషన్, రమేష్, భానుమూర్తి, శోభారాణి, జయలక్ష్మి, మూర్తి, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## గీతా పారిశ్రామిక సహకార సంఘంవారు ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేత



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 22,( నిజం న్యూస్) చర్లపల్లి డివిజన్ కి చెందిన గీతా పారిశ్రామికులు శనివారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ని మర్యాదపూర్వకముగా కలిసి వారి సమస్యల కోసం వినతి పత్రం ఇచ్చారు .గీతా పారిశ్రామికుల సమస్యలు -సర్వే నెంబర్ 278లో గతం లో 5 ఎకరాల భూమిని వారికి కేటాయించారు అందులో ఈత చెట్లు పెంచుకున్నా మని కాని ఈ భూమి మధ్యలో వాకింగ్ ట్రాక్ సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మించారని వాటివలన అ చెట్లు మొత్తం పాడై పోయా యని ఎమ్మేల్యే కు వారి మనవి ఏమనగా గీతా పారిశ్రామికులకు దానికి బదులుగా వేరేచోట 5 ఎకరాల భూమిని కేటాయించాలని గీతా పారిశ్రామిక సహకార సంఘం వారు కొరారు . ఎమ్మెల్యే మాట్లడుతూ సమస్యపై సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి మీ సమస్యను తప్పక చేస్తామని తెలిపారు,ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ ,అధ్యక్షులు కాసుల అనంద్ గౌడ్ ఆర్ రామ చంద్ర గౌడ్ ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు రాగిరు నరసింహ గౌడ్ ,అనంద్ రాజ్ గౌడ్ ,అంజయ్య గౌడ్ , నాథం గౌడ్ ,రాములు గౌడ్ , ఆశోక్ గౌడ్ ,శశికాంత్ గౌడ్ , శ్రవణ్ కుమార్ గౌడ్, చెన్నయ్య గౌడ్ తదితరులు పాల్గోన్నారు .

## ఋణమాఫీ రైతు భరోసా తో రైతన్న కన్నీరు తుడుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు

**- డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి**



జనగామ జిల్లా జూన్ 22 (నిజం చెపుతా%శీ% ):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిన తర్వాత ఏ లక్ష్యం కోసం తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామో, ఏ హక్కుల సాధన కోసం తెలంగాణ రాష్ట్రనికి ఉద్యమం నడిపించామో ఆ హక్కుల సాధనలో పది సంవత్సరాల ఫాసిస్ట ప్రభుత్వం తర్వాత మొట్టమొదటిసారి ప్రజల కోసం ప్రజాపాలన కొనసాగిస్తున్నటువంటి రైతు పక్షపాతి, రైతు సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నిన్న తెలంగాణలో ఉన్నటువంటి రైతన్న అప్పుల ఊబిలో కూరుకుపై వ్యవసాయం దండగా అనుకునే స్థితి నుంచి పండగలా చేసుకునే విధంగా వారి సమస్యలను వారి ఆర్థిక స్థితిగతులను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి ఏదైతే ఎన్నికల సమయంలో ఏకాకాలంలో 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని మాటిచ్చారు. ఆ మాట నిలబెట్టడం కోసం ప్రజాస్వామ్యంలో ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలి తప్ప రాజకీయాల కోసం కాదని నిన్న జరిగినటువంటి క్యాబినెట్ తీర్మానంలో ఏకాకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసి అన్న మాట తప్పకుండా రేవంత్ రెడ్డి 2018 సంవత్సరం నుండి 2023 వరకు ఎవరైతే రుణాలు తీసుకొని ఆర్థిక ఊబిలో కూర్కుపోయినటువంటి రైతన్న సన్నకారు చిన్న కారు రైతన్నలను ఆదుకోవాలనే సంకల్పంతో అనేక రకమైన ఆర్థిక భారాలు ఉండి గత పది సంవత్సరాలుగా ఆర్థిక విధ్వంసం జరిగి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ప్రజాసంక్షేమాన్ని మరిచిన ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే విధంగా ఈరోజు ఒక గొప్ప నిర్ణయం తీసుకొని ఇంకా వారిచ్చినటువంటి సమయం నెలరోజులు ఉన్నప్పటికి ముందుగానే ఈ నిర్ణయం తీసుకొని ఆ రైతుల కళ్ళలో ఆనందం చూడాలని రైతన్న కోసమే ఈ ప్రభుత్వము నిరంతరం శ్రమిస్తుందని వాళ్లకు మంచి ఫలితాలు సాధించే దిశలో ఎంత కష్టన్నైన ఎదుర్కొని ముందుకు సాగుతామని చెప్పి ఈ రోజు వారి పరిపాలన, రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ప్రకటించడం రాజకీయ నిర్ణయాలలో ఒక మైలురాయి అని ఈ సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎన్నికల మ్యానిఫెస్ట్ లో పొందుపరిచినటువంటి అన్ని హామీలను కూడా ఇదే స్థాయిలో ప్రజలకు అందే విధంగా నిరంతరం కృషి చేస్తూ ఒకదాని వెనకాల ఒకటి నెరవేరుస్తామని అన్నారు. ఎలా ప్రజల హృదయాలలో సుస్థిరమైనటువంటి స్థానం సంపాదించుకునే దిశగా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తూ ముందుకు పోతుందని ఈ సందర్భంగా అన్నారు కాబట్టి ప్రజలారా గమనించండి 10 సంవత్సరాల పాలనలో ప్రజలకు ప్రజాస్వామ్య వాదులకు అమరవీరుల కుటుంబాలకు పోరాటాలు చేసినటువంటి ప్రజానీకానికి అన్ని వర్గాల ప్రజలకు ప్రధానంగా రైతన్నకు చేసినటువంటి అన్యాయాన్ని గుర్తించి ఈరోజు కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వం పట్టం కట్టినటువంటి ప్రజల కోసం సంక్షేమం తప్ప వేరే యావా, వేరే ఆలోచన ప్రభుత్వానికి లేదు. కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా అయితే ఇప్పుడు ఆశీర్వదించి ముందుకు నడిపించారో రానున్న కాలంలో కూడా ఇదే విధంగా ఆదరించాలని కోరారు.

## ఏఈ శ్రీనివాస్ రెడ్డి సేవలు అభినందనీయం

**- బదిలీపై వెళ్తున్న ఏఈ శ్రీనివాస్ రెడ్డి కి ఘన సన్మానం, ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 22, ( నిజం న్యూస్)మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏఈ విధి నిర్వహణ చేపట్టి ఘట్కేసర్ మండల అభివృద్ధికి తోడ్పడి బదిలీపై వెళ్తున్న ఏఈ శ్రీనివాస్ రెడ్డి కి రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు,ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో తనకంటూ ఒక గుర్తింపు పొంది ఘట్కేసర్ మండల అభివృద్ధిపై కృషి చేశారని.ఘట్కేసర్ నుండి కొండాపూర్ వంతెన, నారపల్లి నుంచి ఎదులబాద్ వరకు రోడ్డు ఇతర అభివృద్ధి పనులకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గట్టగల రవి, భాస్కర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు సుధాకర్, రామ్ చందర్, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో కలకోటకు చెందిన వ్యక్తి మృతి



బోనకల్, జూన్ 22 (నిజం చెపుతా%శీ%)బోనకల్ మండలం కలకోట గ్రామానికి చెందిన తోటపల్లి జార్జి (30) తల్లాడ నుండి కల్లూరు వెళ్ళే రోడ్డు వెంకటగిరి దగ్గర గేదెను ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ప్రస్తుతం జార్జి వైరా పెట్రోల్ బంకులో .కుటుంబ పోషణ నిమిత్తమై పనిచేస్తున్నాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారి కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. వారి కుటుంబనీ ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. పీసీసీ నెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరచాలి, మరణ వార్త వినీ గ్రామమంతా విషాదఛాయలు అలుముకున్నాయి

## ప్రమోషన్లలో పినపాక జెడ్ పీ హెచ్ ఎస్ పాటశాలపై వివ

**- జరిగిన తప్పిదాన్ని సవరించి పోస్టులను భర్తీ చేయాలి**




పినపాక జూన్ 22(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పినపాక గ్రామం నియోజకవర్గం రాష్ట్ర వ్యాప్తంగా ప్రమోషన్లలో బాగంగా ఉన్నత పాఠశాలలో పోస్టులన్ని నిండుతుండగా పినపాక అసెంబ్లీ నియోజక వర్గం పినపాక మండల కేంద్రబిందువు అయిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు (వ్యాయామ విద్య, తెలుగు, గణితము మరియు భౌతిక రసాయన శాస్త్రము) పోస్టులను కౌన్సిలింగ్ లో చూపకపోవడం అధికారుల అవగాహన రాహిత్యానికి పరాకాష్ట అని విద్యార్థుల తల్లిదండ్రులు మండి పడు తున్నారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన పాఠశాలగా పేరు గాంచిన ఈ పాఠశాలలో పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల విద్యార్థులకు తీరని నష్టం కలుగుతుందని విద్యార్థుల తల్లి తండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జరిగినతప్పిదాన్ని సవరించి పోస్టులను తక్షణమే భర్తీ చేసే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు మరియు విద్యా భిమానులు కోరుతున్నారు.

## ఈనెల 26న కార్మికుల సమస్యలపై కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాని జయప్రదం చేయండి

**- ఐ.ఎఫ్ టియు**



భద్రాచలం జూన్ 22 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్లలోకార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతు చలోకరెక్టరెట్.ధర్నానివిజయవంతం చేయాలని కోరుతూ ప్రచారంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అన్నిరంగాలలోకాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికులని పర్మినెంట్ చేయాలి, 44 లేబర్ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా విభజించడానికి వ్యతిరేకిస్తూ ఈనెల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు అధ్వర్యంలో ఈ నెల 26న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ధర్నా లో సంఘటిత అసంఘటిత కార్మికులు అధిక సంఖ్య లో పాల్గొని జయప్రదం చేయాలనిభారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) చర్ల మండలంలో వివిధ డిపార్ట్మెంట్లో ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఎన్నో ఉద్యమాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులని నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కార్మిక హక్కుల నెత్తివేయడం కోసం ప్రయత్నం చేస్తుందని అందులో భాగంగానే నాలుగు లేబర్ కోడ్ చట్టం పై తొలి సంతకం చేసిందని వారన్నారు.ఈ రాష్ట్రంలోఎంతోమందిహమాలీ,మోటార్,ఆటో,ఆశ,అంగన్వాడి,సింగరేణి,ఎన్టిపిసి,కేటీపీ ఎస్, జెన్కోహాస్టల్ వర్కర్స్,భవన నిర్మాణం గ్రామపంచాయతీ మున్సిపాలిటీ స్కీం వర్కర్లలో ఎంతో మంది కార్మికులు పనిచేస్తున్నారని వారి హక్కులను కాలరాసి కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా వారి బతుకులపై నీళ్లు చల్లుతున్నారని వారన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరణ చేసి అమలు చేయకుండా ఉన్నటువంటి పరిస్థితి నెలకొని ఉందని దీనిపై ప్రభుత్వాలు కనీసం స్పందించే పరిస్థితి లేదని వారు అన్నారు.ఈ సమస్యల పరిష్కారం ఈనెల 26న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలు కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రగతి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్,వెంకట్.రెడ్డి,నవీన్,వీరబాబు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



భద్రాచలం జూన్ 22 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భద్రాచలం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల నందు వైద్యాధికారి జీ.రాకేష్ ఆధ్వర్యంలోయోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాన్ని రోజువారి దినచర్యలో భాగంగా చేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఆర్ఎమ్ఓ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పాల్గొని యోగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు కృష్ణకుమారి పాల్గొని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సిబ్బందితో ఆసనాలు వేయించి వాటి యొక్క ప్రయోజనాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారులు, సిబ్బంది, ఏరియా హాస్పిటల్ నర్సింగ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చడంలో వెనక్కు తగ్గే ప్రసక్తే లేదు

**- వచ్చే నెల నుంచి రూ.31 వేల కోట్లతో రుణమాఫీ అమలు**

**- నేలకొండపల్లి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి**





( నిజం చెపుతాం ) జూన్ 22 నేలకొండపల్లి,, పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఇందిరమ్మ ప్రభుత్వం వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని, ఎన్నికల సమయంలో ఏ హామీలను ఇచ్చామో వాటన్నింటిని విడతల వారిగా నెరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల పర్యటనలో భాగంగా మోటాపురం, శంకరగిరి తండా, రాజేశ్వరపురం, అమ్మగూడెం, కోరట్లగూడెం, కోనాయిగూడెం, అరెగూడెం, ఆచార్లగూడెం, బోదులబండ, మంగ్రాజుపల్లి తదితర గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ కోసం అన్ని సమకూరుస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో వచ్చేనెల జూలై నుంచి రుణమాఫీ అమలవుతుందని తెలిపారు. రూ.31 వేల కోట్లతో రైతుల రుణమాఫీ జరుగుతుందని వెల్లడించారు. ప్రభుత్వం చేయబోయే రుణమాఫీని తట్టుకోలేక ప్రతిపక్షం వాళ్లు నోరుజారి ఏవేవో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవాళ్లలో అతిపేదవాళ్లకు ముందు మంజూరు చేస్తామన్నారు. లిఫ్ట్ లు రిపేరు చేయించి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. రాజేశ్వరపురం గ్రామంలో నేలకొండపల్లి మండల కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కట్టాలని రైతులను ఒత్తిడి చేయొద్దు...

**- బ్యాంకు సంస్థలకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసి రైతులకు భరోసా కల్పించాలి..**

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్.. ప్రజా పంథా**




చర్ల జూన్22( నిజం న్యూస్)చర్ల మండలంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాప్రందా పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది ఈ సందర్భంగా పార్టీ భద్రాచలం డివిజన్ నాయకులు కొండాచరణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం మంత్రి మండల సమావేశం నిర్వహించడం జరిగిందని ఈ సమావేశంలో రైతు భరోసా రైతు రుణమాఫీ పై చర్చ జరిగిందని అన్నారు అందులో భాగంగానే ప్రభుత్వం 2018 డిసెంబర్ నుండి 2023 డిసెంబర్ 9 వరకు ఐదు సంవత్సరాల కు సంబంధించిన రైతు రుణమాఫీ ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు చేస్తామని తెలియజేశారు దీనికి సంబంధించిన పనులను ఆగస్టు 15 కల్లా పూర్తి చేస్తామని తెలిపారు ఆగస్టు 15 కల్లా దీని నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి వివరించారని తెలిపారు రైతులకు భరోసా కల్పించాలని రైతులకు మానసిక ధైర్యాన్ని కల్పించాలని రైతులను కష్టాల నుండి తొలగించాలని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం హర్షించదగినదని అన్నారు కానీ రైతులకు మంచి చేయాలని ప్రభుత్వం యొక్క ఆకాంక్షను బ్యాంకు సంస్థలు నిర్వీర్యం చేస్తున్నాయని అన్నారు ఒకపక్క ప్రభుత్వం రైతు రుణాలు మాఫీ చేస్తామని అంటుంటే మరోపక్క రైతులకు రుణాలు ఇచ్చిన బ్యాంకు సంస్థలు రైతులు తీసుకున్న రుణాలు కట్టకపోతే వారి పొలాలు జప్తు చేస్తామని వారి ఇళ్ళని జప్తు చేస్తామని వారి ఆస్తులని లాక్కుంటామని బెదిరింపులకు గురిచేస్తూ నోటీసులు పంపిస్తున్నారు. కేసులు పెడతామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆటోలో మైకు ప్రచారం చేస్తూ గ్రామాల్లో రుణాలు తీసుకున్న రైతుల పేర్లు చెబుతూ వారి పరువు ప్రతిష్టలకు భంగం కలిగిస్తు మానసికంగా హింసకు గురి చేస్తున్నారని అన్నారు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఇప్పటికే రైతు తీవ్రంగా సతమతం అవుతూ ఎన్ని కష్టాలు ఉన్న వ్యవసాయం చేయక తప్పని రైతు వడ్డీలకి అప్పులు తెచ్చి కష్టాలు పాలవుతూ ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని తెలిపారు సందర్భంలో నూతన ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని ఎంతో ఆశతో ఉన్న రైతులను బ్యాంకులు హింస కు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రభుత్వం చెప్పిన విధంగా రుణమాఫీ జరిగేదాకా బ్యాంకు సంస్థలను రైతులను వేధించొద్దని నోటీసులు జారీ చేయాలని డిమాండ్ చేశారు రహస్యంగా ఉంచాల్సిన రుణాలు తీసుకున్న రైతుల పేర్లని మైకుల ద్వారా బహిర్గతం చేసి ప్రచారం చేస్తున్న బ్యాంకు సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కచ్చితంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పొంద పార్టీ రైతుల తరఫున ఉంటుందని భవిష్యత్తులో వారి సమస్యల కోసం ఉద్యమిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు నాయకులు పాలెం చుక్కయ్య, కొండ కౌశిక్ పార్టీ మండల నాయకులు చెన్నం మోహన్ మహిమదా తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మంలో రాష్ట్ర స్థాయిలో జరిగే సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు భద్రాద్రి జిల్లా క్రీడాకారులు సిద్ధమవ్వాలి

**- పవర్ లిఫ్టింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి**



భద్రాచలం జూన్ 22 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 6 7 తేదీలలో ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు సిద్ధమవ్వాలని భద్రాద్రి కొత్తగూడెం పవర్ లిఫ్టింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలోని క్రీడాకారులకు మరియు, అన్ని జిమ్ సెంటర్లు, జిమ్ కోచ్ లకు ఓనర్లకు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగిందన్నారు. కావున జిల్లాలోని అన్ని జిమ్ములకు సంబంధించిన కోచ్ లు వారి దగ్గర నుంచి పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనే క్రీడాకారుల యొక్క వివరాలను, జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి కి ఈనెల 26వ తారీకు లోపు తెలుపగలరు. క్రీడాకారులకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే 9966588688 ఈ నెంబర్ను సంప్రదించగలరు. ఈ సందర్భంగా జివి రామిరెడ్డి మాట్లాడుతూ, క్రీడలు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంచటమే కాకుండా, విద్యా ఉద్యోగాలలో క్రీడలకు ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేస్తున్న సంగతి తెలిసిందే, కావున చదువుకునే క్రీడాకారులు స్పోర్ట్స్ కోటలో ఇచ్చిన రిజర్వేషన్లనుఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ సర్కిల్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ గా తిరుమలాయపాలెం మండల నివాసి షేక్ ఇబ్రహీం



( నిజం చెపుతాం ) జూన్ 22 పాలేరు,,నిన్న జరిగిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ సర్కిల్ ఎన్నికల లో షేక్ ఇబ్రహీం ఉమ్మడి ఖమ్మం నల్గొండ మహబూనగర్ జిల్లాలకు అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ గా అత్యధిక మెజారిటీ తో గెలవడం జరిగింది తిరుమలాయపాలెం మండలం గోల్ తండా పంచాయతీ శివారు జింకల గూడెం గ్రామానికి చెందిన షేక్ ఇబ్రహీం గతంలో ఎస్ బి ఐ చర్చి రోడ్ శాఖ లో ఫీల్డ్ ఆఫీసర్ గా నెల్లికుదురు మేనేజర్ గా మరియూ తల్లాడ మేనేజర్ గా ప్రజలకు మంచి సేవలు అందించి పప్రస్తుతం ఎస్.బి.ఐ ఖమ్మం మెయిన్ బ్రాంచ్ లో మేనేజర్ గా పని చేస్తున్నారు. బ్యాంక్ ఆఫీసర్స్, ప్రభుత్వ ఉద్యోగులు, ఫ్రెండ్,ప్రజలు మరియూ బంధువులు అభినందనలు తెలియచేసారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా మాజీ చైర్మన్ కనుబుద్ది దేవా మాట్లాడుతూ**

భద్రాచలం జూన్ 22 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో భాగంగా వరంగల్ రైతు డిక్లరేషన్లో రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని ఆనాడు మాట ఇచ్చిన ప్రకారం సుమారు 48 లక్షల మంది రైతులకు సుమారు 31 వేల కోట్లు బడ్జెట్ తో రుణమాఫీకి రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది రైతులకు మద్దతు ధర కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని చెప్పినట్టుగా రైతులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నామని ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలయేలా ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజల సంక్షేమాన్ని కోరుకుంటుందని అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రుణమాఫీతో రైతులకు మేలు

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుపొదెం వీరయ్య**




భద్రాచలం జూన్ 22 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లారుణమాఫీతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఏఐసీసీ మెంబర్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య అన్నారు. భద్రాచలంలో శనివారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో జరిగిన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారువరంగల్ రైతు డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఒకే దఫాలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించిందన్నారు.12/12/2018 నుంచి 9/12/2023 మధ్య ఐదేళ్ల కాలంలో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించిందని పేర్కొన్నారురైతులకు ఇచ్చిన మాట కాంగ్రెస్.ప్రభుత్వంనిలబెట్టుకుందన్నారు.రూ.2 లక్షల వరకు వ్యవసాయ రుణాల మాఫీకి మంత్రివర్గం ఆమోదం వేసిందని పేర్కొన్నారు.డిసెంబర్ 12, 2018 నుంచి డిసెంబర్ 9, 2023 లోపు తీసుకున్న రుణాలకు ఇది వర్తిస్తుందన్నారు. 48 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్ల రుణమాఫీకి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం ప్రశంసనీయమన్నారు.ఆగస్టు 15, 2024లోపు రుణమాఫీ పూర్తిచేసేందుకు కసరత్తు జరుగుతోందని వ్యాఖ్యానించారు.మే 6, 2022 నాటి వరంగల్ రైతు డిక్లరేషన్లో రుణమాఫీ హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం నేడు నిలబడిందన్నారు.సర్కారు నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా అన్నదాతల హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా రైతు వరి నారు పోయేకముందే మే నెలలో సన్నాళ్లకు 500 రూపాయలు బోనస్ ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేశారు, ఈ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం కాబట్టే రైతు నారు వేయక ముందే ముందస్తుగా బోనస్ ప్రకటించడం జరిగింది, వరి వేస్తి ఊరి అన్న మాట పుట్టిందే కెసిఆర్.ప్రభుత్వం అన్న విషయం ప్రజలకి తెలుసు. ఎం. టి .యు 1001 వంటి రకాలను నిషేధించింది డి.ఆర్.ఎస్అన్న విషయం రైతులు అందరికి తెలుసుఈ సందర్భంగా తెలంగాణ రైతాంగం పక్షానరాష్ట్ర మంత్రివర్గానికి రైతుల తరఫున, తన తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పొదెం పేర్కొన్నారుఈ కార్యక్రమంమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తమ్మల్ల వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్ తాళ్లూరి చిట్టిబాబు శేషు తోటముల సుధాకర్ కొలపుడి వరుణ్ కుంచాల రమేష్ శీలం రామ్మోహన్ రెడ్డి కారుమంచి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తాత మధు కలిసిన భద్రాచలం

**- బి.ఆర్.ఎస్ నేతలు**



భద్రాచలం జూన్ 22 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స లో పొంది ఖమ్మం లోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎం.ఎల్.సి తాత మధుసూదన్ బి.ఆర్.ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్.మానే రామకృష్ణ.దుమ్ముగూడెం మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణ మూర్తి. భద్రాచలం మండల నాయకులు ఆకోజు సునిల్ కుమార్ లు కలిసి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొన్నారు.పూర్తి ఆరోగ్యం తో మళ్ళీ ప్రజా జీవితంలోకి రావాలని అక్షించారు.

## నిబంధనలు పాటించని ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**- ఎంఈఓ కి వినతి పత్రం అందించిన ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఐద్వా బృందం**




భద్రాచలం జూన్ 22 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం విద్యను వ్యాపారంగా మలుస్తూ కనీస నిబంధనలు కూడా పాటించని త్రివేణి శ్రీ చైతన్య శ్రీవిద్య పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో ఎంఈఓ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మందలపు జ్యోతి మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాన్ని దొంగల తొక్కి విద్యను వ్యాపారంగా మారుస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. పట్టణంలో ఉన్నటువంటి త్రివేణి పాఠశాలకు కనీసం ప్లే గ్రౌండ్ కూడా లేకుండా విద్యాసంస్థల నిర్వహిస్తున్నారని విమర్శించారు. త్రివేణి చైతన్య శ్రీవిద్య విద్యాసంస్థలు నిబ్బందులను తుంగతుర్తి స్టేషనరీ మెటీరియల్ పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కనీస వసతులు లేని భవనాలలో పాఠశాలలను నిర్వహిస్తూ పిల్లల జీవితాలతో ఆటలాడుతున్నారని వెంటనే సంబంధించిన పాఠశాలలపై విద్య అధికారులు తనిఖీలు చేసి చర్యలు చేపట్టకపోతే ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సంద్ర భూపేంద్ర డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి దారిశెట్టి సతీష్ బాబు పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి నాదెండ్ల లీలావతి అజయ్ కుమార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వర్గంలో దొంతి మాధవరెడ్డికి చోటు కల్పించాలి



చెన్నరావుపేట్ రిపోర్టర్ జూన్ 22(నిజం న్యూస్ )కాంగ్రెస్ పార్టీ కష్టకాలం లో కూడా అండగా నిలబడ్డ ఎమ్మెల్యే మాధవరెడ్డి గారికి మంత్రి పదవి ఇవ్వాలి పార్టీ లు మారే నాయకులకు విలువ ఇవ్వడం మంచిది కాదు నర్సంపేట నియోజకవర్గం యువజన కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్..రూపిక శ్రావణ్ కుమార్

# నేరాల పట్ల ప్రజలకు అవగాహన సదస్సు



రామగుండం జూన్ 22, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి శు క్రవారం రోజున సాయంత్రం, ఇందిరానగర్ గోదావరిఖని ప్రజలతో సైబర్ నేరాలు మరియు రోడ్ ప్రమాదాల విషయంపై మరియు ఆడవారిపై జరుగు నేరాల విషయంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో, ఏ ఇంద్రసేనారెడ్డి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వన్ టౌన్, మాట్లాడుతూ... రోజురోజుకీ టెక్నాలజీ పెరిగిపోతున్న కొద్ది సైబర్ నేరగాళ్లు కొత్త తరహా నేరాలకు పాల్పడుతూ, నాయకులైన అమాయకులైన ప్రజల ప్రజలను మోసం చేయొచ్చు వారి యొక్క బ్యాంకు ఖాతాలు ఖాళీ చేయుచున్నారు. కావున ప్రజలు అపరిచిత వ్యక్తులకు ఓటిపి, నెంబర్ చెప్పడం గాని అనుమానాస్పద లింకులు క్లిక్ చేయడం కానీ చేయరాదు. ఒకవేళ ప్రజలు ఎవరైనా పట్టి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930కు కాల్ చేసి చెప్పవలెను. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత తల్లిదండ్రులు వారి యొక్క మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించవలెను. మైనర్ పిల్లలు వాహనాలు నడుపుతూ సరదా కోసం విపరీతమైన వేగంతో వెలుచు వారు ప్రమాదాలకు గురికావడమే కాకుండా ఎదుటి వ్యక్తికి ప్రాణాపాయం కల్పించుకున్నారు. అందువలన ఎవరు కూడా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని మరియు ప్రజలు మధ్యానం సేవించి వాహనాలు నడపకూడదు. అని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో, ఏ ఇంద్రసేనారెడ్డి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మరియు ఎన్ సుగుణాకర్, ఎస్ఐ గోదావరిఖని వన్ టౌన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి కోల్ బ్లాకుల వేలంలో రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కంపెనీ పాల్గొనకూడదు

## - సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక డిమాండ్





రామగుండం జూన్ 22, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి తేదీ:21-06-2024 న గోదావరిఖని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యాలయంలో ఐక్యవేదిక సమావేశము జరిగినది. ఈ సమావేశానికి వేదిక కన్వీనర్ రియాజ్ అధ్యక్షత వహించారు.పాల్గొన్న కార్మిక సంఘాలు హెచ్ఎంఎస్ రియాజ్, జే నారాయణ, ఐ ఎఫ్ టి యు ఐ కృష్ణ, ఈ నరేష్, టి ఎస్ యు ఎస్ కామెర గట్టయ్య, కుమారస్వామి, ఏ ఐ ఎఫ్ టీ యు జి రాములు,ఎం రాయమల్లు, జి ఎల్ బి కే ఎస్,ఐఎఫ్టియు ఈ రామకృష్ణ, ఈ రాజేందర్, టిఎన్టిసి నిమ్మకాయల ఏడుకొండలు, దామోదర్ రెడ్డి, కోటగిరి పాపయ్య.లు పాల్గొన్నారు తేదీ జులై 3న హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మేధావులు ట్రేడ్ యూనియన్లతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుటకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. జూన్ 24 నుండి జూలై 3వ తేదీ లోపున సింగరేణిలోని కోల్ మైండ్స్ పై గేట్ మీటింగ్ నిర్వహించాలని కొత్తగూడెం, భూపాలపల్లి,శ్రీరాంపూర్, గోదావరిఖనిలో ప్రెస్ మీట్స్ నిర్వహించాలని విస్తృత ప్రచారం చేయాలని తీర్మానించడం జరిగింది. రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం మరొక తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి సింగరేణిలోని కార్మికులు ఎదుర్కొంటున్న వాస్తవపరిస్థితులు మరియు సింగరేణి బ్లాకులు సింగరేణికే చెందాలని వేలంలోకి పోకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు రియాజ్, ఐ కృష్ణ, కామెర ఘటయ్య, జి రాములు, రాజేందర్, ఏడుకొండలు మాట్లాడుతూ... సింగరేణి నాలుగు బొగ్గు బ్లాకులు సింగరేణికే చెందాలని రాష్ట్ర ప్రభుత్వం గుజరాత్ రాష్ట్రంలో నిర్వహించినట్టుగానే మన రాష్ట్రంలో కూడా అదే విధానం పాటించాలని వేలంలోకి రాష్ట్ర ప్రభుత్వం గానీ, సింగరేణి గానీ వెళ్ళకూడదని ఎవరు పాల్గొన్న కార్మికులు ప్రజలు హర్షించారని వేలం ద్వారా ఏ కంపెనీ ఈ బొగ్గు బ్లాక్లని కైవసం చేసుకున్న ఆ ప్రాంతంలో ప్రజలందరినీ కదిలించి బొగ్గు పెల్ల కూడా కార్పొరేట్ శక్తులకు చందనీయమని ఎంతటికైనా ప్రతిఘటించి సింగరేణి సంస్థను సింగరేణి భవిష్యత్తును కాపాడుతామని, రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సేవాలాల్ సేన వరంగల్ జిల్లా కన్వీనర్ గా మాలోత్ సంతోష్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 22(నిజం న్యూస్ ) సేవాలాల్ సేన వరంగల్ జిల్లా కన్వీనర్ మాలోత్ సంతోష్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సేవాలాల్ సేన వ్యవస్థపకులు భూక్య సంజీవ్ నాయక్ మరియు సేవాలాల్ వెంకన్న నాయక్ ఒక ప్రకటన లో తెలిపారు. నా సేవలను గుర్తించి నాకు ఈ అవకాశం ఇచ్చినటువంటి సేవలాల్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలుఅని ఎన్నికైన మాలోత్ సంతోష్ నాయక్ తెలిపారు.

# అవినీతి అక్రమాలకు నిలయంగా మానుకోట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి

**● మానుకోట జిల్లా ఆసుపత్రిని పూర్తిగా ప్రక్షాళన చేయాలి -**

**● జిల్లా సూపర్డెంట్ శ్రీనివాస్, సాయి సెక్యూరిటీ ఏజెన్సీస్ ( మేట ఫోర్స్) అధినేత స్వామి రెడ్డి, ఆఫీసు సూపర్డెంట్ రవి కిషోర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.**

**● అవినీతి అక్రమాలను పూర్తిగా అడ్డాగా మారిపోయిన జిల్లా ఆసుపత్రి.**

**● ప్రజల ప్రాణాలను అడ్డుపెట్టుకొని కోట్ల దందా. బిజిల్లా ఆసుపత్రిలో నమ్మలేని నిజాలు బయటపెట్టిన గుగులోతు భీమా నాయక్. లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతిని ధి, జూన్ 22,( నిజం న్యూస్)పేద ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలు , పేద ప్రజలప్రాణాలనుఅడ్డుపెట్టుకొని కోట్ల రూపాయల దందా చేస్తున్నారని, జిల్లా ఆసుపత్రిని పూర్తిగా ప్రక్షాళన చేసి, శ్రీ సాయి సెక్యూరిటీ సర్వీస్ ఏజెన్సీ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ఏజెన్సీ నిర్వాహకుడుపై స్వామి రెడ్డి, సూపర్డెంట్ శ్రీనివాస్ పై,ప్రధాన సిబ్బంది రవి కిషోర్ ఏసీబీ దాడులు నిర్వహించాలని గుగులోతు భీమా నాయక్ డిమాండ్ చేశారు.అది ఒక ప్రైవేట్ సామ్రాజ్యం ! అడ్డదారిలో అవినీతి అక్రమాలకు పాల్పడే సంస్థ!!దాని పేరే శ్రీ సాయి సెక్యూరిటీ ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్.శ్రీ సాయి సెక్రెటరీ ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ అవుట్సోర్సింగ్ ఉద్యోగ విభాగాల్లో జిల్లా ఆసుపత్రిలో మొత్తంగా 164 మంది సిబ్బంది పనిచేస్తున్నట్లు రికార్డులో ఉంది. కానీ అందులో పని చేసే సిబ్బంది కేవలం 140 మంది మాత్రమే విధులకు హాజరవుతున్నారు.మిగితా 24 మంది ఉద్యోగస్తుల వున్నట్లు హాజరు వేసి వేతనాలు అదనంగాతీసుకుంటున్నారు.ఇదిలా వుండగా 164 మంది జీతాలు ప్రభుత్వ జి ఓ ప్రకారం ప్రతి ఉద్యోగికి నెలకు 15,600 ఇవ్వాల్సి ఉండగా, ప్రస్తుతం జీతం కేవలం 11,093 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు.అంటే నెలకు 3616 రూపాయలు ప్రతి ఉద్యోగి మీద అక్రమంగా తీసుకుంటున్నారు. అని భీమా నాయక్ అన్నారు.ఒకసారి లెక్కలోకి వెళ్తే ఒక ఉద్యోగి మీద 3616 అంటే మొత్తం 164 మంది ఉద్యోగస్తులు పని చేస్తున్నారు.3616 రూపాయలు ఐ164 మంది = 5,93024 అక్షరాల 5 లక్షల 93 వేల 24 రూపాయలు నెలకు జేబులోవేసుకుంటున్నారు.అదే కాకుండా పని చేయని 24 మంది సిబ్బందిల వేతనాలు వచ్చేసి నెలకు 15600 రూపాయలు కూడా స్వాహా చేసుకుంటున్నారు.దిని లెక్కలు చూస్తే నెలకు 24 మంది ఐ 15,600 రూపాయలు = 374400 అక్షరాల 3 లక్షల 74 వేల 400 రూపాయలు నెలకు జిల్లా సూపర్డెంట్ , సాయి సెక్యూరిటీ ఏజెన్సీస్ అధినేత, అందులో పని చేసే ప్రధాన ఉద్యోగి రవి కిషోర్ లు జేబులో వేసుకుంటున్నారు.నెల రాగానే ఎవరి వాటా వారు లెక్కలు చేసుకొని ఒక ప్రైవేటు రూమ్ లో పంచుకుంటున్నారు.ఈ అవినీతి దందా గత 21 నెలలుగా కొనసాగుతుంది.21 నెలల లెక్కలు చూస్తే,21 నెలలు ఐ5,93024 = 12,453,504 అక్షరాల 1 కోటి 24 లక్షల 53 వేల నాలుగు రూపాయలు తో పాటు మరో 24 మంది పని చేయని సిబ్బంది జీతాల డబ్బులు 21 నెలలు ఐ 374400 = 7862400 అక్షరాల 78 లక్షల 62 వేల , 400 రూపాయలు మింగేస్తున్నారు.దాంతో పాటు ఏప్రిల్ 2024 లో ఎలక్షన్ కోడ్ ఉండగానే , ఎలాంటి పత్రిక ప్రకటనలు జారీ చేయకుండా అక్రమంగా 7 గురిని అక్రమ మార్గంలో మహబూబాబాద్ సాయి గ్రూప్ ఇంఛార్జి శ్రీవాణి, మల్లారెడ్డి కలిసి నియమించుకున్నారు, గతంలో శ్రీవాణి ,మల్లారెడ్డి లపై . అనేక ఆరోపణలు ఉన్నాయి,నల్గొండ జిల్లాలో ఉద్యోగులను బెదిరిస్తే 20 మంది పురుగుల మందు తాగారు .అదే కాకుండా గతంలో మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రిలో అకారణంగా పదిమందిని ఉద్యోగులను తీసేశారు. వారిని కూడా వెంటనే వీధిలోకి తీసుకోవాలని భీమ నాయక్ డిమాండ్ చేశారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న శ్రీవాణి మల్లారెడ్డిలో పై కూడా కేసులు నమోదు చేయాలి.అదే కాకుండా ఆసుపత్రిలో రోగులకు మెనూ ప్రకారం సరైన భోజనం అందించకుండా దాని బిల్లులు కూడా పెద్ద మొత్తంలో ఎత్తుకున్నారు.దాంతో పాటు ఆరోగ్యశ్రీ పథకం కింద నిరుపేదలు వస్తె 600 కే షీట్ లు రిజెక్ట్ చేసినారు. దిని ద్వారా దాదాపు కోటి రూపాయలు ప్రభుత్వ ఆసుపత్రికి నష్టం జరిగింది,దాంతో పాటు ఆపరేషన్ థియేటర్లో, ఆక్సిజన్ సిలిండర్ ప్లాంట్ కొనుగోలు పై సమగ్ర విచారణ జరిపించాలని భీమానాయక్అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో డెవలప్మెంట్ నిధులుఎంతవచ్చినాయి ,ఎంత ఖర్చు అయినాయి సరైన లెక్కలు లేవు.. కనీసం ఆర్టిఐ బోర్డు కూడా లేదు, ఆర్టిఐ పెట్టిన వారికి కూడా సరైన సమాచారం ఇవ్వలేదు.అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీలో శవాలకు ఫ్రీజర్స్ లేవు, కిరాయికి బయట తీసుకురావాలని రోగుల బంధువులకుచెప్తున్నారు,అంటే ప్రవేట్ ఫ్రీజర్ల దగ్గర కూడా కమిషన్లుతీసుకుంటున్నారు.తోటి ఉద్యోగులను ఓ అధికార పార్టీ నాయకుని పేరు చెప్పుకొని బెదిరింపులకు పాల్పడుతున్న మేనేజర్ హేమంత్ పై పూర్తిస్థాయి విచారణ జరిపించి, చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇదంతా జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ కనుసన్న లో నడుస్తున్న కూడా కనీసం డి ఎం ఈ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ స్పందించకుండా కాలయాపన చేస్తున్నారని,పేదప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎవ్వరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర కమిటీ హెచ్చరిస్తుంది.తక్షణమే అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న జిల్లా సూపర్డెంట్, సాయి సెక్యూరిటీ ఏజెన్సీస్ అధినేత, మరియు అందులో పని చేస్తున్న రవి కిషోర్ లపై ఏసీబీ దాడులు నిర్వహించి, సి బి సి ఐ డి ద్వారా విచారణ జరిపించి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని, అవినీతి అరికట్టాలని రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది.లేనియెడల దశలవారీగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని తర్వాత జరిగే పరిణామాలకువైద్యాధికారులే బాధ్యత వహించాలని భీమ నాయక్ అన్నారు.

# ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలి

**● అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి. రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 22,( నిజం న్యూస్) ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం ఐ.డి.ఓ.సి లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అద్యక్షతన ముఖ్య అతిదిగా రాష్ట్ర మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ శాసనసభ సభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మునిసిపల్ చైర్ పర్సన్ డాక్టర్ పాల్వాయి రాం మెహన్ రెడ్డి లతో కలిసి సంబందిత అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజల సమస్యలను పరిష్కరించేలా సమీక్షలు నిర్వహించి, టార్గెట్ లను నిర్దేశించుకొని పనిచేయాలని, ప్రభుత్వ పథకాలు న్యాయంగా లబ్ధిదారులకు అందేలా, స్మార్ట్ గా ఆలోచించి టెక్నీకల్ గా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ఉత్తమ విద్యను అందించే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రతీ పాఠశాలలో మత్తు పదార్థాల పై అవగాహన తరగతులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఐ.టి.డి.ఏ పరిధిలోని మండలం కేంద్రాలలో గురుకులాలు, ఏకలవ్య పాఠశాలలో ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలలో చుట్టు పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలని, రోజు వారీగా హాస్టళ్లను తనిఖీ చేయాలని , అదేవిధంగా ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించి విద్యాబోధన, నాణ్యమైన భోజనం అందించాలని, సరకుల అక్రమ రవాణా జరుగకుండా కఠినంగా వ్యవహరించి అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాలపై దృష్టి సారించి జిల్లాలోని టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని, ఎరువుల, విత్తనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కల్వర్టు నిర్మాణ పనులకు ఆటంకం కలుగకుండా ఫారెస్టు డిపార్ట్మెంట్ సమన్వయం తో పనుల పూర్తికి సహకరించాలని అన్నారు. సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ పాఠశాలల్లో పరిశుభ్ర వాతావరణం, నాణ్యమైన ఆహారం పిల్లలకు అందించాలని, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సెగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల ద్వారా మొక్కలు అందుబాటులో ఉంచుకొని, గ్రామానికి చివరలో పండ్ల మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళ ఆర్థికాభివృద్ధి కోసం మహిళా సంఘాలకు ప్రభుత్వం ద్వారా ఆమోదించిన యూనిట్లకు బెనిఫిషరీస్ గుర్తింపు త్వరగా జరగాలని అన్నారు. జిల్లాలో మహిళా క్యా%శీ%టీన్ లను ప్రారంభించడానికి అనువైన స్థలాలను గుర్తించాలని అన్నారు.జిల్లాలో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, నిరంతరం గస్తీ నిర్వహించాలని, గంజాయి కేంద్రాలను గుర్తించాలని అన్నారు. చిన్న పిల్లలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ తయారు చేసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని పోలీసు అధికారులకు సూచించారు.ఎం.పి పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ, గ్రామాలలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, గవర్నమెంట్ దవాఖాన కు వచ్చే రోగులతో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, డాక్టర్లు పేషెంట్లకు జబ్బులకు తగ్గట్టుగా మందులుగాని, ట్రీట్మెంట్ గాని ఇవ్వాలని మోతాదుకు మించి డోసు ఇవ్వకూడదని అన్నారు. అధికారులు స్కానింగ్ సెంటర్ల పై నిఘా పెట్టాలని, తనిఖీలు నిర్వహించాలని, మేల్, ఫీమేల్ నిష్పత్తి పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అన్నారు.ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ మాట్లాడుతూ, జిల్లాలోని పలు మండలాలో ట్రాన్స్కో అధికారులు వ్రేలాడే కరెంటు తీగలను సరిచేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ప్రమాదవశాత్తు జరిగే మరణాలను నివారించాలని, నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు తీసుకోవాలని సూచించారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి స్కీం ఎక్కువ మందికి లబ్ధిచేకూరేలా చూడాలని మంత్రిని కోరారు.ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావుమాట్లాడుతూ.అధికారులు సామాజిక భాద్యతో పనిచేయాలని విద్య, వైద్యంపై నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలని అన్నారు. రౌడీ షీటర్లపై, భూకబ్జా దారులపై ఉక్కుపాదం మోపాలని, ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లా లో క్రైమ్ రేటును తగ్గించాలని అన్నారు.మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ గ్రామాల్లో నర్సరీలలో ఉన్నటువంటి పండ్ల మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ అవసరాలకు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో అవసమైన పనులను చేపట్టాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి గ్రామానికి అవసరమైన పనులను ఆమోదించి పనిచేయాలని అన్నారు. జిల్లాలో సికిల్ సెల్ వ్యాధి బారిన పడిన వారిని ప్రత్యేక దృష్టితో తగు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన పరచాలని అన్నారు. గ్రామాల్లో క్యా%శీ%పు లను నిర్వహించి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. వైద్యులు హాస్టళ్లను తనిఖీ చేసి విద్యార్డులకు ఆరోగ్య పరమైన పలు సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ గ్రామాలలో వర్షాకాల ప్రభావం వలన ప్రజలు జబ్బుల బారిన పడకుండా అధికారులు త్రాగునీరు, పరిశుభ్రతపై దృష్టి సారించాలని మండల వైద్య కేంద్రాలలో ఎప్పటికప్పుడు అవసరమైన మందులు అందుబాటులో ఉండే విధంగా వైద్యాధికారులు చూసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా లోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల చదువుపట్ల ప్రత్యేక దృష్టి సారించామని, ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అన్ని మౌలికమైన,వసతులతో కూడిన విద్యా బోధన, పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, జిల్లాలో పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో ఉత్తమంగా వచ్చాయని, అదే విధంగా పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగిందని, మహిళల ఆర్థిక అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామాలలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించామని, అంగన్ వాడీ లు, నర్సరీలలో పండ్ల చెట్లను పెంచేలా చర్యలు తీసుకుంటామని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందని, గ్రామాలలో ప్రత్యేక అధికారులతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఈ సమావేశంలో డి.ఎఫ్.ఓ బత్తిని విశాల్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, జెడ్పీ ఇంచార్జి సీ.ఈ.ఓ నర్మద, పంచాయతీ రాజ్ ఎస్.ఈ సురేష్ వివిధ శాఖల అధికారులు, మండల అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పోలీస్ ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు అవగాహన సదస్సు

**- సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సైబర్ క్రైమ్. జి ఓ వి. ఐ ఎన్ నందు రిపోర్ట్ చేయండి మరియు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చెయ్యండి**






రామగుండం జూన్ 22, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి శనివారం రోజున రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. నివాసులు ఐపీఎస్, (ఐజి) ఆదేశాల మేరకు ఓసీపీ -03 మైన్ వద్ద సైబర్ నేరాలపై, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో.. అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, క్రెడిట్ కార్డ్స్ రిలేటెడ్ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి, డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సైబర్ క్రైమ్. జి ఓ వి. ఐ ఎన్, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా హెచ్ టి టి పి స్://సైబర్ క్రైమ్. జి ఓ వి. ఐ ఎన్/ ద్వారా ఫిర్యాదు చేయాలని కార్మికులకు సూచించారు. ఐ ఎన్ అవగాహన కార్యక్రమంలో కానిస్టేబుల్ సిబ్బంది వెంకటేష్, కుమార్,డీ. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గోదావరిఖని పట్టణంలో గుర్తుతెలియని వ్యక్తి మృత దేహం




రామగుండం జూన్ 22, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని పట్టణంలోని, గుర్తుతెలియని,వ్యక్తి గోదావరిఖని పట్టణంలో రాజేష్ థియేటర్ దగ్గర గల షెడ్డులో గత 15 రోజుల నుండి నివాసం ఉంటూ.. ఈరోజు అనగా శనివారం ఉదయం చనిపోయినాడు. ఇతని యొక్క మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించి ఉంచడమైనది. ఇట్టి వ్యక్తికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే ప్రభుత్వాసుపత్రికి లేదా పోలీస్ స్టేషన్ గోదావరిఖని వన్ టౌన్ కు రాగలరు. లేదా ఏదైనా సమాచారం తెలిసినచో... గోదావరిఖని పట్టణ ఇన్స్పెక్టర్ యొక్క ఫోన్ నెంబర్ :8712656516 కు తెలుపగలరు. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గోదావరిఖని వన్ టౌన్.

## మహిళను చిత్రహింసలకు గురి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- ఆర్ పి ఐ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ (ఏ)చీఫ్ కో-ఆర్డినేటర్ టి. పద్మారావు.**
**- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్.**




మహేశ్వరం, జూన్ 22 నిజం, న్యూస్ ప్రతినిధి:ఒక మహిళను చిత్రహింసలకు గురిచేసి మర్మంగాలపై కారంపొడి పోసిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఆర్పిఐ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ కో-ఆర్డినేటర్ టి. పద్మారావు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా మొల చింతలపల్లి గ్రామానికి చెందిన ఓ చెంచు కుటుంబం ఈ దన్న, ఈశ్వరమ్మ అదే గ్రామానికి చెందిన బండి వెంకటేష్ వద్ద ఇసుక ఫిల్టర్ తయారీలో పనిచేస్తున్నారని వారు తెలిపారు. వీరితోపాటు అక్క, బావలు కూడా అక్కడే పని చేస్తున్నారని వారు అన్నారు. ఆ కుటుంబానికి సమయానికి డబ్బులు చెల్లించకపోవడంతో ఆ కుటుంబం ఇల్లు గడవకపోవడంతో ఇతర పని చేసుకోవాలని వారు నిర్ణయించుకున్నారని వారు చెప్పారు. ఆ కోపంతో రగిలిపోయిన బండి వెంకటేష్ తన కుటుంబ సభ్యుల సహకారంతో ఆ మహిళను నిర్బంధించి వివస్త్ర ను చేసి కొట్టి ఆపై పచ్చిమిరపకాయలను దంచి ఆమె కళ్ళల్లో, మర్మంగాల్లో పెట్టారని వారు అన్నారు. ఇంకా కోపంతో రగిలిపోతూ మర్మంగాలపై డీజిల్ పోసి నిప్పు పెట్టడాన్ని సభ్య సమాజం తలదించుకునేలా చేస్తుందని వారు అన్నారు. ఇంతటి ఘాతుకానికి పాల్పడిన ఇసుక మాఫియా నడుపుతున్న వెంకటేష్, శివుడు, శివమ్మ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించాలని వారు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. మరోసారి మరెవరైనా గానీ భూస్వాములు, పెత్తందారులు మహిళల జోలికి వెళ్లకుండా ప్రభుత్వము ఒక చట్టం తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రోజురోజుకు తెలంగాణ రాష్ట్రంలో మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తపరిచారు. అ బాధిత మహిళకు మెరుగైన వైద్యాన్ని అందించే విధంగా ప్రభుత్వం తగు చొరవ తీసుకోవాలని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఆ కుటుంబానికి అండగా నిలిచి నష్టపరిహారం అందించి ఆ దుశ్చర్యలకు పాల్పడ్డ వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జనరల్ పి. జయ ప్రకాష్, కోశాధికారి బాపనపల్లి ప్రమోద్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కర్క నాగరాజు అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు బంటు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెంచు మహిళను పరామర్శించిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



మహేశ్వరం, జూన్ 22 నిజం, న్యూస్ ప్రతినిధి: నాగర్ కర్నూల్ జిల్లా మొలచింతలపల్లి గ్రామంలో జరిగిన పాశవిక ఘటనలో గాయపడిన ఆదివాసీ మహిళ ఈశ్వరమ్మ ను మాజీ మంత్రిసత్యవతి రాథోడ్ ,మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, గువ్వల బాలరాజు,హర్షవర్ధన్ రెడ్డి ల తో కలిసి మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి పరామర్శించి పార్టీ తరుపున 1లక్ష 50వేల రూపాయల ఆర్థిక సహా సహాయాన్ని బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. బాధితురాలికి సరైన వైద్యాన్ని అందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## దాతలు ముందుకు వచ్చి సాయం అందించాలి

**- గాయపడ్డ యువకుడికి వి.వి.ఆర్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం**
**- యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి**



జిన్నారం జూన్ 22 (నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ లో నివసించే సయ్యద్ అమీర్ ప్రమాదవశాత్తు ఇటీవల బిల్డింగ్ పై నుండి జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్ర గాయాలతో అమీర్ సూరారం లోని మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ నాయకుడు ప్రవీణ్ రెడ్డి వి.వి.ఆర్ ఫౌండేషన్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం పది వేల రూపాయల(10,000/-%తీం%) ఆర్థిక సహాయాన్ని అందించి మానవతను చాటుకున్నారు. బాధితుడిని ఆదుకోవాలని ప్రవీణ్ రెడ్డి దాతలను సోషల్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రవీణ్ రెడ్డి పిలుపుకు స్పందించి మున్సిపల్ యువకులు నాని, ముజ్జు మరియు వారి యువజన సంఘం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బాధితుడికి పదిహేను వేల15,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువకులను ప్రవీణ్ రెడ్డి అభినందించారు. యువకుడి పరిస్థితి చాలా సీరియస్ గా ఉందని దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యువకులు అహ్మద్ జలీల్, షాన్వాస్,దిగంబర్,అజ్జు,చిన్ను తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలల్లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటా

**- గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**




శేరిలింగంపల్లి, 22 జూన్ ( నిజాం న్యూస్ ):- శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ లో గల సాయి ఐశ్వర్య కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులు కలిసితో పర్యటించి ఎక్కడ ఉన్నా సమస్యలు అడిగి తెలుసుకునీ నెలకొన్న సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .ఈ సందర్భంగా తమ కాలనీలో భూగర్భడ్రైనేజీ, మంచినీటి సరఫరా పూర్తయిన ప్రాంతాల్లో సీసీ రోడ్డులు రోడ్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు. దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు. స్థానికంగా ఉన్న మురుగు నీటి కాలువ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవటం జరుగుతుందని, సరైన చర్యలు తీసుకోకపోవటం, శుభ్రం చెయ్యకపోవటం వల్ల తరచూ అనారోగ్య పాలుకావాల్సి వస్తోందని కాలనీ వాసులు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దృష్టికి తీసుకుని వచ్చారు.కావున తక్షణమే చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరారు. వెంటనే తగు చర్యలు తీసుకోని, మురుగు కాలువ పనులు చేపడాతమని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం, మరియువిద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గచ్చిబౌలి డివిజన్ కార్పొరోటర్ గంగాధర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చే దిశగా పని చేస్తున్నామన్నారు.పక్కా ప్రణాళికతో భవిష్యత్తులో జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. పెరుగుతున్న జనాభా దృశ్య డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్తెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకోని రావాలని ప్రజలను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో జి.హెచ్.ఎం.సి, డీఈ విశాలాక్షి, ఏఈ జగదీష్, సాయి ఐశ్వర్య రెసిడెంట్స్ వెల్ఫేర్ అస్సోసిషన్ కమిటీ సభ్యులు, ప్రభాకర్ ,అమిత్ భరద్వాజ్,భాగ్య లక్ష్మి, నర్సింహా మూర్తి, అశోక్ రాజు,రమణి రామ చంద్ర రావు,విజయ కుమార్,రమణి, సాయి ఐశ్వర్య కాలనీ వాసులు రామ్ చందర్ రావు చిట్టి బాబు మహేష్,ఈశ్వర్,శ్రీధర్, విజయ్, సతీష్ చంద్ర మురళి,అతుల్,మనీష్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్ ,తిరుపతి సీనియర్ నాయకులు, సుధాకర్ రాజేష్,అరుణ్ కృష్ణ బన్నీ,కిశోరె ఈశ్వరయ్య,సతీష్ నర్సింగ్ నాయక్,స్థానిక నేతలు, సాయి ఐశ్వర్య కాలనీ వాసులు,సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంరేవంత్ రెడ్డి కి పాలాభిషేకం

**- రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం..**
**- ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ..**
**- రుణమాఫీతో రైతులకు ఎంతో మేలు..**



జిల్లా ప్రతినిధి: జూన్ 22 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రం లో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు అంబేద్కర్ సెంటర్ నందు నాయకులు టిపీసీసీ అధ్యక్షులు, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంతరెడ్డి రైతులకు 2 లక్షలు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం, టపాసులు కాల్చి మిఠాయి పంచి సంబరాలు జరుపుకోవడం జరిగింది .కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారనీ, రుణమాఫీ రైతులకు ఎంతో మేలు అని కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ అన్నారు 12.12.2018 నుంచి 9.12.2023 మధ్య ఐదేళ్ల కాలంలో రైతులు తీసుకున్న రుణాలు మాఫీ చేయాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది అని అన్నారు..ఆగస్టు 15-8-2024 లోపు 48 లక్షల మంది రైతుల యొక్క రుణాలను దాదాపు 31 వేల కోట్ల తో రుణమాఫీ చేయడానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు..అదేవిధంగా సన్నాలకు 500 రూపాయలు బోనస్ ప్రకటించడంతో తెలంగాణ రాష్ట్ర రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు..ఈ సందర్భంగా మణుగూరు మండల రైతాంగం పక్షాన, కాంగ్రెస్ పార్టీ తరఫున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రి వర్గానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శివ సైదులు, ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు కూరపాటీ సౌజన్య, మాజీ సర్పంచ్ వెంకటప్పయ్య,మాజీ ఉపసర్పంచ్ పుచ్చకాయల శంకర్,సాంబ శివరావు, సత్యనారాయణ, గాండ్ల సురేష్, సమా శ్రీనివాసరెడ్డి,కుర్రం రవి పాతూరి వెంకన్న, మనసా, సుజాత, స్వరూప, వరలక్ష్మి,నాగేశ్వరరావు,చింతల కృష్ణ, జీవి ఏఎంసి చారి, రాములు తదితర కాంగ్రెస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## భద్రాచలం స్నానాల రేవు వద్ద ఐదుగురు కుర్రాళ్ళు గల్లంతు

**- నలుగురు కుర్రాలను కాపాడిన స్థానిక ఫోటో గ్రాఫర్లు.**
**- కార్తీక్ అనే బాలుడు మృతి. వయస్సు 11 సంవత్సరాలు**
**- మృతుడు ఖమ్మం. కు చెందిన వ్యక్తిగా సమాచారం.**



భద్రాచలం జూన్ 22 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గోదావరి నదిలో బాలుడు మృతి చెందిన ఘటన శనివారం భద్రాచలం పట్టణంలో చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయ భద్రాచలం పట్టణంలోని గోదావరి నదిలో ఐదుగురు బాలలు స్నానం చేసి నదిలో దిగారు. ఐదుగురు నదిలో స్నానానికి దిగి ఐదుగురు కొట్టుకు పోతుండగా వారిని బోటు ప్రసాద్ టీం కాపాడి బయటకు తీశారు. ఒక బాలుడు అప్పటికే మృతి చెందాడు. బూర్గంపాడు పెళ్ళికి వచ్చి, నేడు గోదారి స్నానానికి భద్రాచలం వచ్చినట్లు తెలుస్తుంది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## స్కూలు యాజమాన్యం,డ్రైవర్ లకు రోడ్డు భద్రతా అవగాహన సదస్సు



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 22 (నిజం చెపుతాం)పిలవగానే వచ్చినందుకు అందరికీ ధన్యవాదాలు.స్కూలు బస్ యాజమాన్య సదస్సు జరుపుకుంటున్నాం.స్కూలు ఓపెనింగ్ రోజు బ్యాగ్ బుక్ లు డ్రెస్ ఎలా కొత్తగా ఉంటాయో బస్ కూడా అలా ఉంచుకోవాలి.పిల్లలే నేటి భవిష్యత్తు కాబట్టి అందరూ ఫిట్నెస్ చేయించుకోండి.పిల్లల సేఫ్టీ ముఖ్యం.కొన్ని పాఠశాలలు ఫిట్నెస్ చేయించుకుంటే,ఇంకా కొన్ని మిగిలి ఉన్నాయి,దాంతో కొన్ని సీజ్ కూడా చేశాము.మిమ్మల్ని నమ్మి వాళ్ళ ప్రాణం అయిన్ పిల్లల్ని మి వెంట పంపిస్తారు కాబట్టి , ఆ నమ్మకం నిలబెట్టుకోవాలని కోరుతున్న.అందుకే బస్ లో అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలి.నెలకు ఒక సారి యాజమాన్యం డ్రైవర్ లకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలి.కంటి పరీక్షలు,ఆరోగ్య పరీక్షలు చేయిస్తే వారికి కూడా మి పై నమ్మకం ఉండి,ఇంకా మంచిది పనిచేస్తారు.డ్రైవర్ లు కనీసం 5 సంవత్సరాలు అనుభవం ఉన్నవారే ఉండేలా చూసుకోవాలి.పిల్లలను దృష్టిలో పెట్టుకుని ,స్కూల్ టైం అయ్యింది అని తొందరపడి నిర్లక్ష్యం వహించవద్దు.వాళ్ళను సేఫ్ గా ఇంటి నుండి స్కూల్ కు,స్కూల్ నుండి ఇంటికి చేర్చండి.ప్రతి స్కూల్ బస్ లో అటెండర్ ఉండేలా చూసుకోండి.చిన్న పిల్లలకు ఎక్కడం రావడం లేదు బస్ కాబట్టి అటెండర్ లను పెట్టండి.బస్ నడిపేటప్పుడు ఫోన్ మాట్లాడకూడదు.మరి ముఖ్య సమాచారం ఉంటే బస్ పక్కన నిలిపి మాట్లాడండి.యాజమాన్యం బస్ లో డ్రైవర్ సీట్ వెనక డ్రైవర్ ఫోన్ నంబర్,పేరు ఉండేలా చూస్కోవాలి..యాజమాన్యం ప్రతి నెల బస్ ను గమనిస్తూ , పరీక్షిస్తూ ఉండాలి.అన్ని స్కూల్ యాజమాన్యాలు కలిసి డ్రైవర్ లకు ఉత్తమ డ్రైవర్ అవార్డు లు కూడా ఎదైనా ఫెస్టివల్ లేదా అకేషన్ ఇస్తూ ఉంటే ఇంకా ఉత్సాహంగా పనిచేస్తారు.యాజమాన్యం,డ్రైవర్ లు ఖచ్చితంగా నియమ నిబంధనలు పాటించాలి.

## ట్రావెల్స్ ద్వారా డ్రగ్స్ సరఫరా

శేరిలింగంపల్లి, 22 జూన్ ( నిజాం న్యూస్ ):- మాదాపూర్ కేంద్రంగా ట్రావెల్స్ ద్వారా డ్రగ్స్ దందా బెంగుళూరు నుండి కొనుగోలు చేసి ట్రావెల్స్ ద్వారా డ్రగ్స్ సరఫరా .సాయి చరణ్ నుండి డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న వ్యాపారవేత్తలు .మాలిక్, లోకేష్, సందీప్ రెడ్డి, రాహుల్, సుబ్రహ్మణ్యం అనే నలుగురు .వ్యాపారవేత్తలతో పాటు సాయిచరణ్ అరెస్ట్ . వారి నుంచి ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసున్నారు.గతంలోనూ సాయిచరణ్ ను డ్రగ్స్ కంట్రోల్ బ్యూరో అధికారులు పట్టుకున్నారు వీరిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న మాదాపూర్ పోలీస్లు.

## మాదాపూర్ లో బోర్డు తిప్పేసిన మరో సాఫ్ట్వేర్ కంపెనీ

శేరిలింగంపల్లి, 22 జూన్ ( నిజాం న్యూస్ ):- ఫ్యూచర్ టెక్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో కొత్తగూడలో ఐటి పరిశ్రమ ఏర్పాటు ఆరు నెలల శిక్షణ ఉద్యోగ కల్పన పేరుతో ఒక్క వ్యక్తి నుంచి లక్ష నుంచి రెండు లక్షలు వసూలు సుమారు 250 మంది నుంచి మూడు కోట్ల పైబడి వసూళ్లు బోర్డు తిప్పేయడంతో లబోదిపోమంటున్న బాధితులు మాదాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కొంత మంది అభ్యర్థులు కన్సల్టెన్సీ ,మరికొంత మంది కంపినీ ద్వారా నియామకం కల్లి ధనుస్ పై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన బాధితులు మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించిన బాధితులు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి.**




మహేశ్వరం, జూన్ 22 నిజం, న్యూస్ ప్రతినిధి:సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహేశ్వరం ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మొహబ్బత్ నగర్ లో ఉన్న భాష్యం స్కూల్లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారి మత్తులో పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. ఆన్లైన్ మోజులో పడి విద్యార్థులు తమ చదువులను నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన తెలిపారు. కష్టపడి చదివి పాఠశాల తో పాటు మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ చెడు వ్యసనాలపై విద్యార్థు లు ఇతరులకు అవగాహన కల్పించి డ్రగ్స్ నిర్మూలన పై ప్రచారం నిర్వహించాలని ఆయన సూచించారు. కష్టపడి చదువుకున్న వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ ఐ రవీందర్ భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ కు సన్మానం



గండిపేట్, జూన్ 22 (నిజం చెపుతాం): హైదరాబాద్ పార్లమెంటు సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ భారీ మెజార్టీతో గెలుపుకు కృషి చేసిన కార్వాన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ ఎంఐఎం నాయకులు బాక్సర్ విజయా ఆనంద్ సన్మానించి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ ను కలిసి పూలదండలతో సన్మానించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేసిన అభివృద్ధి ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ని ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వజ్జి, నసీరుద్దీన్, ఫరాన్, అమేర్ స్థానిక నాయకులు బి. శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే



గండిపేట్, జూన్ 22 (నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని బిజెపి పార్టీ నాయకుడు జెన్న సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 ఏండ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలు అనుకున్న స్థాయిలో అభివృద్ధి చేయడం లేదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో 88 సీట్లు సాధించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే.. సభ్యత్వం రద్దు చేస్తాం

**- చర్ల డీలర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక**



చర్ల జూన్ 22 (నిజం న్యూస్)చర్ల మండల కేంద్రం లోని రైతు వేదిక లో పురుగు మందులు, విత్తనాలు, ఎరువులు డీలర్స్ ఫర్టిలైజర్ అసోసియేషన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం లో ముందుగా అసోసియేషన్ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బోర. అప్పారావు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యదర్శి గా నవీన్, ట్రెజరర్ గా తాడి.భరత్ రెడ్డి, సలహాదారులుగా ,ఎడారి గణపతి,ఆర్ కే (రామకృష్ణ ), భద్రం లను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం అధ్యక్షులు బోర. అప్పారావు మాట్లాడుతూ సభ్యులు అందరూ కలిసి కట్టుగా ఉండాలని, ఏ ఒక్క షాప్ లో కూడా నకిలీ విత్తనాలు అమ్మకాలు జరుపవద్దని,అలాంటి వారిని సభ్యులు అందరూ వ్యతిరేకించాలని ఎవరైనా దొంగచాటుగా నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వేంటనే సభ్యత్వం రద్దు చేసి,చట్ట పరమైన చర్యలు జరిపే విధంగా అధికారులకు సహకరిస్తామని తెలియజేశారు.ఈ సమావేశం లో చర్ల మండల ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ మరియు విత్తనాలు షాప్ యజమానులు అందరూ పాల్గొన్నారు.

## ఎన్నికైన హ్యూమన్ రైట్స్ సభ్యులకు ఐడ్ కార్డ్, జాయినింగ్ లెటర్స్ అంధజేత



తంగళ్లపల్లి, జూన్ 22, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలో గల మార్కొండయ టెంపుల్ నందు నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ సభ్యులుగా ఎన్నికైన వారికి ఐడ్ కార్డ్, జాయినింగ్ లెటర్స్ అందించే కార్యక్రమంలో భాగంగా హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ హమీద్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులకు తంగళ్ళపల్లి మండల ఎంపీపీ పడిగల మానస రాజు చేతుల మీదుగా ఐడి కార్డ్స్, జాయినింగ్ లెటర్స్ లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తంగళ్ళపల్లి మండల ఎంపీపీ పడిగల మానస రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోనీ, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, కాంగ్రెస్ అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు చుక్క శేఖర్ గుండె వైద్య నిపుణులు సిరిసిల్ల డాక్టర్ సుర సుర రాధాకృష్ణ, మాజీ ఉప సర్పంచ్ పెద్దూరు తిరుపతి, జాగృతి అధ్యక్షుడు కందుకూరు రామా గౌడ్, జాను జాగో రాష్ట్ర కమిటీ సభ్యుడు మెహరాజ్ దారుల్ ఖాయర్ ఇన్చార్జి ఇంకేసర్ బాబా, కమిటీ సభ్యులు మహమ్మద్ హనీఫ్, ఇబ్రహీం, బూర యాదగిరి, తాటికొండ చందు, రాగుల ప్రశాంత్, జిల్లా నవీన్, షాహేదా బెగం, భాగ్యమ్మ, నస్రిన్ బేగం, కైరం కొండ బాలు, చిట్యాల ప్రకాష్, ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**– పట్టణ కాంగ్రెస్ పార్టీ, వేములవాడ**



వేములవాడ, జూన్ 21,(నిజం చెపుతాం) వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ చౌక్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం. రూ.2 లక్షల వరకు వ్యవసాయ రుణాల మాఫీకి మంత్రివర్గం ఆమోదం. డిసెంబర్ 12, 2018 నుంచి డిసెంబర్ 9, 2023 లోపు తీసుకున్న తీసుకున్నారని వారు అన్నారు. రుణాలకు వర్తింపు. 48 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్ల రుణమాఫీకి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వారన్నారు.ఆగస్టు 15, 2024లోపు రుణమాఫీ పూర్తిచేసేందుకు కసరత్తు. మే 6, 2022 నాటి వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రుణమాఫీ హామీ ఇచ్చిన నిలబెట్టుకున్నటువంటి గొప్ప వ్యక్తి రేవంత్ రెడ్డిని వారన్నారు.10 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత కరెంటు పైన సంతకం పెట్టి ఉచిత కరెంటు ఇచ్చినటువంటి గొప్ప వ్యక్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం ఎంతో సంతోషదాయకమని వారన్నారు రైతు సంక్షేమం కోరుకునే పార్టీ. రైతు బాగు కోరుకునే పార్టీ.. రైతు బాగు కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రానున్న రోజుల్లో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని వారన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ వేములవాడ రైతుల పక్షాన ప్రజల పక్షాన ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి,మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, నాయకులు చిలుక రమేష్ కూరగాయల కొమరయ్య కనికరపు రాకేష్ పులి రాంబాబు గౌడ్, అన్నారం శ్రీనివాస్, గూడూరి మధు,ముప్పిడి శ్రీనివాస్, వంగల శ్రీనివాస్,నాగుల రాము, పుల్కం రాజు, తోట లహరి, ముప్పిడి శ్రీధర్, వస్త్రాది కృష్ణ నాగుల మహేష్, కోయినేని బాలయ్య, తోటరాజు బైరి సతీష్, నామాల పోశెట్టి, అరుణ్ తేజ చారి,దాడి మల్లేశం, కొక్కుల రాజు, వరిచె మల్లేశం, కతాడి రాజేశం, అంబాటి చందు, ఎర్ర శ్రావణ్, మండే రాజు సాబీర్, ఇబ్రహీం దూలం భూమేష్,మర్రిపల్లి రాజు,చిట్టి, లత మహదేవుని అంజయ్య,తదితరులు ఉన్నారు.

## ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**– పర్మిట్ దాటిన ప్రైవేటు స్కూళ్ల వాహనాలపై నిఘా పెట్టాలి**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 22(నిజం న్యూస్ ) నర్సంపేట ఆర్డిఓ ఆఫీసులో ఏవో గారికి, (అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య) ఏ ఐ ఎఫ్ డీ ఎస్ ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.అనంతరం ఏ ఐ ఎఫ్ డీ ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్, డివిజన్ కార్యదర్శి మార్తా నాగరాజ్ ,ప్రజా సంఘం నాయకుడు కొత్తకొండ రాజమౌళి, మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో విపరీతంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ ,అమ్ముతున్నారని వాటిపై అధికారులు నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు , విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందిగా అమలు చేసి ప్రైవేటు స్కూళ్లలో నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు 25% ఉచిత విద్యను అందించాలని అన్నారు ,ప్రైవేటు విద్యాసంస్థల వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలని పర్మిట్ దాటిన వాహనాలను సీజ్ చేయాలని,ఫిట్నెస్ లేని డ్రైవర్లను తొలగించి అనుభవిజ్ఞులైన డ్రైవర్లను కేటాయించాలి అన్నారు, కాలం చెల్లిన వాహనాల ను నిలిపివేయాలి , ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి సరైన స్కూల్ భవనాలు సకాలంలో పాఠ్య పుస్తకాలు , విద్యార్థులకు అందించాలి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి రెగ్యులర్ ఎంఈఓ లను నియమించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్ళపల్లి రాకేష్ కొత్తకొండ అజిత్ సాంబారి అజయ్ పాల్గొన్నారు.

# ఉపాధి లేక ఇంకా ఎంత మంది పవర్లూమ్ కార్మికులు ఆత్మ హత్యలు చేసుకోవాలి

- **కుడిక్యాల నాగరాజు చేసుకున్నది ఆత్మహత్య కాదు ప్రభుత్వం చేసిన హత్యే:**
- **పవర్లూమ్ కార్మికుల గోస ప్రభుత్వానికి పట్టదా:**
- **ఆత్మహత్య చేసుకున్న నాగరాజు కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల ఎక్సిగ్రేషియా అందించాలి:**
- **ప్రభుత్వం వెంటనే వస్త్ర పరిశ్రమ సమస్యలు పరిష్కరించి కార్మికులకు ఉపాధి కల్పించాలి , ఆత్మహత్యలను నివారించాలి:**
- **సిఐటియు తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూశం రమేష్:**





రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్22, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల బివైనగర్ లోని కామ్రేడ్ అమృతలాల్ శుక్లా కార్మిక భవన్ సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో పవర్లుమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూశం రమేష్, జిల్లా అధ్యక్షుడు కోడం రమణ మాట్లాడుతూ, సంక్షోభం వలన ఉపాధి లేక పోవడంతో ఒక వైపు చేసిన అప్పులు కట్టలేక, మరో వైపు కుటుంబాన్ని పోషించుకో లేక ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మైన మనోవేదనకు, మనస్థాపానికి గురి అయ్యి సిరిసిల్ల పట్టణం రాజీవ్ నగర్ కు చెందిన కుడిక్యాల నాగరాజు అనే నేత కార్మికుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగిందని, నాగరాజు చనిపోవడానికి కారణం ప్రభుత్వం ఉపాధి కల్పించలేక పోవడమేనని కుటుంబ పెద్దను కోల్పోయిన నాగరాజు కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల ఎక్స్రేషియా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పవర్లూమ్ వర్కర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నటు వంటి నాగరాజుకు గత ఆరు మాసాల నుంచి ఉపాధి లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో పిల్లలకు పుస్తకాలు కూడా కోనెందుకు డబ్బులు లేక మానసిక వేదనతో ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమైన విషయమని, కార్మికులకు ఉపాధి కల్పించవలసినటువంటి ప్రభుత్వం బతుకమ్మ చీరల ఆర్డర్లు బంద్ చేసి ఉన్న ఉపాధి తీసేసి కార్మికులకు పని లేకుండా చేసి కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి ప్రభుత్వం తీసుకు వచ్చిందనన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ పై కక్ష సాధింపు చర్యలలో భాగంగా తీసుకుంటున్న నిర్ణయాల వలన వస్త్ర పరిశ్రమ సంక్షోభంలోకి నెట్టవేయబడి గత ఆరు మాసాలలో 8 మంది కార్మికులు ఆత్మహత్యలకు గురి కావడం జరిగిందని, అయినా కూడా ప్రభుత్వంలో చలనం రావడంలేదని పవర్లూమ్ కార్మికులు చేసుకుంటున్నవి ఆత్మహత్యలు కావని ఇవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని అన్నారు. ఇంతటి దారుణమైన పరిస్థితి సిరిసిల్లలో కొనసాగుతుంటే సిరిసిల్ల ఎమ్మెల్యే అయినటు వంటి కేటీఆర్ ప్రతిపక్ష నేతగా ఉండి కూడా ఎందుకు ప్రభుత్వాన్ని నిలదీస్తలేరని కేటీఆర్ కి బాధ్యత లేదా అని ప్రశ్నించారు. అధికార పక్షం, ప్రతిపక్షాల రాజకీయాల మధ్య ఇంకెంతమంది పవర్లూమ్ కార్మికులను బలి తీసుకుంటారని మండి పడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైనా రాజకీయ కక్షసాధింపు ధోరణి విడనాడి ఆత్మహత్యల నివారణ చర్యలు తీసుకోవాలని కార్మికులకు ఉపాధి కల్పించేందుకు 10 కోట్ల మీటర్ల ప్రభుత్వ వస్త్రాన్ని సిరిసిల్లలో ఉత్పత్తి చేయించాలని, కార్మికులకు రావాల్సిన 10 శాతం యారన్ సబ్సిడీ డబ్బులు వెంటనే అందించాలని, పవర్లూమ్ పరిశ్రమకు గుండెకాయ వంటి విద్యుత్ సమస్య పరిష్కరించి ఉచిత విద్యుత్ అందించాలని అన్నారు. ఈ సమావేశంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నక్క దేవదాస్ , బెజుగం సురేష్, సందుపట్ల పొచమల్లు, వేముల మనోహర్, మామిడాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ సంగీత దినోత్సవం





నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 22 (నిజం చెపుతాం) సర్వ రోగ నివారణకు మూలం సంగీతమని చదువుతోపాటు భారతీయ సంప్రాదాయ సంగీత కళలను తమపిల్లలకు నేర్పించె బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని రాష్ట్ర బిజెపి నాయకుడు నాగురావ్ నామజీ అన్నారు. శుక్రవారం ఎస్పి బాలు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో బాలకేంద్రంలో ప్రపంచ సంగీత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు వినాయక నటరాజ సరస్వతి మాత చిత్రపటాలతోపాటు సంగీత వాయి ధ్యలకు పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గీత హాస్పిటల్ డాక్టర్ గీత ఆధ్వర్యంలో కళాకారులకు శాలువ జ్ఞాపికలతో సత్కరించి చిన్నారుల చె కేక్ కట్ చేయించారు. అనంతరం నోట్ బుక్స్ పండ్లు పంపిణి చేశారు. ఇకార్యక్రమంలో స్త్రీ వైద్య నిపుణులు గీత జనరల్ ఫిజీషియన్ డాక్టర్ గందె కార్తీక్, బాల కేంద్రం సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి, బాలకేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## పురపాలక సంఘ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 22 (నిజం చెపుతాం) ప్రజా పాలన ద్వారా వచ్చే దరఖాస్తులను వెంటనే అప్లోడ్ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్ అన్నారు. శుక్రవారం నారాయణపేట మున్సిపల్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను కంప్యూటర్ లో ఎలా అప్ లోడ్ చేస్తున్నారో ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రతిరోజు వచ్చిన దరఖాస్తులను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేసి అప్లోడ్ చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కొనసాగుతున్న షీ టాయిలెట్ బ్లాక్ , మీటింగ్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయించాలని మున్సిపల్ కమిషనర్ సునీత కు సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిఓ కిరణ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ భగయత్ లో శృతి మించితున్న పోకిరిల ఆగడాలు

**– రాత్రి వేళ బాగాయత్ కు వచ్చే జంటలను బెదిరిస్తున్న పోకిరిలు,ఎస్సై శంకర్ పై వేటు,**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 22,( నిజం న్యూస్) ఉప్పల్ భగయత్ లో పోకిరిలు ఆగడాలు మితిమీరి పోతున్నాయి, బ్లాక్మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తున్న నిందితులు, ఒక జంట నుండి మూడు లక్షలు డిమాండ్ చేసిన నిందితులు, పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు పోకిరిలతో చేతులు కలిపిన ఎస్సై కంప్రమైస్ కావాలని ఫిర్యాదుదారులకు పోకిరిలను సూచించిన ఎస్సై ఉన్నతధికారుల దృష్టికి తీసుకువెళ్లిన బాధితులు నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సై ను డీసీపీ ఆఫీస్ కు అటాచ్ చేసిన ఉన్నతధికారులు. నిందితుల్లో ఫీర్జాదిగూడ కార్పొరేటర్ సోదరుడు అమర్ 3లక్షలు డిమాండ్,

## నీట్ పరీక్ష పేపర్ లీక్ సమస్య పరిష్కారానికై భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (బిఆర్ఎస్వి) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం





నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 22(నిజం న్యూస్ )నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం నీట్ పరీక్ష పేపర్ లీక్ సమస్య పరిష్కారానికై భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (బిఆర్ఎస్వి) నర్సంపేట పట్టణ అధ్యక్షులు లిదేవోజు హేమంత్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని అమరవీర స్తూపం దగ్గర నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి నర్సంపేట నియోజకవర్గ నాయకులు సదిరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ...విద్యార్థుల భవిష్యత్తుపై కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కేంద్ర మంత్రులు గా ఉన్న కిషన్ రెడ్డి , బండి సంజయ్ లు నీట్ పరీక్ష అవకతవకలపై ఎందుకు స్పందించలేదు..గవర్నర్ చొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కరించాలి.వెంటనే నీట్ పరీక్ష ను రద్దు చేయాలి..దీనిపై వెంటనే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ స్పందించక పోతే రాబోయే రోజులలో బి.ఆర్.ఎస్.వి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతాం..అని వారు అన్నారు ,కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాలేజీల సంఖ్యను సీట్లను పెంచటం వల్లనా సీట్స్ పెరిగినాయి అని అలాగే ఉత్తరప్రదేశ్ జనాభా 23 కోట్లు ,నీట్ లో 1455 సీట్స్ నేషనల్ పూలోకి వస్తున్నాయ్ 3.8 కోట్ల జనాభా ఉన్న తెలంగాణ 8340 సీట్లతో 1251 సీట్లు నష్టం జరుగుతుంది అందుకే నీట్ రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం తెలంగాణాలో దాదాపు 75వేల మంది నీట్ పరీక్షా రాసినవారిగురించి సీఎం రేవంత్ రెడ్డి గారు ఆలోచించటం లేదు.నేషనల్ పూల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం వైదొలగాలని డిమాండ్ చేస్తున్నాం అని వారు అన్నారు.నీట్ వలన ఎక్కువ జనాభా ఉన్న రాష్ట్రాలకే లాభం ఉన్నది ,తక్కువ జనాభా ఉన్న తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిన సీఎం గారు స్పందించకపోవటం వల్ల నష్టం జరుగుతుంది.తక్షణమే క్యాబినెట్ సమావేశం నిర్వహించి నీట్ నుంచి విత్ డ్రా కావాలని డిమాండ్ చేస్తున్నాం.గవర్నర్ గారు జోక్యం చేసుకొని రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు నల్ల రవీందర్,మురహరి రాకేష్ ,విష్ణువర్ధన్, ఎర్ర శ్రీశాంత్,బబ్లూ,అజయ్, పట్టణ మైనారిటీ కోశాధికారి ఎండి.బోలె మియా,శంకర్,తరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## తిప్పాపురం రెడ్డి సంఘం అధ్యక్షునిగా ఆలూరు విద్యాసాగర్ రెడ్డి

**– సన్మానించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



వేములవాడ, జూన్ 21,(నిజం చెపుతాం)తిప్పాపురం పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తిప్పాపురం రెడ్డి సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆలూరు విద్యాసాగర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయంగా విద్యాసాగర్ రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే ఆలూరు విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను తిప్పాపురం రెడ్డి సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న రెడ్డి సోదరులందరికీ రుణపడి ఉంటానని పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. రెడ్డి సంఘ అభివృద్ధికి కృషి చేయడానికి అన్నివేళలా ముందుంటానని అన్నారు. వీరి వెంట సంఘ సభ్యులు, పెద్దలు ఉన్నారు.

## కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో ఘనంగా ప్రాపిషియస్ డే వేడుకలు





వేములవాడ, జూన్ 21,(నిజం చెపుతాం) వేములవాడలో కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో ఘనముగా ప్రాపిషియస్ డే వేడుకలు నిర్వహించారు నూతనముగా వచ్చిన విద్యార్థుల కు అహ్వానం పలుకుతు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థుల ను స్కూల్ కి ఆహ్వానించారు గత సంవత్సరము ఐఐటీ లో ప్రతిభ సాధించిన విద్యార్థుల కు కరస్పాండంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసుపియా చేతుల మీదులగ మెడల్స్ అందించారు ఈ కార్యక్రమం లో విద్యార్థులు తమ అట పాట లతో అందర్నీ అలరించారు ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, కరస్పాండంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసు పియ పాల్గొన్నారు.

## విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

**– ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలి :**

**– పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, ఐపిఎస్,**



రామగుండం జూన్ 22, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి రామగుండం పోలీస్ కమిషనరేట్ గోదావరిఖని చౌరస్తాను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, (ఐజి)అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజుతో కలిసి సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది మరియు లాండ్ ఆర్డర్ పోలీసు వారికి ప్రజలతో మమేకమై పని చేయాలని,విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఫుట్ పెట్రోలింగ్ ను చేయాలని సూచించారు.రోజు ప్రజల మధ్య తిరుగుతూ ..వారి సమస్యలు తెలుసుకుంటూ, వారితో మమేకం కావాలని సూచించారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ సమయంలో రద్దీ ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు, అనుమానితులను గుర్తించి విచారించాలని సూచించారు.

## ఏకశిలా కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలి

**- ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో పుస్తకాల అమ్ముతున్న గదిలో ధర్నా నిర్వహించిన నాయకులు.**
**- అక్రమంగా పుస్తకాలు అమ్మడమే కాకుండా ,తినే ప్లేట్లను సైతం అమ్ముతుంటే డీఈవో చూసి చూడనట్టు, కళ్ళు ఉండి కబోది లాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.**
**- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ డిమాండ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 22,( నిజం న్యూస్) మహబూబాబాద్ పట్టణంలోని ఏకశిలా పాఠశాలలో స్టోర్ రూమ్ లో పుస్తకాలు,నోట్ బుక్స్,టైబెల్ట్,ప్లేట్స్,గ్లాస్,పెన్సిల్,కవర్ షీట్స్ తో సహా దందా చేస్తున్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వెళ్లి ఇదేంటి అని ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్న ఏకశిలా యాజమాన్యం.జిల్లా విద్యాశాఖ అధికారి నిన్ననే పాఠశాలలో పుస్తకాలు అమ్మితే జీవో నెంబర్ 1 ప్రకారం చర్యలు తీసుకుంటామని పేపర్ స్టేట్మెంట్ జారీ చేశారు ు కానీ ఆచరణలో ప్రైవేట్ స్కూల్ కి వత్తాసు పలుకుతున్నారు.ఫోన్ చేస్తే నేను రాలేను, నేను ఏమి చేయలేని అంటూ జవాబు ఇవ్వడం వెనుక డి ఈ ఓ రామారావు ఆంతర్యం ఏమిటి.డి ఈ ఓ రామారావు కి ప్రభుత్వం జీతం ఇస్తుందా ? - లేక ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం జీతం ఇస్తుందాతేల్చాలి.డిఇఓ.ఎంఈఓ లను తక్షణమే సస్పెండ్ చేయాలి - లేకపోతే జిల్లా వ్యాప్తంగా శవ యాత్రలు చేస్తాం.జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని డి ఈ ఓ, ఎం ఈ ఓ లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

## నింగికేగిన ఉద్యమకెరటం

**- గోపగాని వెంకన్నకు తెలంగాణ ఉద్యమ నివాళి**



బయ్యారం:జూన్.22.(నిజం చెపుతాం),తెలంగాణ ఉద్యమకారుడు గోపగాని వెంకన్న (60) ఆనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. పిడిఎస్యూ కార్యకర్తగా, ఆ తర్వాత ఎమ్మెల్ పార్టీ కార్యకర్తగాఉద్యమ జీవితాన్ని ప్రారంభించి టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి ఆపార్టీలో క్రియాశీల కార్యకర్తగా జీవితాన్ని కొనసాగించాడు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో బయ్యారం జేఏసీలో వెంకన్న టిఆర్ఎస్ నుంచి కమిటీ సభ్యుడిగా ఉద్యమాన్ని ఉధృతంగా కొనసాగించారు. ఉద్యమంలో వెంకన్న క్రియాశీల పాత్రను పోషించాడు. ఉద్యమ సమయంలో అనేక సార్లు పోలీస్ స్టేషన్లో అనేక రాత్రులు సహచరుల తో కలిసి నిర్బంధంలో గడిపారు. రాష్ట్రస్థాయిలో పొలిటికల్ జేఏసీ, విద్యార్థి జేఏసీలు ఏ ఉద్యమ పిలుపునిచ్చినా ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసిన దాంట్లో వెంకన్నవుండేవాడు.లెక్కలేనన్ని సార్లు అరెస్టులు, స్టేషన్లో నిర్బంధాలు,బైండోవర్ కేసులలో గోపగాని వెంకన్న వున్నాడు. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చేవరకు బయ్యారం మండలంలో ఆ పార్టీలో మొదటి శ్రేణి నాయకుడిగా కొనసాగాడు. అధికారం వచ్చిన తర్వాత అనేక మంది ఉద్యమ కారులలాగే ఆయనకూడా క్రియాశీల రాజకీయాలకు దూరంగా నెట్టివేయబడి వ్యక్తిగత జీవితానికి పరిమితమయ్యాడు. ఆయన అర్ధాంతరంగా అనారోగ్యంతో మరణించడం బాధాకరం. ఐదు సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కలిసి ప్రయాణించిన ,రాష్ట్ర సాధన ఉద్యమంలో తనదైన పాత్రను పోషించాడు. మృధుస్వభావి, మంచి తనానికి మారు పేరు అయిన,మృతుడు గోపగాని వెంకన్నకు పలువురు రాజకీయనాయకులు సంతాపాన్ని ,సంఘీభావం వ్యక్తం చేశారు.

## అప్పు ఎగ్గొట్టి పోయాడని ఆందోళనతో బాధితులు ఆసుపత్రి పాలు



బయ్యారం:జూన్.22.(నిజం చెపుతాం )బయ్యారం మండల కేంద్రంలో రైతులను కూలీలను ఉద్యోగస్తులను నమ్మించి అప్పులు తీసుకొని కొన్ని కోట్ల రూపాయలతో ఉడాయించిన కైరం కొండ గణేష్,ఊరి విడిచి పారిపోయిన నాటి నుంచి మానసిక ఆందోళనతో, బాదితులు ఆసుపత్రి పాలయ్యారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బిల్లకంటి వెంకన్న తన కూలి పనులు చేసుకుంటూ పిల్లల అవసరాల కోసం దాచిపెట్టిన 1,50,000 రూపాయలు కైరంకొండ గణేష్ కు అప్పుగా ఇవ్వడంతో అతను ఉడాయించిన నాటి నుంచి ఆందోళనకు గురై , ఆరోగ్యం క్షీణించి బిపి షుగర్ లెవల్స్ బాగా పెరిగి అపస్మారక స్థితిలో కి వెళ్లడంతో స్థానికులు వైద్యం కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.అదే విధంగా గుర్రం రామయ్య అనే రైతు కుమారుడు ఇతర బంధువుల వద్ద సుమారుగా 15 లక్షల రూపాయలు దాచుకున్న నగదును కైరం కొండ గణేష్ కు అప్పుగా ఇవ్వడంతో అతను ఊరు విడిచి ఊడాయించడంతో గత వారం రోజులు గా ఆరోగ్య క్షీణించి ఆసుపత్రి పాలయ్యాడు.ఇలా పేద వారు కైరంకొండ గణేష్ ఉచ్చులో పడి విల -విల లాడూతూ పలువురు మానసిక క్షోభకు గురి అవుతున్నారు.మనం ఇచ్చిన డబ్బులు తిరిగి వస్తాయా...రావా అని అప్పు ఇచ్చిన బాదితులు చర్చించుకుంటున్నారు.మనోవేదనకు గురౌతున్నారు.గణేష్ సుమారుగా పది నుండి పదిహేను కోట్ల రూపాయలు అప్పు చేసి ఊరి నుండి పారిపోయాడు.

## యోగ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి- యోగ గురువు సరిత



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 22(నిజం న్యూస్ ) నర్సంపేట ద్వారకాపేట రోడ్ లో ఉన్న న్యూ బిట్స్ క్యాంపస్ లో ఓం సాయి రామ్ యోగ హెల్త్ సెంటర్ వారు నిర్వహిస్తున్న యోగ తరగతులను మహిళలు, గృహిణిలు, మహిళల ఉద్యోగస్థులు, విద్యార్థినిలు ఉపయోగించుకోవాలని యోగ గురువు సరిత పేర్కొన్నారు. యోగ రోజు నేర్చుకున్నట్లు అయితే వివిధ ఆరోగ్య సమస్యల తో బాధపడుతున్న వారికి నయం అవుతుంది అని వారు అన్నారు. యోగ తో పాటు వెయిట్ లాస్, కార్డియో, అరబిక్ వార్మ్ అప్స్, ప్రాణాయామ, మెడిటేషన్ తరగతులను నిర్వహిస్తున్నాము అని ఆమె పేర్కొన్నారు. ఈ తరగతులను ఉదయం 5 నుండి 7 గంటల వరకు సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు నిర్వహిస్తున్నాము అని వారు అన్నారు. లిమిటెడ్ సీట్లు మాత్రమే ఉన్నాయి అని 6281489315 ఈ నెంబర్ కి ఫోన్ చేసి బుక్ చేసుకున్న వారికి రాయితీ వర్తిస్తుంది అని వారు పేర్కొన్నారు.

## గిరిజన విశ్వవిద్యాలయ స్థలం చుట్టూ సరిహద్దు స్థంభాలు ఏర్పాటు చేయాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ఏటూరునాగారం(ములుగు)జూన్22 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:గిరిజన విశ్వవిద్యాలయ స్థలం చుట్టూ సరిహద్దు స్థంభాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. రెవిన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ములుగు జిల్లా కేంద్రం లోని గట్టమ్మ దేవాలయం ఎదురు గిరిజన విశ్వవిద్యాలయానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటీ కోసం మొత్తం 337 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని, సంబంధిత స్థలాన్ని రెవెన్యూ అధికారులు ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు బదలాయింపు చేయడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం యూనివర్సిటీ ఏర్పాటులో భాగంగా తాత్కాలిక తరగతుల నిర్వహణ ములుగు మండలం లోని ట్రైబల్ యూత్ ట్రైనింగ్ సెంటర్ జకారం లో తరగతులు ప్రారంభం ఔతున్నాయని తెలిపారు. 337 ఎకరాల స్థలాన్నిఎవరుఅక్రమించకుండా చుట్టూ సరిహద్దు స్థంభాలు ఏర్పాటు చేయాలని స్థలాన్ని ఎవరు ఆక్రమించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, ఆర్డీఓ కే. సత్యా పాల్ రెడ్డి, తహసిల్దార్ విజయ భాస్కర్, ఆర్ ఐ విజేందర్, సర్వేయర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ వారసత్వ సంపద రామప్ప దేవాలయం అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ఏటూరునాగారం(ములుగు) జూన్22 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రసాద్ స్కీం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని 10 ఎకరాలలో ఇంటర్ప్రిటేషన్ సెంటర్ పర్యాటకులు మౌలిక సదుపాయాల కల్పన.ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో దివాకర టి.ఎస్. పురావస్తు శాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ప్రసాద్ స్కీం లో బాగంగా జరుగుతున్నా అభివృద్ధి పనుల వివరాల గూర్చి పురావస్తు శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రసాద్ స్కీం లో బాగంగా 10 ఎకర స్థల విస్తీర్ణం లో 61.99 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం జరుగుతున్నా ఇంటర్ప్రిటేషన్ సెంటర్ పనులను వేగవంతం చేయాలని రామప్ప దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని , రామప్ప కు వచ్చే పర్యాటకులు స్టాల్స్, ఫుడ్ కోర్ట్స్, పార్క్, ఆడిటోరియం, టాయిలెట్స్, బ్యాటరీ వెహికిల్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు.ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన అనంతరం యునెస్కో నియమ నిబంధనల ప్రకారం రామప్ప దేవాలయం పరిసరాలలో ఉన్న శివాలయం , గొల్లగుడి దేవాలయాలు రామప్ప దేవాలయం ఒకే ప్రాంగణం లో ఉండాలని వాటికి సంబంధించిన స్థల సర్వేలు నిర్వహించాలని పురావస్తు శాఖ అధికారులు కలెక్టర్ ను కోరారు. శివాలయం , గొల్లగూడి పరిసర ప్రాంతాలను త్వరలోనే కలెక్టర్ పర్శిలించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశం లో కేంద్ర పురావస్తు శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ రోహిణి పాండే అంబేద్కర్ , జిల్లా పురావస్తు శాఖ అధికారి యం.మల్లేష్ , పురావస్తు శాఖ సర్వేయర్ ప్రశాంత్ , ఏ ఈ విజయ్ , క్షేత్ర ఫౌండేషన్ సూర్యనారాయణ మూర్తి, కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**
**- గ్రామాలలో ఉండే సమస్యలు, వనరులు, జీవనోపాధిల పై అధికారులు నివేదిక సిద్ధం చేయాలి.**



ఏటూరునాగారం(ములుగు)జూన్22 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:గ్రామాలలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టాలని గ్రామాలలో స్థానికంగా ఉండే సమస్యలు వనరులు జీవనోపాధిలపై నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. తన చాంబర్ నుండి జిల్లా అధికారులతో గూగుల్ మిట్ ( వీడియో కాన్ఫరెన్స్) నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న (9) మండలాల్లోని ప్రతి గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలపై వనరులపై జీవన ఉపాధి పై నివేదికలు సిద్ధం చేయాలనీ అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి, గ్రామస్థాయి అన్ని శాఖల అధికారులతో ప్రత్యక్ష సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ఈ సమావేశాల ద్వారా స్థానిక గ్రామాలలో ఉన్న ప్రధాన సమస్యలు, గ్రామీణ ప్రాంత వనరులు, వారి జీవన ఉపాధి, గ్రామస్తుల ప్రధాన అవసరాలు, విద్య ఆరోగ్యం పౌష్టిక ఆహారం స్కిల్ డెవలప్మెంట్ వ్యవసాయం హార్టికల్చర్ పశుపోషణ మత్స్య సంపద వంటి అన్ని రంగాల వివరాలు నివేదికలో పొందుపరిచి తమకు సమర్పించాలని సూచించారు.అధికారులు సమర్పించిన నివేదికలను డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని అవసరమైన సమయంలో ఉన్నత అధికారులు, ప్రముఖ స్వచ్ఛంద సంస్థలు, సిఎస్ఆర్ ఫండ్ వంటి అవసరాలలో పి పి టి ద్వారా ములుగు జిల్లాలోని గ్రామాల వారి పరిస్థితిలను సులభంగా వారికి అర్థమయ్యే రీతిలో వివరించి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామాలలోని ప్రజలకు సులువైన పద్ధతిలో జిల్లా యంత్రాంగం ఏ విధంగా మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుంది, స్థానిక యువతకు ఎలాంటి నైపుణ్యాలు నేర్పించాల్సి ఉంటుంది, మహిళలకు ఎలాంటి కుటీర పరిశ్రమలు నెలకొల్పాలసి ఉంటుంది అనే తదితర అంశాలు ఈ నివేదిక ద్వారా తెలుసుకునే ఆవశ్యకత ఉంటుందని తెలిపారు.ఈ గూగుల్ మిట్ (వీడియో కాన్ఫరెన్స్) లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ , డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, డి ఎం హెచ్ ఓ అప్పయ్య, డి డబ్ల్యు ఓ స్వర్ణలత లెనిన, డీఈవో పాణిని, డి సి ఓ సర్దార్ సింగ్, మత్స్య శాఖ అధికారి శ్రీపతి, డి ఎ ఓ విజయ చంద్ర, ఎస్సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు పెద్ద చెరువును డిజిటల్ సర్వే చేయాలి



**- పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్ పనులను ప్రారంభించాలి.**
**- చెరువు భూములు కాపాడాలి.**
**- ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం మాలోత్ సురేష్**

తొర్రూరు జూన్ 22(నిజం న్యూస్)తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి నిజాం కాలం నాటి పెద్ద చెరువును కాపాడాలని ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం (సి వై ఎస్ ఎస్), ఏఐఎస్ఎఫ్ఎస్ నాయకులు మాలోతు సురేష్ బాబు, అరుణ్ కుమార్ లు కోరారు. డివిజన్ కేంద్రంగా ఏర్పడినటువంటి తొర్రూరు ప్రాంతం దినదినంగా జనాభా పెరుగుతున్న కొద్ది చెరువు భూమి మీద కన్నేసి చెరువులో ఇండ్లను నిర్మించుకున్నారని, కొంతమంది నాయకులు మున్సిపాలిటీ పాలక వర్గంలో రెండో పెద్ద లీడర్, కొంతమంది దళారులు చెరువు భూములను అమ్ముకొని కొనుక్కున్న వారు ఇండ్లు నిర్మించుకున్నారని అన్నారు. తక్షణమే ఎమ్మెల్యే గారు స్పందించి చెరువు భూములను కాపాడాలని వారి డిమాండ్ చేశారు.తొర్రూరు పెద్ద చెరువును డిజిటల్ సర్వే చేయించి చెరువు భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని వారు కోరారు. తక్షణమే ఎన్నికల హామీలు ఇచ్చిన తురూరు పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మారుస్తానన్న మాటను ఎమ్మెల్యే గారు పనులు ప్రారంభించాలని అన్నారు. దురద పెద్ద చెరువును సుందరీకరణ చేసే విద్యార్థులకు పిల్లలకు వృద్ధులకు ఉపయోగపడే విధంగా మార్చాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అఖిల్ ,బాలాజీ ,సందీప్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క చొరవతో రైతుల కళ నెరవేరింది

**- రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు**



మంగపేట,జూన్ 22(నిజం న్యూస్)ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామంలో మంత్రి సీతక్క చొరవతో మంజూరు అయిన మొరుం రోడ్డు, శనివారం రోజున పనులను మండల అధ్యక్షుడు మైలా జయరాంరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు శానం నిర్మల కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశానికి వెన్నుముక రైతులు రైతులు పొలల్లోకి వెళ్లేదారి గుంతల మయంగా ఉండడంతో ఈ పదిసంవత్సరాల నుండి చాలా ఇబ్బందులు పడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మంత్రి సీతక్కకు తిమ్మంపేట గ్రామ రైతుల సమస్య గురించి చెప్పగానే వెంటనే స్పందించి రోడ్డు మంజూరు చేయించడం జరిగింది .గ్రామ రైతులు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మైలా జయరాం రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ సినియర్ నాయకులు వెంకట్ రెడ్డీ, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధీగొండ కాంతారావు, మండల మహిళా అధ్యక్షురాలు శానం నిర్మల, తిమ్మంపేట గ్రామ అధ్యక్షులు చిన్న పల్లి రాంబాబు, గ్రామ ప్రధాన కార్యదర్శి బోడ బౌద్రయ్య, మైప లాలయ్య,బోడ రామచంద్రం, శానం నవీన్, శానం సత్యం, ఆక సతీష్, పూజారి మోహన్ రావు, ఆక వెంకట్రరావు, దంతనపల్లి రవి,అల్లె నందమయ్య,దంతనపల్లి పురుషోత్తం, ఆకిరెడ్డి నరేందర్, ఆకి రెడ్డి లక్ష్మి నరసయ్య,బొల్ల గొడ్డు సందీప్,దంతనపల్లి భద్రయ్య, బోడ జయరాజు, ఏల్పి కిరణ్, రైతులు పాల్గొన్నారు.

## మృతిరాలు సైదమ్మ కుటుంబం కు కాంగ్రెస్ పార్టీ పరామర్శ



చెన్నరావుపేట్ రిపోర్టర్ జూన్ 22(నిజం న్యూస్ )కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకుమృతురాలు జల్లి గ్రామ మొహమ్మద్ సైదమ్మ కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జల్లి గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాదావత్ బాలు అంబాల శీను మంద బిక్షపతి రజనీకర్ రెడ్డి ప్రభాకర్ శ్రీను వంగపండ్ల చిన్నరాజు ఆకుల మహేష్ భద్ర స్వామి మరియు ముస్లిం మత పెద్దలు మహమ్మద్ రఫీ యాక్ పాషా ఎండి ఫకీర్ ఆర్ఎంపి యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



వరంగల్ ప్రతినిధి జూన్ 22(నిజం న్యూస్ ) వరంగల్ సంగెం మండల కేంద్రంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారము ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు రెండు లక్షల రుణమాఫీ పై క్యాబినెట్లో ఆమోద ముద్ర వేసినందుకు గాను సంగెం మండల పార్టీ ఆధ్వర్యంలోముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి పరకాల శాసనసభ్యులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి పాలాభిషేక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి మండల పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి పరకాల అధికార ప్రతినిధి జనగామ రమేష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుమ్మడి హరిబాబు ఎంపీటీసీలు గూడ సంపత్తి రెడ్డి గుగులోతు వీరమ్మ కట్ల సుమలత నరేష్ చిదురాల రజిత రాజు మండల కాంగ్రెస్ యూత్ నాయకులు మండల నాయకులు బిక్కి రెడ్డి సంధ్య గుండేటి రాజకుమార్ ఎండి పాషా గుగులోతు లక్ష్మణ్ గుండేటి శ్రీకార్ మాజీ సర్పంచులు బోల్లె బోయిన కిషోర్ యాదవ్ కావట్టి వెంకటయ్య గూడ కుమారస్వామి పోతుల ప్రభాకర్ కట్ల సంపత్ విలాసాగరం వెంకటేశ్వర్లు పెద్ద గోని లక్ష్మీనారాయణ ఏనుభూతుల సదయ్య అప్పల కవిత శివ మొగిలి పులి సాంబయ్య బాబు జగన్నాథ చారి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ ని సన్మానించిన టీఎన్జీవో యూనియన్



ఏటూరునాగారం(ములుగు)జూన్22 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ని టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు , కార్యదర్శి మేడి చైతన్య ఆధ్వర్యంలో ఫోర్త్ క్లాస్ ఫోరం అధ్యక్షులు గుగులోతు రమేష్, కార్యదర్శి రాజేశ్వరరావు, కోశాధికారి రాజేందర్, వైస్ ప్రెసిడెంట్స్ ఐలమ్మ ,ఆగయ్య, మరియు కార్యవర్గ సభ్యులు రమాదేవి, సాజీద్, యశ్వంత్, నారాయణ, పోషాలు, శ్రీకాంత్ మొదలగువారు మర్యాదపూర్వకంగా కలిసి బహుమతి అందజేసి శాలువాతో సన్మానించడం జరిగింది.

## ఇసుక లారీలతో మృత్యువాత పడిన బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి

**- బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తాం.**
**- ఏటూర్ నాగారం సిఐ . అనుముల శ్రీనివాస్.ఎస్సై తాజుద్దీన్**




ఏటూరు నాగారం జూన్ 22 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఇసుక లారీలతో మృత్యువాత పడిన బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి శనివారం ఏటూరు నాగారం ఐటీడీఏ ముందు జాతీయం రహదారిపై బైఠాయించి ఆందోళన చేపటిన బాధిత కుటుంబ సభ్యులు బోడ శ్రీను మృత్తిడి భార్య .మానసబందెల సాంబయ్య భార్య .అశ్విని.మరియు వారి కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. గత 4నెలల క్రితం జిడివాగు ప్రాంత%శీ%లో గుర్తు తెలియని ఇసుక లారీ ఢీకొంది దింతో ఇరువురు మృతి చెందారూ. నాటి నుండి నేటి వరకు ఇట్టి ఇసుక లారీలను గుర్తించలేదు. తమ కుటుంబానికి ఏలాంటి న్యాయం చేయలేదు అని వారు అవేదన వ్యక్తం చేశారు. రహదారిపై బైఠాయించి ఆందోళన చేస్తున్న క్రమంలో పోలీసులు రంగ ప్రవేశం చేశారు.ఏటూర్ నాగారం సిఐ . అనుముల శ్రీనివాస్.ఎస్సై తాజుద్దీన్ లు బాధిత కుటుంబాలకు నచ్చజెపి. న్యాయం చేస్తామని చెప్పడంతో ఆందోళన విరమి%శీ%పచేశారు.

## స్కూల్ బస్ లను తప్పనిసరిగా కండిషన్‌లో ఉంచాలి

**- నిబంధనలు ఉల్లంఘించిన, నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు : ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్**




రామగుండం జూన్ 22, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్. ఆదేశాల మేరకు మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె నరేష్ కుమార్ ఈరోజు మంచిర్యాల పట్టణం లోని కార్మల్ స్కూల్, స్కూల్ బస్ లను తనిఖీ చేసి డ్రైవర్స్ కు అవగాహనా కల్పించడం జరిగింది. ఏ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...పిల్లలను తీసుకెళ్లే వెహికిల్స్ కు తప్పనిసరిగా కండిషన్ లో ఉంచుకోవాలని,ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, ఫయర్ సేఫ్టీ కిట్, ఫస్ట్ ఎయిడ్ కిట్ అన్ని తప్పనిసరిగా ఉండాలని స్కూలు బస్సులను నడిపే డ్రైవర్ తప్పకుండా యూనిఫామ్? వేసుకోవాలి. ఇన్సూరెన్స్, పర్మిట్, అటెండర్ లేని బస్సులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎటువంటి అనుమతులు, పత్రాలు లేకుండా బస్సులను నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలకు విద్యార్థులను తరలించే బస్ లలో పరిమితికి మించి విద్యార్థులను తరలించకూడదని అటువంటి వాహనాలపై కఠినంగా వ్యవహరిస్తామని సూచించారు.

## విద్యార్థులకు ఉమెన్ సేఫ్టీ విషయాల గురించి అవగాహన సదస్సు

**- చెన్నూరు పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉమెన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్స్, ఆత్మ విశ్వాసం, చెడు అలవాట్లుపై చైతన్య పరిచేందుకు అవగాహన**




రామగుండం జూన్ 22, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని,విద్యార్థులకు ఉమెన్ సేఫ్టీ, సైబర్ మోసాలపై, ఆత్మ విశ్వాసం,చైతన్య పరిచేందుకు ఈ అవగాహనా కార్యక్రమం మంచి పరిణామమని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్. ఆదేశాల మేరకు ఈరోజు మంచిర్యాల జోన్ చెన్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న ముని హై స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాలపై, ఉమెన్ సేఫ్టీ, ఆత్మవిశ్వాసం, ట్రాఫిక్ రూల్స్ పై ఎస్ఐ శ్వేత ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎస్ఐ గారు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ....జీవితంలో విజయం సాధించాలంటే ఆత్మ విశ్వాసం ఉండాలి. ఏదైనా సాధించగలనన్న నమ్మకం ఉండాలి. కష్టపడే తత్వం ఉండాలి.ప్రతి ఒక్కరికి వారి స్వంత వ్యక్తిత్వం, సొంత లక్ష్యంతో ఓడిపోతామేమో అన్న భయం విడి మన ప్రయత్నం తో విజయం సాదించాలి. కాని చిన్న చిన్న విషయాలకు కుంగిపోయి, బాధపడి ఆత్మహత్య లకు పాలపడకూడదు అని భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు ఉమెన్ సేఫ్టీ, పోలీస్ మరియు షీ టీమ్స్ ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. తాత్కాలిక ఆనందాల కోసం ప్రలోభాలకు, ఆకర్షణలకు గురై భవిష్యత్తు జీవితం నాశనం చేసుకోవద్దని విద్యార్థులు విద్యార్థి దశ నుంచే మంచి లక్ష్యాలు అలవర్చుకొని పట్టుదలతో కష్టపడి ఉద్యోగాలు సంపాదించుకోవాలని చదువు వలనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని విద్యార్థులకు సూచించారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తాయని తెలిపారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, పరీక్షలు ముగిసిన తరువాత తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువులకు, చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పై, రోడ్ సేఫ్టీ లపై అవగాహనా ఉండాలని, మి తల్లితండ్రులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనాలకు సంబంధిత పత్రాలన్నీ ఉంచుకోవాలని సూచించాలని తెలిపారు.

## చనిపోయిన నిరుపేద స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం




గూడూరు ప్రతినిధి జూన్ 22 (నిజం చెబుతాం) గూడూరు కు చెందిన 2003 2004 పదవ తరగతి చదివిన స్నేహితులు తమ స్నేహితుడు మల్ల నాయక్ గ్రామం చక్రు తండ మండలం గూడూరు తన ఆర్థిక పరిస్థితులు కారణంగా మనోవేదన గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని మరణంతో చలించిన మిత్రులు ఆ కుటుంబానికి అండగా నిలబడాలని తమవంతుగా సహాయం రూపేనా 85 వేల రూపాయలు మిత్రుని కుటుంబ సభ్యులైన భార్యకు ముగ్గురు పిల్లల భవిష్యత్తుకై తమ వంతుగా సాయం చేయడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన మిత్రునికి ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుకుంటూ భవిష్యత్తులో కుటుంబానికి సంబంధించిన ఎలాంటి అవసరం ఉన్న సహాయం చేయడానికి మిత్ర బృందమంతా సిద్ధంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నల్లగొండఅనిల్ %ంఎ% జలీల్ పాషా కుంచపు సాంబయ్య బలుసుకురిసంపత్. వనిత. చీర కుమార్ .చందర్.దేవా. కోటియా. సుందర్. సురేష్. వీరన్న. అశోక్. తదితర మిత్రులు పాల్గొన్నారు

## మహబూబాద్ జిల్లాకు మంత్రి పదవి ఇప్పించాలని మంత్రి సీతక్కను కోరిన బోడ రమేష్ నాయక్



మహబూబాబాద్ టౌన్ రిపోర్టర్, జూన్ 22, (నిజం చెపుతాం). మహబూబాబాద్ జిల్లా రివ్యూ మీటింగ్ కు విచ్చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ని బొకేతో సత్కరించి, మహబూబాబాద్ అతిపెద్ద గిరిజన జిల్లా ఈ జిల్లాలో అత్యధిక జనాభా గిరిజన లంబాడీ ప్రజలు కలరు ఈ జిల్లా ప్రజలు గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేలను ఎంపీలను ఎమ్మెల్సీ ను గెలిపించినందుకు గాను ఈ జిల్లాలో ఉన్నటువంటి గిరిజన లంబాడి ఎమ్మెల్యేలలో ఒకరికి మంత్రి పదవి ఇప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని బోడ రమేష్ నాయక్ కోరారు.

## శాంతిభద్రతల పరిరక్షణ.. అసాంఘిక శక్తుల కట్టడి కోసం "గ్రామాల్లో పోలీస్ నైట్ హాల్ట్"



రామగుండం జూన్ 22(నిజం చెపుతా%శీ%) రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని ప్రజలకు మీ రక్షణ, భద్రత గురించి ఎల్లప్పుడూ అందుబాటులో, చట్టపరిధిలో మీ సమస్యలు పరిష్కరిస్తూ పోలీస్ మీకోసం ఉంటుందనే నమ్మకం, భరోసా కల్పిస్తూ, అసాంఘిక శక్తులను కట్టడి చేయడంతోపాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ఈ గ్రామాల్లో పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమాన్ని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్. రూపొందించడం జరిగింది. దానిలో భాగంగా మంచిర్యాల జోన్ దేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు,ఐపిఎస్., (ఐజి) , డిసిపి భాస్కర్, ఐ పిఎస్ ఆదేశాలు మేరకు బెల్లంపల్లి సబ్ డివిజన్ ఎసిపి రవి కుమార్ , మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి పర్యవేక్షణ లో దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు,పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సాలెగూడా గ్రామంలో పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎస్ఐ గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా మెలగాలన్నారు. ఘర్షణలకు పాల్పడకుండా స్నేహ భావం తో ఉండాలని కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసులను సంప్రదించాలని కోరారు. యువతను ఉద్దేశిస్తూ.. గంజాయి , ఇతర అసాంఘిక కార్యక్రమాల జోలికి పోయి యువత తమ బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి రవాణా అడ్డుకట్ట వేయడానికి గ్రామస్థులు సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా యువత అసాంఘిక కార్యకలాపాలపైపు పెడదారి పట్టి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని గ్రామస్తులకు వివరించారు, గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాట్ల ఆవశ్యకత వివరించారు. జైలు నుంచి విడుదలై వచ్చిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టడంతోపాటు స్థానికేతరులపై నిఘా ఉంచడం జరుగుతుంది. గ్రామాల్లోకి ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు వస్తే వెంటనే పోలీస్ కి సమాచారం సమాచారం ఇవ్వాల్సిందిగా తెలియజేశారు.

## ప్రజలను భయభ్రాంతులకు గురి.. చేస్తూ బైక్ నడిపిస్తున్న యువకుడి పట్టివేత

రామగుండం జూన్ 22, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని, గోదావరిఖని పట్టణములో..ఈరోజు, అనగా శనివారం రోజున గోదావరిఖని బస్టాండ్ నుంచి మునిసిపాలిటీ గోదావరిఖని సైడ్ వెళ్తున్న వెన్నంపల్లి స్వర్ణేష్ ఇందారం గ్రామస్తుడు తన యొక్క యమహా హార్వాన్ 5, పెద్ద బండిని సైలెన్సర్ తీసివేసి పెద్ద శబ్దముతో ప్రజలను భయభ్రాంతులకు గురయ్యే విధంగా.. పెద్ద శబ్ద కాలుష్యము చేస్తూ.. పాదచారుల ప్రయాణానికి భంగం కలిగించడం జరిగినది. అంతే కాకుండా ,ఇట్టి బైకును త్రిబుల్ రైడ్ గా నడపడం జరిగినది. మిత్రులందరికీ సాయి సిద్ధార్థులని ఎక్కించుకొని సరదాగా చెక్కర్లు కొట్టడం జరుగుతున్నది. ఇది గమనించిన రామగుండం ట్రాఫిక్ పోలీసులమైన మేము కాపు కాసి పట్టుకొని తల్లిదండ్రులు బంధువులు అయినా ఇందారం గ్రామస్తులని పిలిచి వారికి సత్ప్రవర్తన కలిగించే విధంగా .. కౌన్సిలింగ్ ఇచ్చి ,గోదావరిఖని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఇవ్వడం జరిగినది.ఇట్టి సైలెన్సర్ లేని మోటర్ సైకిల్లు ఆల్ రేషన్ చేసిన మోటార్ సైకిల్ రాష్ డ్రైవింగ్ చేసే యువత పైన రామగుండం ట్రాఫిక్ పోలీస్ లు, ప్రత్యేక నిగా పెట్టడం జరుగుతుంది. కాబట్టి అన్యాయంగా కేసులలో ఇరుక్కోకుండా.. యువత సన్మార్గంలో ఉండాలని కోరుకుంటున్నాము. ట్రాఫిక్ సిఐ రాజేంద్రప్రసాద్ గోదావరిఖని.







## ఈనెల 24న తొర్రూర్ మండల స్థాయి స్పోర్ట్స్ పాఠశాల సెలక్షన్స్



తొర్రూరు జూన్ 22 (నిజం న్యూస్) తెలంగాణ క్రీడాప్రాదీకార సంస్థ హైద్రాబాద్ వారి ఆదేశానుసరం హైద్రాబాద్ హకీంపేటలోని స్కూల్ యందు 2024 - 2025 సంవత్సారానికి గాను 01-09-2015 నుండి 31-08-2016 మధ్య జన్మించిన బాల బాలికలకు నాలుగవ తరగతియందు ప్రవేశం కొరకు మండల స్థాయిలో ఈ నెల 24 న సోమవారం రోజున తొర్రూర్ మండల స్థాయి ఎంపికలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్రూరు నందు మండల విద్యాశాఖ అధికారి సమక్షంలో నిర్వహించబడును. కావున మండల స్థాయిలో ఎంపికైన బాల బాలికలు మాత్రమే జిల్లా స్థాయిలో జూన్ 29 నాడు మహబుబాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియం నందు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించ బడునని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి బి. అనిల్ నేడు ఒక ప్రకటన ద్వారాతెలిపారు.

**ఈ ఎంపికలలో పాల్గొనే బాల బాలికలకు**

1) ఎత్తు,2)బరువు,3) 800 యంటీ పరుగు,4) 6%శ×ావీ% షటీల్ రన్,5) స్టాడింగ్ బ్రడ్ జంప్,6) 30 యం ఫ్లయింగ్ స్ప్రార్ట్ రన్,రన,7) మెడిసిన్ బాల్ త్రో,8) వర్టికల్ జంప్,9) ఫ్లెక్సిబులిటి పై పరీక్షలు నిర్వహించబడునని ఇందులో అర్హత సాధించిన 20 మంది బాలురు, 20 మంది బాలికలు జూలై 29 నుంచి రాష్ట్రస్థాయిలో జరిగే పంపికలకు పంపించబడునని అన్నారు.

**జిల్లా స్థాయిలో పాల్గోనే బాలబాలికలు తమవెంట**

జనన దృవికరణ పత్రం, కుల దృవీకరణ పత్రం, స్టడీ సర్టిఫికేట్, 3వ తరగతి ప్రోగ్రేస్ రిపోర్ట్. ఆధార్ కార్డ్, మరియు 5 పాస్పోర్ట్ సైజ్ పోటోలు మరియు రెండు జతల జిరాక్స్ (సెట్స్) కాపీలు తప్పక తీసుకొని రాగలరని పేర్కొన్నారు.

## ఒక్క వాట్సప్ మేసేజ్.. ఆ కుటుంబానికి అండగా నిలిచింది

**- మల్లానాయక్ కుటుంబానికి భరోసా కల్పించిన పూర్వ విద్యార్థులు**
**- కుటుంబాన్ని పరామర్శించి రూ.85,409 అందజేత**
**- విరాళాల సేకరణలో గుగులోతు సుందర్ కీలకపాత్ర**



గూడూరు ప్రతినిధి జూన్ 22 (నిజం చెబుతాం)గూడూరు మండలం చకృతండా గ్రామంలో తోటి స్నేహితుడు మృతిచెందాడు. కుటుంబం దిక్కులేనిదైంది. కుటుంబ పెద్ద మృతిచెందడంతో కుటుంబ భారంగా మారింది. కనీసం గుంట భూమి లేని పరిస్థితి. పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి ఇంటి పెద్ద ఆకాల మరణంతో ఉక్కిరిబిక్కిరవుతున్న పరిస్థితుల్లో ఆ కుటుంబాన్ని చూసి మృతుడి క్లాస్ మేట్ గుగులోతు సుందర్ చలించాడు. ఆ కుటుంబానికి ఏదో ఒక సాయం చేయాలని నిశ్చయించుకున్నాడు. అనుకున్నదే తడువుగా తన ఫోన్ తీశాడు. '2003%-%2024 పదో తరగతి బ్యాచ్' అనే వాట్సప్ గ్రూపులో ఓ మేసేజ్ పెట్టాడు. 'మన తోటి స్నేహితుడు చెందాడు.. అతడి కుటుంబానికి మన అవసరం ఉందని' ఒక్క మేసేజ్ పంపించాడు. అంతే.. ఆ మేసేజ్ చూసిన ఒక్కొక్కరూ వెంటనే స్పందించారు. ఆ కుటుంబానికి తమ వంతుగా సాయం ఉందామని సమాధానం ఇచ్చారు. తమకు తోచిన సహాయాన్ని నగదు రూపంలో జమ చేసి శనివారం గూడూరు మండలంలోని చకృతండా గ్రామానికి చెందిన అజ్మీర మల్లానాయక్ కుటుంబానికి అందజేశారు. మల్లానాయక్ ఇటీవల అకాల మరణం చెందాడు. అయితే మొత్తం రూ.85,409 లను మల్లానాయక్ కుటుంబానికి స్నేహితులు సాయం అందజేయడంలో సుందర్ కీలక పాత్ర వహించాడు. తాను పెట్టిన ఒక్క మేసేజ్ తో తోటి స్నేహితులు స్పందించేలా చేశాడు. ఆపదలో ఉన్న క్లాస్ మేట్ కుటుంబానికి అండగా ఉందామనే ఆలోచనను తోటి స్నేహితుల్లో రెకెత్తించడంలో సఫలీకృతుడైన సుందర్ ను 2003%-%2004 పదో తరగతి బ్యాచ్ మనసారా అభినందిస్తోంది. వాట్సప్ గ్రూపులో ఉన్నామనే కాదు.. ఎవరికైనా ఆపదొస్తే ఉంటామనే భరోసాను కల్పించాడువాట్సప్ హాట్సాఫ్ టు సుందర్.శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో సుందర్ తో పాటు పూర్వ విద్యార్థులు ప్రేమ్ రాజ్, చీర కుమార్, భూక్య దేవ, తేజావత్ చందర్, గుగులోతు సుందర్, తేజావత్ కోటియా, బానోతు వనిత, భూక్య మంగీలాల్, బలసకూరి సంపత్, కుంచపు సాంబయ్య, గుండెల వీరన్న, కాయితోజు బిక్షపతి, నల్లగొండ అనిల్, ఇస్లావత్ భోజ్య, శేషనాల అశోక్, ముయ్యబోయిన సురేష్, అజ్మీర ఈశ్వర్, అజ్మీర సునీత.. %ాఎ% జలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## గవిచర్ల ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతిలో ఉన్న కాళీ సీట్లు భర్తీ

వరంగల్ ప్రతినిధి జూన్ 22(నిజం న్యూస్ ) సంగెం మండలం గవిచర్ల ఆదర్శ పాఠశాలలో ఆరోవ వ తరగతి నుండి పదోవ తరగతిలో ఉన్న కాళీ సీట్లు మరియు ఇంటర్ మొదటి సంవత్సరంలో బైపీసీ. ఎంపీసీ..సీఈసీ. ఎంపీసీ. లో ఉన్న కాళీ సీట్లలో అడ్మిషన్ పొందడానికి పాఠశాలలో దరఖాస్తు చేసుకోగలరని మరిన్ని వివరాలకు పాఠశాలలో సంప్రదించగలరు ( పి హెచ్. ఎన్ ఓ) ఫోన్ నెంబర్ 9553975496.8978697147 గల నంబర్లను సంప్రదించగలరు

## రోడ్డు మరమత్తులు చేయిస్తున్న మున్సిపల్ సిబ్బంది



డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ జూన్ 22 (నిజం న్యూస్ ) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని శ్రీరామ విలాస బజారులో గత కొన్ని రోజుల క్రితం కురిసిన చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ బురదగా మారి పాదాచార్యులకు నడవడానికి వీలుగా లేక తోపుడు బండి పై వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులకు కూడా బండినీ తీసుకు వెళ్లడానికి మార్గం లేక మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వగా శనివారం రోజు కంకర డస్ట్ కలిపిన మిక్సెడ్ డెస్ట్ నీ రోడ్డు లెవల్ పోయించి డోజర్ తో లెవలింగ్ చేయించారు ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ రవి వెంకట్ లాల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు